ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
26-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 147 పేజీలు: 12 వెల: 6.50

జులైలో రష్యా పర్యటనకు ప్రధాని మోడీ

అమెరికాలో బద్దలైన డ్యామ్: నాలుగు రాష్ట్రాల్లో వరదలు

4లో


మంగళవారం కుప్పంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు, హాజరైన అశేష ప్రజానీకం

# రాష్ట్రాన్ని గాడిలో పెడతా

## అమరావతిని నం.1సిటీ చేస్తా
## ఒకేసారి 150 అన్నక్యాంటీన్లు తెరుస్తాం
## కూటమి విజయం చరిత్రాత్మకం
## కుప్పం బహిరంగసభలో సిఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 25 ప్రభాతవార్త :** ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజల కోసం తాను ఏకష్టమైనా పడతానని, రాష్ట్రాన్ని గాడిలో పెడతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు మంగళవారం కుప్పం బస్టాండులో జరిగిన భారీ బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజలు తమకు ఇచ్చింది అధికారం కాదని, బాధ్యత అన్నారు. అరాచక పార్టీ వైఎస్సార్సీని ఇంటికి పంపేందుకు తెదేపా, జనసేన, బిజెపిలు జట్టుకట్టి కలసి పోరాడామని ఎన్డీయేలో భాగస్వామ్యమై రాష్ట్ర ప్రజల భవిష్యత్తు రాయబోతున్నామన్నారు. 2024 ఎన్నికలు చరిత్రాత్మకమన్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వచ్చిందని 57శాతం ఓట్లతో వార్ వన్‌సైడ్ అయిందన్నారు. ఉద్యోగులు, మహిళలు పెద్ద ఎత్తున ఓట్లేశారన్నారు. 164మంది ఎమ్మెల్యేలు, 21మంది ఎంపిలు వైఎస్సార్సీని చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశ విదేశాలనుంచి వచ్చి ఎన్ఆర్ఐలు తమ సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని తమను గెలిపించారన్నారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం >>2

# తప్పని పోటీ

## లోక్‌సభ స్పీకర్ బరిలో ఇద్దరు
## ఎన్డీయే: ఓం బిర్లా, విపక్షం: కె.సురేష్
## ఎన్నిక నేడే
### ఏకగ్రీవ ఎన్నికను అంగీకరించని విపక్షం
### విపక్షాల డిప్యూటీ స్పీకర్ డిమాండ్‌ను తిరస్కరించిన ఎన్డీయే


ఓంబిర్లా


కె.సురేష్

**న్యూఢిల్లీ,జూన్ 25:** దశాబ్దాల పార్లమెంటరీచరిత్రలో మొదటిసారిగా స్పీకర్ పదవికి జరిగే ఎన్నికలో పోటీజరుగుతోంది. ఇండియా కూటమి ఎన్డీయే కూటమి నేతలమధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో ఇండియా కూటమి స్పీకర్ పదవికిపోటీ చేయాలని నిర్ణయించింది. వరుసగా ఎనిమిదిసార్లు ఎంపిగా గెలిచిన కేరళ దళితనేత మావెలికార ఎంపి కోడికున్నిల్ సురేష్ మంగళవారం తన నామినేషన్‌ను దాఖలుచేసారు. ఎన్డీయే తరపున 2019లో స్పీకర్‌గా పనిచేసిన ఓంబిర్లాయే మళ్లీ తన నామినేషన్ దాఖలు చేసారు. బిర్లా స్పీకర్ ఎన్నిక 26వ తేదీ జరుగుతుంది. ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలన్న ఎన్డీయే కూటమి కృషికి ఇండియా కూటమి ఈసారి అడ్డుకట్టవేసింది. సురేష్‌ను పోటీకి దించడంద్వారా స్పీకర్ ఎన్నికలో పోటీ అనివార్యం అని స్పష్టం చేసింది. స్పీకర్ అభ్యర్థిగా ఓంబిర్లా నామినేషన్ సమయంలో హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతర కేంద్ర మంత్రులు వెంటరాగా దాదాపు పదిసెట్ల నామినేషన్ దాఖలు చేసారు. అలాగే ఇండియా కూటమి అభ్యర్థి సురేష్ మూడుసెట్ల నామినేషన్లు వేసారు. అయితే బిజెపి ఆధ్వర్యంలోని కూటమి మెజార్టీ ఉండటంతో బిర్లా విజయం స్పష్టమయినదే అయినప్పటికీ పోటీచేయాలని నిర్ణయించింది. ఎన్డీయే కూటమికి 293 స్థానాలుండగా ఇండియా కూటమికి 232 స్థానాలున్న సంగతి తెలిసిందే. అందువల్లనే ఇపుడు ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమేనని తేలింది. అయినప్పటికీ రాజ్యాంగ బద్ధంగా తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని ఇండియా కూటమి డిమాండ్‌చేసింది. చిట్టచివరి నిమిషం వరకూ వేచి చూసామని, అయితే ఎలాంటి స్పందన రాలేదని అందువల్లనే పోటీచేయాల్సి వస్తోందన్నారు. నామినేషన్లు దాఖలు చేసిన తర్వాత సురేష్ మాట్లాడుతూ ఈ నిర్ణయం తనది కాదని, పార్టీ హైకమాండ్ చెప్పినట్లు నడుచుకుంటానని తెలిపారు. డిప్యూటి స్పీకర్‌పదవి విపక్షానికిఇచ్చే సాంప్రదాయం కొనసాగుతోంద,ఇ అయితే బిజెపి ఇందుకు సిద్ధంగా లేదని అన్నారు. 11.50 గంటలవరకూ వేచి చూసామని ఎలాంటి స్పందన రాలేదని అందువల్లనే పార్టీ ఆదేశం మేరకు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ మాట్లాడుతూ డిప్యూటి స్పీకర్‌పదవిని విపక్ష పార్టీకి ఇవ్వాలన్న సాంప్రదాయం ఎక్కడా లేదని గతంలో ఎప్పుడూ జరగలేదని విపక్ష ఆరోపణను >>2

# ఉద్యోగులు నా కుటుంబసభ్యులే

## దేశం మెచ్చేలా పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు, ఉద్యోగసంఘ నేతలతో డిప్యూటీ సిఎం పవన్ భేటీ

**అమరావతి, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతోపని చేద్దామని, దీనికి తాను కంకణబద్ధుడినై పనిచేస్తాననని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. నా ఒక్కడి వల్లనే ఈ మహాక్రతువు పూర్తికాదని, ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం అని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయని, వాటిని తిరిగి గాడిలోపెట్టటం సాధారణ విషయం కాదన్నారు. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలను మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు. మంగళవారం తన నివాసంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలకు చెందిన ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తి స్థాయిలో పవన్‌కళ్యాణ్‌కు నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న డిప్యూటీ సిఎం పవన్ వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బతీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తామని తెలిపారు. వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం పవన్ మాట్లాడారు. గత ప్రభుత్వం పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బతీశారనేది, వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖ వారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తామని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలోవిప్లవాత్మక మార్పులు తీసుకురావటానికి అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నానని, వ్యవస్థ మొత్తం అద్భుతంగా పనిచేసేలా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వం పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారని అన్నా రు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు అవి పూర్తిగా ప్రజల కోసం పనిచేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దామని అన్నారు.

**వింటాను.. ఆలోచిస్తాను. పరిష్కారం చూపుతాం:** ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి తాను


మంగళవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు

ప్రత్యేకంగా గౌరవం ఇస్తానని డిప్యూటీ సిఎం పవన్ పేర్కొన్నారు. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే అని, మీ సమస్యలన్నీ నాకుతెలుసు అని అన్నారు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంతకష్టమో కూడా అర్థం చేసుకోగలను అని అన్నారు. నేను ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తానని అని చెప్పనని,ఉద్యోగుల వేదన వింటానని, వారి సూచనలను స్వీకరి >>2

# టెట్‌లో 58.4% మందికి అర్హత

## త్వరలోనే మరో టెట్: మంత్రి లోకేష్



**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టెట్ ఫలితాలను రాష్ట్ర మానవ వనరుల అబివృద్ధిశాఖా మంత్రి నారా లోకేశ్ విడుదల చేసారు. ఈ పరీక్షలో క్వాలిఫై అయిన వారికి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.మెగా డీఎస్సీకి టెట్ అర్హత, 20శాతం వెయిటేజీ ఉండటంతో రాష్ట్ర వ్యాప్తంగా 2.35లక్షల మందికిపైగా అభ్యర్థులు వీటి కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూసారని నారాలోకేష్ తెలిపారు. తమ ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీకి సన్నద్ధమవుతున్న అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ టెట్‌లో అర్హత సాధించని వారు నిరాశకు లోనుకావొద్దన్నారు.వీరంతా కొత్తగా బీఈడీ,డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు అతి త్వరలోనే నిర్వహించబోయే టెట్‌కు ,మెగా డీఎస్సీ దరఖాస్తు చేసుకోవచ్చని లోకేశ్ సూచించారు.ఫిబ్రవరి 27నుంచి మార్చి >>2



## జులై 3వ వారంలో అసెంబ్లీ

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జూలై మూడవ వారంలో జరుగున్నాయి,ఇందుకు సంబంధించి వివిధ ప్రభుత్వరంగ సంస్థల నుంచి కీలక సమాచారాన్ని ప్రభుత్వం అధికారుల నుంచి తీసుకుంటుంది.16వ అసెంబ్లీ తొలి సమావేశాలు రెండు రోజుల పాటు ఇటీవల జరిగాయి.ఈ సమావేశాల్లో శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం. >>2

## ప్రతిపక్ష హోదా కల్పించండి
### స్పీకర్‌కు జగన్ లేఖ



**విజయవాడ,జూన్25, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో తమ పార్టీకి ప్రతిపక్షహోదా కల్పించాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ సీఎంజగన్ స్పీకరు అయ్యన్నపాత్రుడికి లేఖ రాసారు. ప్రతిపక్ష హోదా ఉన్నప్పుడే సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధ భాగస్వామ్యం ఉంటుందన్నారు.ఈ విషయాన్ని స్పీకరు పరిశీలించాలన్నారు. అసెంబ్లీ ప్రమాణ స్వీకారకార్యక్రమం జరిగిన >>2

# అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం



## మంత్రి పి.నారాయణ

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. దాదాపు పూర్తయ్యే స్దితిలో ఆగిపోయిన పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఇటీవల ఈ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పర్యటించినట్లు తెలిపారు.ఎక్కడ ఏయే స్దితిలో అభివృద్ధి పనులు ఆగాయో గుర్తించామన్నారు.ఆయన మంగళవారం మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో జ్యుడిషియల్, ఐఎఎస్ అధికారుల నివాస భవన నిర్మాణాల పూర్తికి ఇంజినీర్లతో అంచనా వేయిస్తున్నామన్నారు.ఇప్పటికే ఆ దిశలో అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేవించినట్లు వెల్లడించారు. అంచనాలు పూర్తయ్యాక సీఎంతో మరోసారి సమావేశమై పనులు ప్రారంభిస్తామని >>2

# వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి

## ప్రభుత్వం, ఇసికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ వాలంటీర్లు తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలపై దాఖలైన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంలో రాష్ట్ర హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఉత్తర్వులిచ్చారు.తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఏపీలో మే 13న పోలింగ్ ముగిసే వరకు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసేలా ఈసీని ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు రామ చంద్రయాదవ్ ఏప్రిల్ 22న >>2

# ప్రతి ఎకరానికి నీరందాలి

## రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
## రైతాంగానికి మేలుజరిగేలా అత్యవసర పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి
## జలవనరుల శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం



**సచివాలయం,జూన్ 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాల్వల శివారు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంటూ క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో ముంపు సమస్య ఎదురు కాకూడదన్నారు.అన్నదాతకు మేలు జరిగేలా కాల్వలు,డ్రైన్లలో అవసరమైన ప్రక్షాళన పనులను యుద్ధప్రాతిపదికన 10రోజుల్లో మొదలుపెట్టేలా సమాయత్తం కావాలన్నారు. సచివాలయంలో మంగళవారం మంత్రి తన చాంబర్‌లో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్,సలహాదారులు ఎం.వేంకటేశ్వరరావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డిలతో కలసి శాఖకు సంబంధించిన ఉన్నత ఇంజనీరింగ్ అధికారులు,అన్ని జిల్లాల ఎస్ఈలతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షచేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర ్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు,కాల్వలు,డ్రైన్లు, ఏటి గట్లు వంటి పనులు అస్తవ్యస్తంగా తయారయ్యా యన్నారు.ఆనాడు ఎన్టీ రామారావు,నేటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నీటి పారుదల శాఖకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిపాలన సాగించార న్నారు.ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి కష్టన ష్టాలు ఎదురుకాకుండా పంట కాల్వలు,మురుగు, డ్రైన్లలో ప్రక్షాళన పనులు 10రోజుల్లోగా చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధంచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రధానంగా తూటు,గుర్రపు డెక్క, మట్టి తొలగింపు పనులు చేపట్టాలన్నారు. ఈ ఏడాది ఈ పనులు చేపట్టాలంటే ఏప్రిల్ నాటికే ప్రతిపాదనలు,మేనెలలో టెండర్లు ఖరారు జరిగితే వేసవిలో పనులు జరిగి ఉండేవని, వీటిపై ఎందుకు దృష్టిపెట్టలేదని అధికారులను మంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చిన్నపాటి వరా ్షనికి వేలాది ఎకరాల పంట పొలాలు ముంపుకు గురై రైతాంగం ఆర్థికంగా నష్టపోయిందన్నారు. ఏటిగట్లు బలహీన ప్రాంతాల్లో అవసరమైన సామాగ్రిని సిద ్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో పోలవరంతోపాటు ఇతర ప్రాజెక్టులు,ఎత్తిపోతల పథకాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన విధ్వంసానికి గురయ్యా యన్నారు.ప్రధానంగా అన్నమయ్య, ఫిం >>2



# విపక్షనేతగా రాహుల్

## ఖర్గే నివాసంలో భేటీ అయిన ఇండియా కూటమి నేతలు

**న్యూఢిల్లీ,జూన్ 25:** లోక్‌సభలో విపక్షకూటమి నేతగా రాహుల్‌గాంధీని ఇండియా కూటమి ఎంపిక చేసింది. కూటమి నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీనేత సోనియాగాంధీ, ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌కు లేఖద్వారా పంపించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ తెలిపారు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే నివాసంలో ఇండియా >>2



మంగళవారం న్యూఢిల్లీలో ఖర్గే నివాసంలో జరిగిన ఇండియా కూటమినేతల భేటీ

# తప్పని పోటీ

>> తిప్పికొట్టారు. నామినేషన్ల దాఖలుకు మధ్యాహ్నం వరకు మాత్రమే గడువు ఉండటంతో బిజెపి విపక్ష నేతలతో చర్చలుప్రారంభించింది. ఏకాభిప్రాయంతో స్పీకర్‌గా ఓం బిర్లాను ఎన్నికచేసేందుకు కృషిచేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ బాధ్యతలతో ముందుకెళ్లారు. ఇండియా బ్లాక్ నాయకులను కలిసి చర్చించారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏకాభిప్రాయంకోసం సంప్రదింపులు జరిపారు. అయితే డిప్యూటీ స్పీకర్ పదవి తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. మళ్లీ నిర్ణయం చెపుతామని ఫోన్ పెట్టేసిన రక్షణమంత్రి మళ్లీచేయలేదని అందుకే నామినేషన్ వేసామన్నారు. సభలో మంచి సాంప్రదాయం కోసం డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్ష ఎంపికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. మోదీ రెండోసారి ప్రభుత్వంలో ఈపోస్టును భర్తీచేయలేదు. బిజెపి మిత్రపక్షం ఎఐఎడిఎంకె ఎంపి తంబిదురైకి ఈ పదవిని కట్టబెట్టింది. అయితే ఈసారి బిజెపికి విపక్ష నేతలతో జరిగిన సమావేశం ఆశించిన ఫలితాలివ్వలేదు. ఇండియా కూటమి నేతలు మాత్రం బిర్లా అభ్యర్థిత్వాన్ని మద్దతిచ్చేందుకు తాము సిద్ధమేనని అయితే తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని షరతు విధించింది. ఇండియా కూటమి డిమాండ్‌కు బిజెపి సిద్ధంగా లేదని అందువల్లనే డిప్యూటీ స్పీకర్‌పై నిర్ణయాన్ని తర్వాత ప్రకటిస్తామని చెప్పడంతో ఇక పోటీ అనివార్యం అయింది. ఏకాభిప్రాయ సాధనకు ఎన్డీయే కట్టుబడి కృషిచేసిందని, అయితే విపక్ష రాజకీయాల్లో ఒత్తిడి పెరిగిందని సీనియర్‌నేతలు అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో కెసి వేణుగోపాల్; తమిళనాడు డిఎంకెనుంచి టిఆర్ బాలుకు డిప్యూటీ పదవిపై పట్టుబట్టారని తెలుస్తోంది. అయితే బిజెపి ఇందుకు విముఖత వ్యక్తంచేసింది. విపక్షంలో చిత్తశుద్ధిలేదని ఏకాభిప్రాయసాధనకు కలిసి రాలేదని ఆరోపించారు.

**పోటీపట్ల తృణమూల్ కాంగ్రెస్ అసంతృప్తి**

లోక్‌సభ స్పీకర్ పదవికి కాంగ్రెస్ పోటీచేయడంపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. స్పీకర్ పదవికి పోటీ చేయాలన్న అంశంపై ఇండియా కూటమి తమను సంప్రదించలేదని, ఏకపక్షంగా సురేష్ చేత నామినేషన్ దాఖలుచేయించిందని, ఈనిర్ణయంపై ఎలా స్పందించాలో పార్టీహైకమాండ్ నిర్ణయిస్తుందని పార్టీ ప్రకటించింది. మమ్మల్ని ఎవ్వరూ సంప్రదించలేదు. ఎలాంటి చర్చలు జరపలేదు. దురదృష్టవశాత్తు ఏకపక్షంగా నిర్ణయించారని పార్టీ ఎంపి అభిషేక్ బెనర్జీ అన్నారు. లోక్‌సభలో రాహుల్ గాంధీతో మాట్లాడుతున్న అభిషేక్ ఈ విషయమై మాత్రం చర్చించలేదనిచెప్పారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తృణమూల్‌కాంగ్రెస్‌కు ఇటీవలకాలంలో ఇండియా కూటమితో అంతంతమాత్రంగానే సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. బెంగాల్ ఎన్నికల్లో సీట్ల పంపకం విషయంలో ఏర్పడిన తేడాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేందుకు బయటినుంచి మాత్రమే మద్దతిస్తామని ప్రకటించారుకూడా. ఇపుడు అదే వైఖరి స్పీకర్ ఎ న్నికలో కూడా కొన సాగుతోంది. తృణమూల్‌కాంగ్రెస్‌ను సంప్రదించకపోవడంపై టిఎంసి అసంతృప్తితో ఉన్నట్లు నేతలు పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెడతా


>> చేస్తే ఇదే గతి పడుతుందని పేర్కొన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేశారన్నారు. అలాంటి ఐదేళ్ల తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో అరాచకాలు, రౌడీయిజం, దోపిడీలు చేశారని చివరకు తనను సైతం జైలులో పెట్టారన్నారు. తాను ఏ తప్పు చేయలేదని తాను ఎవరికీ భయపడేది లేదన్నారు. తనకు ఎవరిపై కోపం లేదన్నారు.

**కష్టాలు ఉన్నాయని పారిపోను.. మనో సంకల్పంతో ముందుకెళ్తా:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని అప్పులు విపరీతంగా ఉన్నాయని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మోయలేని భారం ఉందని అయితే కష్టాలు ఉన్నాయని తాను పారిపోనని మనో సంకల్పంతో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో అప్పుల వివరాలు తీస్తున్నామని ఆర్థికస్థితిగతులు, పోలవరం, సాగునీటి రంగం, అమరావతి, మద్యం విక్రయాలు, మైనింగ్ తదితరాలపై ఏడు శ్వేత పత్రాలను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. ఇచ్చిన మాట మేరకు సిఎంగా మొదటి సంతకం 16347 పోస్టుల భర్తీకై మెగా డిఎస్సీ నిర్వహణకోసం పెట్టామన్నారు. తొందరలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అలాగే పెన్షన్లను పెంచామని జూలై 1వతేదీ రాష్ట్రంలో ఉన్న 65.35లక్షల మందికి 7వేల రూపాయలు పెన్షన్ సొమ్మును సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికెళ్లిపంపిణీ చేస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఓ కుట్ర అని రైతుల భూములపై జగన్ వేసుకున్న బొమ్మలుతీసేసి పాసు పుస్తకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగుపై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు.

**సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తా :** సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాజధాని నగరం అమరావతిని నెంబర్‌వన్ సిటీ చేస్తానన్నారు. వెన్నెల అనే యువతి ఎకరా పొలం అమ్మి 25లక్షల అమరావతి నిర్మాణంకు విరాళంగా అందించిందని మంచి భవిత ఉండటానికి ఇది నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఒకేసారి 150 చోట్ల అన్న క్యాంటీన్లను అతి త్వరలో ప్రారంభిస్తామని ముందుముందు వాటి సంఖ్య మరింత పెంచుతామన్నారు. రాష్ట్ర ప్రజల ఆదాయం పెంచే బాధ్యత తనది అన్నారు. ప్రజల కోసం తాను కష్టపడతానని, తాను సాధారణ వ్యక్తిగా ఓ ఒజానని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగుజాతి పిల్లలు నెంబర్‌వన్‌గా ఉండాలనేది తమ ఆకాంక్ష అన్నారు. 1997లో తాను తెచ్చిన డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. ఆడపిల్లలు ఆర్థికంగా పైకి తెచ్చి ప్రపంచానికే ఆదర్శం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే తన ఆలోచన అన్నారు. ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమేనన్నారు. ఎన్డీయే గెలుపుకు యువత విశేషంగా కృషి చేసిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదేనన్నారు. తాను నిత్య విద్యార్థిని అని మంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తానని పేర్కొన్నారు. కాగా జోరు వానలోను సిఎం చంద్రబాబునాయుడు తన ప్రసంగం కొనసాగించగా ప్రజలు సైతం అంతే ఉత్సాహంలో వర్షంలో తడుస్తూనే సిఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, థామస్, భానుప్రకాష్, గురజాల జగన్మోహన్, ఆదిమూలం, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గౌనివారి శ్రీనివాసులు, డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, సికె బాబు, గాంధీ, చల్లాబాబురెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్‌లో 58.4% మందికి అర్హత

>>6వరకు నిర్వహించిన టెట్‌కు 2,35,907 (88.90 శాతం) రాసారు. రెండు ప్రశ్నా పత్రాలుగా నిర్వహించిన ఈ పరీక్షల్లో 1,37,904 (58.4) శాతం మాత్రమే అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. పేపర్-1ఎ(ఎస్జీటీ రెగ్యూలర్)కు 1,13,296 మంది హాజరయ్యారు. 78,142మంది (66.32శాతం) అర్హత సాధించారు. పేపర్-1బి(ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్)కు 1700మంది దరఖాస్తు చేసుకున్నారు. 790(46.7శాతం) మంది క్వాలిఫై అయ్యారు. పేపరు2ఎ(ఎస్ఏరెగ్యూలర్)కు 1,19,500 మందిహాజరయ్యారు. వారిలో 60,846(50.96 శాతం) మాత్రమే అర్హత సాధించారు. పేపరు-2బి(స్పెషల్ ఎడ్యుకేషన్)కు 1,411 మంది హాజరు అయ్యారు. 1125 మంది(79.73) అర్హత సాధించారు. ఈ టెట్‌లో అర్హత సాధించని వారి కోసం మరో టెట్ కచ్చితంగా ఉంటుందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం నిర్వహించినట్లుగానే నిర్దిష్ట కాలవ్యవధిలో టెట్‌ను నిర్వహిస్తామన్నారు. త్వరలో మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. ఎన్నికలల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేసారు. టెట్‌లో అర్హత సాధించిన వారికి ఎక్స్ వేదికగాను నారా లోకేష్ అభినందనలు తెలిపారు.



మంగళవారం కుప్పంలో సిఎం చంద్రబాబుకు చెక్కు అందిస్తున్న డ్వాక్రా మహిళలు

# అమరావతి నిర్మాణానికి 4.50 కోట్ల విరాళం

## సిఎం చంద్రబాబుకు చెక్కు అందించిన డ్వాక్రా మహిళలు

**కుప్పం, జూన్ 25 ప్రభవార్త :** రాజధాని అమరావతి నగర నిర్మాణానికి చిత్తూరు జిల్లాలోని డ్వాక్రా సంఘాల మహిళలు భారీ విరాళం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంగళవారం మహిళా సంఘాల తరఫున 4.50కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా డ్వాక్రా మహిళలను సిఎం చంద్రబాబు అభినందించారు. అమరావతి పేరు అంటేనే ఓ బలం ఉందని డ్వాక్రా సంఘాలు భారీ ఎత్తున విరాళం అందించడం పట్ల వారిని అభినందించారు.

అలాగే రామకుప్పం మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కుప్పంమండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ రూ.1లక్ష విరాళాలను సిఎం చంద్రబాబుకు అందజేశారు.

# జులై 3వ వారంలో అసెంబ్లీ

>> స్వీకారం,స్పీకరు ఎన్నిక జరిగాయి.ప్రభుత్వం జూలై నెలాఖరులోపు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్ట వలసి ఉంది.గత ప్రభుత్వం మూడు నెలలకు ఓటాన్ అకౌంట్ మాత్రమే ప్రవేశపెట్టింది.ఈ ఆర్థిక ప్రణాళిక గడువు జూలై నెలాఖరుతో ముగియనుంది.కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని తాజా బడ్జెట్‌కు రూపకల్పన చేయనున్నారు..ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉపసంహరణ,అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణకి సహా పలు ఇతర బిల్లులను కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఎన్నికల్లో కీలకంగా వాగ్దానం చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మూడు సిలిండర్లు,18 ఏళ్లు దాటిన ప్రతి ఆడపిల్లకు వారి ఖాతా నెల,నెల ఆర్థిక ప్రోత్సాహం,పెంచిన పెన్షన్ ఇతరాలన్నింటి పై ఈ సమావేశంలో బిల్లులు ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.ఈ సభలో అధికార ఎన్డీఏ కూటమికి 164మంది ఎంఎల్‌ఏలు, వై కాంగ్రెస్‌కు 11మంది శాసనసభ్యులు ఉన్నారు. సభలో ప్రతిపక్ష హోదా లభించనందున ఆ పార్టీ ఎంఎల్‌ఏలు సాధారణ సభ్యలుగా పరిగణించబడతారు.

# ప్రతిపక్ష హోదా కల్పించండి

>> తీరు తీవ్ర ఆక్షేపణీయం అన్నారు.ముఖ్యమంత్రి, మంత్రుల తరువాత తనకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఇవ్వడాన్ని ఆయన ఆక్షేపించారు..తమకు విపక్ష హోదా ఇవ్వరాదని ముందే నిర్ణయించుకున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి,మంత్రుల తరువాత తనతో ప్రమాణం చేయించడం అసెంబ్లీ నియమావళికి విరుద్ధమని లేఖలో జగన్ పేర్కొన్నారు. విపక్షంలో ఎక్కువ సీట్లు ఉన్నవారికే ప్రతిపక్షహోదా ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారన్నారు. అంతే తప్ప, ప్రతిపక్ష హోదా శాతం సీట్లు ఉండాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంతో పాటు స్పీకరు కుడా శత్రుభావంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకరు మాట్లాడిన వీడియోలు వైరల్ అవుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాము అసెంబ్లీలో తాము గొంతు విప్పి మాట్లాడే పరిస్థితులు లేవని భావిస్తున్నామన్నారు. స్పీకరుగా ఎన్నికైన తరువాత అసెంబ్లీ వెలుపల తమరు మాట్లాడిన మాటలు పరిశీలించుకోవాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి నిబంధన పాటించలేదన్నారు. లోక్‌సభలో 1984లో తెలుగుదేశం పార్టీకి 543స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 30సీట్లు గెలుచుకుంది.సభలో 10శాతం సీట్లు లేకపోయినప్పటికీ అప్పుడు ఆ పార్టీకి చెందిన పర్వతనేని ఉపేంద్ర ప్రతిపక్షనాయకుడు చేసారన్నారు.శాసన వ్యవసభ నియామవళిని అనుసరించి ప్రతిపక్ష హోదా కల్పించాలని జగన్ స్పీకరు తన లేఖలో కోరారు. ఇక ఏపీ అసెంబ్లీలో 175సీట్లుండగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఉన్నాయి. ఇందులో 21 సీట్లు జనసేనకు.8 బిజెపికి ఉంది. మిగిలినవి టీడీపీకి ఉన్నాయి. వైకాంగ్రెస్‌పార్టీకి 11 సీట్లు ఉన్నాయి.మొత్తం సీట్లలో 10శాతం అంటే 18 సీట్లు లేనందున వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు సాధారణ శాసన సభ్యులుగా పరిగణించబడతారని శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు.ఇదే అంశాన్ని స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రస్తావించారు.ఈ క్రమంలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని కోరుతూ వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ లేఖ రాసారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 859521
2nd Prize Rs.7000/- 01592
3rd Prize Rs.3500/-
14880 28486 28750 28918 33678
35511 39463 55077 96227 98259
4th Prize Rs.200/-
0512 3084 3520 3547 4363 4930 6097
7476 7931 9903
5th Prize Rs.100/-
0367 0933 1088 1145 1804 2137 2902
4049 8155 8484
6th Prize Rs.50/-
0357 1755 3130 4699 6131 7648 9259
0661 1823 3335 4704 6234 7955 9291
0782 1936 3504 4774 6327 8117 9302
0825 1973 3517 4814 6435 8297 9478
0909 2145 3701 4982 6437 8325 9516
0959 2152 3725 4987 6562 8410 9534
0985 2224 3779 5248 6634 8464 9557
0992 2342 3794 5303 6704 8471 9679
1072 2428 3911 5325 7103 8503 9727
1082 2531 3956 5471 7128 8735 9898
1093 2759 3992 5678 7149 8858
1103 2947 4055 5754 7276 8892
1369 2984 4305 5844 7383 8916
1676 3106 4521 5940 7458 8940
1751 3114 4527 5982 7606 9199

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 846940
2nd Prize Rs.7000/- 64268
3rd Prize Rs.3500/-
03252 13508 14238 15114 23801
48061 53373 55377 80572 98854
4th Prize Rs.200/-
0102 1507 2911 3069 3169 3403 5317
8158 8670 9925
5th Prize Rs.100/-
0315 2621 3049 3188 3310 3426 4286
7142 9306 9759
6th Prize Rs.50/-
0125 1320 3027 4463 6293 7248 9160
0243 1369 3129 4747 6307 7458 9251
0258 1441 3269 4771 6308 7487 9460
0286 1513 3424 5116 6321 7892 9498
0294 1565 3595 5170 6330 7966 9652
0401 1582 3598 5379 6352 8156 9758
0543 1793 3837 5409 6522 8293 9811
0597 1953 3958 5497 6534 8364 9837
0604 2261 4020 5649 6651 8434 9943
0743 2281 4027 5688 6705 8499 9954
0817 2340 4036 5775 6974 8568
1046 2366 4138 5795 7028 8582
1088 2403 4294 6255 7123 8990
1184 2767 4312 6262 7161 9059
1278 2872 4348 6291 7200 9068

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 986159
2nd Prize Rs.7000/- 87710
3rd Prize Rs.3500/-
04909 17164 28866 34618 50844
53392 62724 69810 72535 81933
4th Prize Rs.200/-
0328 1135 2831 2984 3324 3799 4072
4282 8021 9575
5th Prize Rs.100/-
0280 0364 1353 2575 2622 2742 5249
5431 5583 6803
6th Prize Rs.50/-
0005 1412 2605 3939 5354 7073 9089
0455 1573 2875 4040 5374 7136 9108
0517 1626 2889 4051 5562 7176 9294
0619 1627 2901 4053 5569 7850 9331
0772 1628 3128 4374 5727 7862 9432
0904 1701 3185 4561 5768 7956 9453
0962 1741 3202 4595 5839 7976 9630
0967 1773 3240 4670 5943 7998 9702
1147 2149 3248 4784 5996 8130 9765
1166 2384 3255 4827 6106 8182 9818
1167 2422 3313 4832 6453 8438
1213 2449 3433 4957 6670 8556
1232 2466 3764 5050 6829 8681
1283 2584 3776 5079 6912 8827
1336 2601 3808 5217 6941 8886

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 332877
2nd Prize Rs.7000/- 24669
3rd Prize Rs.3500/-
06110 10409 13766 14555 36175
51449 59328 66197 74734 91713
4th Prize Rs.200/-
0296 2453 3278 3436 5037 6381 7758
8043 9183 9999
5th Prize Rs.100/-
0739 1049 1744 2047 3004 3707 3761
4982 8299 8999
6th Prize Rs.50/-
0029 1372 3015 4690 6184 7444 9045
0229 1392 3308 4828 6301 7475 9068
0394 1408 3445 4980 6319 7623 9083
0424 1437 3448 4988 6372 7647 9143
0541 1469 3513 5288 6436 7726 9466
0717 1609 3675 5348 6470 7790 9610
0748 1645 3733 5500 6667 7829 9627
0842 2008 3854 5522 6682 8093 9673
0846 2257 3995 5711 6712 8167 9887
0906 2588 4057 5904 6809 8263 9916
0915 2687 4229 5943 6850 8280
0940 2708 4253 6065 6913 8589
0955 2805 4261 6077 6986 8667
0971 2924 4288 6080 7342 8724
1371 2962 4556 6118 7427 8795

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 159331
2nd Prize Rs.7000/- 38263
3rd Prize Rs.3500/-
09795 19841 46007 58517 61534
71110 76079 80272 86666 99811
4th Prize Rs.200/-
0137 0678 1618 4281 5741 6037 7063
7363 7874 8532
5th Prize Rs.100/-
0060 0361 5196 5481 5690 6002 6716
7622 7749 9064
6th Prize Rs.50/-
0334 1749 3392 5061 6851 8318 9303
0346 2024 3415 5073 7222 8323 9349
0410 2265 3463 5098 7231 8391 9363
0574 2348 3538 5211 7234 8436 9439
0583 2434 3608 5263 7253 8673 9461
0833 2480 3613 5323 7268 8778 9678
0964 2527 3772 5637 7398 8794 9700
0986 2920 3809 6012 7663 8828 9721
1007 2928 3886 6088 7761 8841 9802
1025 3100 3929 6096 7870 8848 9825
1182 3128 4394 6246 7898 8929
1191 3159 4558 6336 7941 8961
1279 3180 4587 6372 7965 9008
1327 3219 4908 6630 8081 9025
1405 3390 4946 6761 8306 9044

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 449225
2nd Prize Rs.7000/- 82683
3rd Prize Rs.3500/-
06137 10466 11227 17215 23684
48130 54218 58864 87958 94673
4th Prize Rs.200/-
2294 4461 5160 5220 5708 6120 6389
6689 6892 9419
5th Prize Rs.100/-
1177 1384 2052 2383 3897 4184 6351
8945 8954 9823
6th Prize Rs.50/-
0052 1652 3220 4884 6112 7525 9004
0105 1725 3229 5047 6133 7710 9048
0135 1739 3297 5071 6149 7859 9137
0306 1906 3326 5219 6305 7967 9310
0398 2142 3422 5358 6325 8118 9477
0510 2150 3425 5366 6558 8204 9537
0531 2184 3552 5400 6644 8327 9576
0534 2243 3619 5497 6727 8559 9659
0808 2266 3697 5562 6893 8628 9668
0810 2475 4045 5572 6899 8640 9834
0834 2627 4210 5621 6919 8684
1306 2754 4573 5864 7028 8693
1317 2807 4596 5906 7297 8747
1446 2873 4854 5946 7301 8773
1605 2934 4861 5958 7348 8876

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 268685
2nd Prize Rs.7000/- 09913
3rd Prize Rs.3500/-
02812 19727 29338 31898 39475
39557 45872 58091 66843 84726
4th Prize Rs.200/-
2016 3308 4319 4721 5085 7329 7993
8264 8785 9083
5th Prize Rs.100/-
1264 3186 3931 4217 6832 6858 6966
7748 7830 8377
6th Prize Rs.50/-
0196 1608 2772 4708 6218 7792 9321
0316 1625 2773 4743 6294 7997 9410
0440 1726 2930 4820 6325 8022 9480
0637 1768 2945 5023 6674 8335 9486
0643 1818 3094 5173 6736 8402 9500
0656 1868 3279 5194 6838 8439 9518
0925 1870 3515 5212 6975 8481 9633
0969 1997 3550 5285 7333 8553 9636
0976 2145 3691 5355 7344 8616 9688
1020 2155 3715 5467 7456 8681 9881
1137 2241 3957 5502 7459 8925
1278 2346 4259 5624 7548 8993
1279 2434 4440 5746 7713 9001
1383 2485 4441 5856 7731 9032
1421 2690 4619 6182 7758 9176

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 173493
2nd Prize Rs.7000/- 99921
3rd Prize Rs.3500/-
01577 06776 14422 20248 20434
35370 55411 84705 84706 92165
4th Prize Rs.200/-
1827 2037 2350 6316 7236 7437 7639
8666 9114 9814
5th Prize Rs.100/-
0979 1069 3940 3982 4322 4481 6245
7666 8204 9856
6th Prize Rs.50/-
0036 1997 3001 4014 5337 7159 8676
0048 2013 3229 4034 5387 7347 8777
0100 2046 3376 4042 5393 7564 8830
0761 2124 3391 4071 5434 7614 8939
0773 2126 3424 4095 5453 7793 9062
0808 2181 3489 4106 5661 8017 9335
0837 2373 3504 4209 5951 8171 9588
1105 2376 3538 4586 6194 8180 9688
1552 2379 3587 4723 6281 8222 9891
1613 2450 3620 4801 6284 8334 9955
1693 2452 3626 4908 6314 8380
1858 2484 3692 4995 6339 8427
1873 2644 3811 5042 6531 8476
1912 2667 3831 5110 6543 8562
1957 2756 3887 5216 6738 8669

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 726804
2nd Prize Rs.7000/- 49783
3rd Prize Rs.3500/-
02554 23220 41784 58480 67763
70851 73620 78116 85439 88622
4th Prize Rs.200/-
0384 1943 2493 4914 5055 5835 7127
7466 8567 9825
5th Prize Rs.100/-
0051 0446 1569 2599 3559 4435 6225
6691 7079 8400
6th Prize Rs.50/-
0015 1199 2245 3741 5262 6865 8942
0115 1263 2293 3801 5393 6894 9039
0273 1410 2691 3843 5503 6907 9076
0368 1543 2760 3894 5518 7035 9221
0374 1565 2915 4223 5962 7169 9241
0557 1716 2918 4508 6028 7373 9510
0610 1745 3136 4521 6209 7478 9679
0620 1796 3153 4702 6226 7606 9685
0633 1933 3198 4837 6262 7775 9705
0788 1937 3199 4875 6362 7820 9728
0954 2044 3277 5017 6466 8067
1035 2058 3285 5127 6503 8194
1050 2095 3424 5155 6569 8709
1149 2113 3562 5183 6609 8736
1188 2185 3587 5187 6644 8794

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 538618
2nd Prize Rs.7000/- 63537
3rd Prize Rs.3500/-
00147 09064 27800 31773 66324
66573 73432 80488 83417 93479
4th Prize Rs.200/-
0125 0832 2891 3901 6178 6482 8212
8812 8880 8936
5th Prize Rs.100/-
0046 0321 1028 2841 3403 6431 6887
7235 8496 9535
6th Prize Rs.50/-
0051 1555 3106 4299 5389 6905 8699
0081 1574 3180 4462 5411 6911 8756
0083 1726 3351 4469 5502 6961 8925
0132 1749 3425 4536 5766 7008 9078
0306 1812 3467 4546 6209 7289 9254
0475 1909 3633 4848 6253 7504 9590
0708 1961 3652 4989 6277 7605 9772
0750 2397 3657 5078 6300 7653 9777
0906 2425 3664 5116 6490 7703 9879
1053 2445 3692 5143 6653 7802 9914
1070 2558 3794 5210 6693 7876
1078 2813 3803 5257 6748 7970
1431 2874 3926 5264 6805 8097
1475 2916 3928 5336 6821 8263
1540 3022 4223 5340 6866 8579

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 728205
2nd Prize Rs.7000/- 52668
3rd Prize Rs.3500/-
17472 28705 39532 41614 52212
63229 74209 85372 85877 96143
4th Prize Rs.200/-
0147 1139 2721 3998 4687 5196 6949
7675 8636 9132
5th Prize Rs.100/-
1888 2392 2647 5289 5392 7090 7129
8758 9441 9524
6th Prize Rs.50/-
0013 1572 2960 4216 5959 7570 8961
0266 1811 2975 4220 6277 7637 9047
0650 2025 2988 4274 6287 7736 9136
0760 2109 3068 4343 6397 7779 9249
0774 2193 3080 4623 6560 7848 9483
0813 2207 3090 4692 6590 7962 9713
0996 2255 3332 4728 6591 8044 9734
1053 2260 3379 4857 6756 8212 9844
1068 2431 3492 5150 6762 8220 9849
1084 2517 3644 5208 6860 8464 9869
1119 2553 3723 5444 6913 8634
1235 2764 3741 5733 6980 8696
1246 2792 3858 5829 7315 8697
1292 2847 3916 5919 7342 8763
1567 2908 4173 5926 7488 8944

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 638888
2nd Prize Rs.7000/- 62511
3rd Prize Rs.3500/-
16649 27767 38519 49165 49816
51455 62830 73235 84857 95402
4th Prize Rs.200/-
0068 0588 3866 5098 5686 6144 6648
6989 7285 9073
5th Prize Rs.100/-
0665 1921 2056 2100 3027 3557 5632
7920 8259 8457
6th Prize Rs.50/-
0037 1742 3168 4714 6487 7682 8903
0097 1769 3422 4817 6759 7769 9035
0178 1977 3619 4936 6877 7772 9574
0339 2002 3625 5167 7071 7811 9590
0475 2019 3647 5320 7231 7903 9652
0610 2160 3793 5374 7288 7984 9705
0632 2181 3848 5375 7294 8318 9782
0655 2378 3926 5386 7366 8334 9796
0804 2516 4225 5518 7367 8343 9995
1065 2649 4244 5524 7460 8386 9997
1297 2676 4298 5669 7516 8540
1302 2778 4411 5706 7521 8626
1356 2849 4539 6096 7525 8680
1643 2850 4612 6321 7559 8730
1688 3100 4642 6453 7603 8898

# ఉద్యోగులు నా కుటుంబసభ్యులే

>> స్తానని అన్నారు. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అప్పటికపుడు పూర్తి చేసేసమస్యలు ఉంటేయుద్ధ ప్రాతి పదికన స్పందిస్తానని తెలిపారు.

**ఎపి జేఏసి అమరావతి వినతి:** కొత్త జిల్లాలకు సంబంధించి డిఎల్పీఓ పోస్టులను ప్రతి జిల్లాకు పూర్తిస్థాయిలో ఇవ్వాలని, పంచాయతీ డివిజనల్ అధికారి లేదా దానికి తగిన హోదా కలిగిన అధికారులతో వాటిని భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ అండ్ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతిసభ్యులు కోరారు.

# ప్రతి ఎకరానికి నీరందాలి

>> చా, గండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతో అవి ధ్వంసమైన విషయం తెలిసిందే అన్నారు. సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టుల వద్ద రిజర్వాయర్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. నదుల అనుసంధానం ద్వారా కరువు రహిత రాష్ట్రంగా సస్యశ్యామలమయ్యే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి కార్యాలయంలో పాత్రికేయ సమవేశం నిర్వహించి రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలను వివరించారు. దవళేశ్వరం, నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి విడుదల చేసే నీటిని దుర్వినియోగం చేసుకోవడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, అన్నదాతకు సేవ చేసే మహాభాగ్యం నీటి పారుదల శాఖకు ఉన్న ఒక అద్భుతమైన అవకాశం అని మంత్రి రామానాయుడు పాత్రికేయులకు స్పష్టంచేశారు.

# అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం

>> వివరించారు. ముందుగా చెప్పినట్లుగానే ఒక నిర్దిష్ట వ్యవధిలో నగర నిర్మాణం జరుగుతుందన్నారు. రాజధానిలో చాలా చోట్ల రహ దారులను తవ్వేశారు. భవనాల్లో విలువైన వస్తువులు చోరీ అయ్యాయి. వీటిని సమకూర్చాలి. మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలి. ఆ దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి' అని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లను వంద రోజుల్లో పునరుద్ధరిస్తామని నారాయణ వెల్లడించారు. తొలి దశలో 183, రెండో దశలో మరో 20 క్యాంటీన్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. పాడైన క్యాంటీన్ల మరమ్మతులు, ఫర్నీచర్ సమీకరణకు అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు. సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తూ తమ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు.

# వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి

>> హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు. పిటిషనర్ తరపు న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపిస్తూ..మూకుమ్మడి రాజీనామాలు నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. గత ప్రభుత్వంలోని మంత్రులు తమను బలవంతంగా రాజీనామాలు చేయించారని వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాణాల్లో తాజాగా ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. మూకుమ్మడి రాజీనామాల వ్యవహారాన్ని తేల్చాలని కోరారు. దీనిపై ప్రభుత్వ, ఈసీల వైఖరి కోరాలని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కౌంటర్‌దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఈసీలను ఆదేశిస్తూ విచారణను జులై 22కివాయిదా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 62,571 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఏప్రిల్ 24న జరిగిన విచారణ సందర్భంగా ఈసీ హైకోర్టుకు వివరించింది. అయితే మిగిలిన వారిని ఏమీ చేస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించినట్లు న్యాయవాదులు అం దించిన సమాచారం.

# విపక్షనేతగా రాహుల్

>> కూటమి నేతలంతా సమావేశం అయ్యారు. ప్రతిపక్ష నేతగా రాహుల్‌ని ఎంపికచేయడంతోపాటు స్పీకర్ ఎన్నికనేపథ్యంలో బుధవారంచేపట్టనున్న కార్యాచరణపైనా సమగ్రచర్చలు జరిపారు. లోక్‌సభ స్పీకర్ అంశంలో అధికారప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరక సభాపతి ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలోప్రతిపక్ష కూటమినంతా ఏకతాటిపైకి తీసుకురావాల్సి నఅవసరం ఏర్పడింది. ఈనేపథ్యంలోనే ప్రతిపక్షనేత బాధనయతలను రాహుల్ స్వీకరించారు. ఢిల్లీలో నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధిష్టానం ఇప్పటికే ఆయన్ని లోక్‌సభలోప్రతిపక్ష నేతగా ఎంపికచేసినప్పటికీ రాహుల్ తననిర్ణయాన్ని వెల్లడించలేదు. తాజాగా ఇండియా కూటమి నేతలంతా రాహుల్‌పేరును బలపరచడంతో ఆయన బాధ్యతలు స్వీకరించేందుకు ముందుకువచ్చారు.

## వారం - వర్జ్యం

తేదీ : 26-06-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా. 8.56,
ధనిష్ఠ మ.1.04,
వర్జ్యం రా. 7.50-9.20,
దు.ఉ.11.52-12.45,
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.7.00-7.40
రాహుకాలం : మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. పాత బాకీలు వసూలవుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సహాయంతో తొలగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్తు సేకరణ

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి ముఖ్యసమాచారం అదుతుంది.

**సింహం:** ఋణబాధలు తొలగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకులంగా వుండును. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**తుల :** ప్రముఖుల పరిచయాలు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మకరం:** మిత్రుల నుండి ఎదురైన వత్తిడులు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-6Pg3exHMNWJQE.qxd:26-6Pg3exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1





## డా.బైరెడ్డి శబరికి ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు

**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డా.బైరెడ్డి శబరికి ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు, తన అశీస్సులు తెలిపారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోధీని ఎంపీ డా.బైరెడ్డి శబరి కలిసి తన ఆశీస్సులు తీసుకున్న సందర్భంలో నంద్యాల పార్లమెంటు యొక్క విశిష్టతను వివరిస్తు నంద్యాల పార్లమెంటు నుండి ఎంపీ లుగా ఎన్నికైనా నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, పివి నరసింహారావు ప్రధాన మంత్రిగా, పెండెకంటి వెంకటసుబ్బయ్య కేంద్రమంత్రిగా, రాష్ట్రాల గవర్నర్లుగా, ఉత్తమ పార్లమెంటరి యన్‌గా గుర్తింపు తెచ్చారని వివరించాగా డా.శబరి కూడ అదేస్థాయిలో రాణించాలని, తన సంపూర్ణ సహకారం నంద్యాల పార్లమెంటులోని ప్రజలందరికి ఉంటుందని ప్రధాని మోధీ శబరికి భరోసా నిచా ్చరు. ఈసందర్భంగా బైరెడ్డి శబరితో పాటు ఆమె భర్త డా.శివచరణ్‌రెడ్డి, తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తల్లి బైరెడ్డి భారతమ్మ, చిన్నాన బైరెడి ్డ విష్ణువర్ధన్‌రెడ్డి, చెల్లెలు బైరెడ్డి శర్వానిలు ప్రధాని నరేంద్ర మోధీని కలిసిన వారిలో ఉన్నారు.

# పోలో మని పనులు : పూర్తి కాక అగచాట్లు

### మూడేళ్లు గడుస్తున్నా పునాదులు దాటని వరదరాజస్వామి ఆలయం

### మొండిగోడలకే పరిమితమైన కుమారస్వామి కొండ పనులు

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త : శ్రీకాళ హస్తీశ్వరాలయం సారథ్యంలో గత పాలకులు పోలోమని అభివృద్ధి పనులంటూ ఉన్న కట్టడాలను కూల్చి కొత్త కట్టడాలకు శ్రీకారం చుట్టారు.మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి పట్టించుకొని పాలకులు దేవాదాయశాఖ నిధులను మంచినీళ్ళ ప్రాయంగా కేటాయించిన పాలకులు ఆ పనులను పూర్తి చేయించటంలో వెనుబడ్డారు.కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవటంతో మొండిగోడలు దర్శనమిస్తున్నాయి. అవసరం లేని పనులకు లక్షలకు లక్షలు కేటాయించారు. రూ.34లక్షలు అస్మదీయ కాంట్రాక్టర్ చెల్లించి ఏడాదిన్నరగా ప్రారంభించక తాళాలు తగిలించిన దృశ్యాలు చర్చనీయాంశంగా మారింది.**

శ్రీకాళహస్తీశ్వరాలయం రూపు రేఖలు తీర్చి దిద్దాలని మరో పాతికేళ్ళకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు 2016-17లో నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మాస్టర్ ప్లాన్‌ను రూపకల్పన చేసారు.ఇందుకు 3.54 ఎకరాల భూసేకరణ గావించారు. సుమారు 125ఇళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు రూ.100కోట్లు వెచ్చించారు. మొదటి దశ పనులకు 84కోట్లతో టెండర్లను సిద్ధం చేసారు. 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. అన్ని రివర్స్ అయ్యాయి. అందులో శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్‌కూడా మరో 'కన్సల్టెన్సికి' అప్పగించారు. ఐదేళ్ళ పాటు ఆ కన్సల్టెన్సి పరిశీలనలకే పరిమితమైంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ అమలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.

**మూడేళ్ళలో రూ.కోట్ల పనులు: మాస్టర్ ప్లాన్ మూలకు:**



అర్ధాంతరంగా పనులు ఆగిన ఆలయాలు

శ్రీకాళహస్తీశ్వరాలయం మూడేళ్ళలో రూ.కోట్ల పనులు చేపట్టారు. పనులన్నీ టెండర్ల ముసుగులో అస్మదీయులకు పంచిపెట్టారు. శివయ్య నిధులను పప్పు బెల్లాల్లా ఒకరిద్దరు కంట్రాక్టర్ల ముసుగులో దండుకున్నారు. పోలో మని పనులు చేసారు.అయితే మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన పనుల గురించి 'కన్సల్టెన్సి' ముసుగుతో ప్రభుత్వం ఐదేళ్ళ పాటు కాలయాపన చేసింది. రాష్ట్రంలోని ఏ దేవాలయంలో కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయం సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దటానికి రూపకల్పన చేసిన మాస్టర్ ప్లాన్‌మూల పడింది.

**మొండిగోడలతో దర్శన మిస్తున్న అభివృద్ధి:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన శిల్పి పనులను గత పాలకులు అస్మదీయులకు అందించారు.పట్టణ నడిబొడ్డులో ఉన్న కట్టడాలు దిష్టిబొమ్మల్లా దర్శన మిస్తుంటే పరిశీలకులు చర్చించుకుంటున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన బిక్షాలగాలిగోపురం సమీపంలో వాహనాల మండపం పదేళ్ళుగా సాగుతూనే ఉంది. అయితే ఆ కాంట్రాక్టర్‌పై ఇంజనీరింగ్‌శాఖ ఎలాంటి చర్యలు తీసుకోదు. కారణమేమిటో ముక్కంటీశునికే ఎరుక. ఇక మొదట రూ.నాలుగుకోట్ల ప్రతిపాదనలతో ప్రారంభమై రూ.7కోట్లతో టెండర్లు పిలిచిన పనులను ఓ కాంట్రాక్టర్ పేరుతో ఏ మాత్రం అనుభవం లేని ఓ అస్మదీయునికి అప్పగించారు.

# 11 రోజులు పవన్ వారాహి దీక్ష



వారాహి అమ్మవారి దీక్షాదుస్తుల్లో పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 11 రోజుల పాటు వారాహి అమ్మవారి దీక్షకు సిద్ధం అవుతున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్షను పవన్ కల్యాణ్ చేపట్టనున్నారంటూ జనసేన ప్రకటించింది. ఈ నెల 26వ తేదీ నుంచి 11 రోజులపాటు దీక్షలో ఉండనున్నారు.దీక్షా సమయంలో పాలు, పండ్లు, ద్రవాహారం తీసుకుంటారు. అయితే, గత ఏడాది, జూన్ మాసంలో వారాహి విజయ యాత్ర చేపట్టారు పవన్ కల్యాణ్. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు. ఇక వారాహి విజయ యాత్ర విజయవంతం కావడమే కాదు..ఆ యాత్ర సంకల్పం కూడా నెరవేరింది. ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా చూస్తానని ప్రకటించిన పవన్ కల్యాణ్. అదే తరహాలో టీడీపీ-జనసేన-బీజేపీ ఒకే తాటిపైకి రావడానికి కీలకంగా పనిచేశారు. ఇక, కూటమి గెలుపుకోసం ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేశారు. కూటమి విజయంలో వారాహి విజయ యాత్ర కీలక భూమిక పోషించిందని చెబుతారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయాన్ని అందుకోవడం జనసేన పోటీ చేసిన (21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్) అన్ని స్థానాల్లో విజయ కేతనం ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు ఫుల్ జోషల్‌లో ఉన్నారు. ఇదంతా వారాహి అమ్మవారి వల్లే సాధ్యమైందని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 11 రోజుల పాటు దీక్ష చేపట్టాలని నిర్ణయానికి వచ్చారు.దీక్ష కాలంలోను పవన్ ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోను పాల్గొం టారు. దీక్షలోనే ఆయన వచ్చే రెండు, మూడు రోజుల్లో పిఠాపురం వెళ్ళే అవకాశం ఉందంటున్నారు.

## ఆ ఛానళ్ల ప్రసారాలు పునరుద్ధరించండి

### ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నిలిపివేసిన కొన్ని చానళ్ళ ప్రసారాలను పునరుద్దారించాలంటూ ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది.భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరు అడ్డుకోజాలరని న్యాయస్దానం స్పష్టం చేసింది.బ్లాక్ చేసిన చానళ్ళను వెంటనే పునరుద్దరించి, ప్రసారం చేయాలని ఆదేశించింది. 15 మంది ఎంఎస్‌ఓలకు ఆదేశాలు జారీ చేసింది.ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్దాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి. ఎన్‌బిఎఫ్, ఎన్‌బీడీఏ ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. ఎన్‌డిఏ కోర్టు తీర్పును స్వాగతిస్తూ ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ ఛానళ్ళకు స్వతంత్ర ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

## తెలుగు రాష్ట్రాల పర్సనల్ విభాగం అధికారులకు పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, జూన్ 25 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో పని చేస్తున్న సిబ్బంది వ్యవహారాల (పర్సనల్) విభాగం అధికారులకు పదోన్నతులు కల్పించి స్థానచలనం గావిస్తు సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుం విజయవాడ డివిజన్ సీనియర్ డిపిఓగా పని చేస్తున్న కట్టా ఆనంద్‌ను రాయనపాడు (గుంటుపల్లి) డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్‌లో వర్క్‌షాప్ పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎజెవి ప్రకాష్‌కుమార్‌ను జెఎ హోదాలో పదోన్నతి కల్పించి విజయవాడ సీనియర్ డిపిఓగా నియమించారు. అలాగే తిరుపతి క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్‌లో డబ్ల్యూఓగా పని చేస్తున్న వి.అరుణ్‌కుమార్‌ను డిప్యూటీ సిపిఓ పదోన్నతి కల్పించి అక్కడే సర్దుబాటు చేస్తారు. సికింద్రాబాద్‌లోని రైల్వే నిర్మాణాల విభాగం సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డి.మాలతీకి కూడా జెఎ గ్రేడ్ హోదాలో పదోన్నతి కల్పించినట్లు పేర్కొన్నారు.

## తిరుమల సమాచారం

### భక్తులకు పారదర్శకంగా వసతి సేవలు



**- టిటిడి ఇఒ శ్యామలరావు**

**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు పారదర్శకంగా వసతి సేవలు అందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు వసతి కల్పనవిభాగం అధికారులను ఆదేశించారు. తిరుమలలో ఎన్ని గదులు అందుబాటులో ఉన్నాయి, ఎంతమంది యాత్రికులకు వసతి కల్పించవచ్చనే వివరాలు రాబట్టారు. మంగళవారం గోకులం అతిదిగృహంలో ఇఒ శ్యామలరావు జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాధ్, భాస్కర్, ఓఎస్‌డి నాయక్, ఐటి విభాగం శేషారెడ్డి, సందీప్‌రెడ్డి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి తది తరు లుతో కలసి గదులు భక్తులకు అందించే విధానం తెలుసు కున్నారు. పదేపదే వసతి పొందుతున్న వారి వివరాలు, గదులు సక్రమంగా ఖాళీ చేయకపోవడం, ఇతర సమస్య లపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

### శ్రీవారికి మొక్కులు తీర్చుకున్న గాయని సుశీల

**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సినీ గాయకురాలు పద్మభూషణ్ పి.సుశీల మంగళవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న ఆమెకు టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు ఆమె తలనీలాలు సమర్పించారు.



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

### స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి: సినీప్రముఖులు





**తిరుమల,జూన్ 25ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, నూతన ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని పలువురు సినీప్రముఖులు వేడుకున్నారు. మంగళవారం ఉదయం సినీనటి శ్రీలీల, సినీ సంగీత దర్శకుడు తమన్, గాయకుడు కార్తీక్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### మొదటి ఘాట్‌లో రైలింగ్‌ను ఢీ కొన్నకారు

**తిరుమల,జూన్ 25ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన రైలింగ్‌ను ఢీకొంది. దీంతో వాహనం కాల్వలోకి ఒరిగిపోయింది. ముందుభాగం దెబ్బతింది. కర్నాటక భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాన్ని తప్పించి క్షతగాత్రులను రుయాకు తరలించారు.



# వెలుపల క్యూలైన్లో సర్వదర్శనం భక్తులకు సకల సదుపాయాలు

### - ఇఒ శ్యామలరావు రాకతో మెరుగైన సౌకర్యాలు



**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం కోసం భక్తితో తిరుమలకు చేరుకుని వెలుపల క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించే సామాన్యభక్తులకు సకల సదుపాయాలు కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ చర్యలు తీసుకుంది. క్యూలైన్లలో ఎండ వేడికి ... వర్షానికి తడిసినా భక్తులకు కనీస సౌకర్యాలైన తాగునీరు.పాలు, మజ్జిగ, అల్పాహారం నిరంతరాయంగా అందించేలా శ్రీవారి సేవకులను ఉపక్రమించారు.వైద్యసదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గత రెండు రోజులుగా సర్వదర్శనం కోసం కిలోమీటర్ల తిరుమలకు దూరంగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు వసతులు మెరుగయ్యాయి. టిటిడి నూతన ఇఒగా జె.శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన వారంరోజులకు భక్తుల సౌకర్యాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి మెరుగుపడేలా చూశారు. వెంకన్న దర్శనమ్ కోసం భారీగా భక్తులు తరలివస్తుండటంతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు క్యూలైన్లు నిండిపోయి వెలుపల క్యూలలో బారులు తీరుతున్నారు. వేలసంఖ్యలో భక్తులు ఉండటంతో వారికి సౌకర్యాలు అరకొరేనని ఇఒ తన పర్యవేక్షణలో కనుగొన్నారు. ఇప్పుడు సౌకర్యాలు మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇఒ శ్యామలరావు తనిఖీల్లో భక్తులకు కనీస సౌకర్యాలు అందడం లేదని తెలుసుకున్న విషయం విదితమే. దేశం నలుమూలల నుండి ఏడుకొండల స్వామి దర్శనానికి తరలివస్తున్న ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనమ్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఆయన పనితీరు సాగిస్తున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తే ఆలయం వెలుపల కిలోమీటర్ల దూరం క్యూలైన్లు బారులు తీరి భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తుండటం తెలిసిందే. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు కొండపైకి వస్తుండగా వారాంతం ,వరుస సెలవుల రోజుల్లో ఈ రద్దీ మరింతగా పెరుగుతుంది. తిరుమలలోని వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకొంటున్నారు. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతంరోజుల్లో ఏకంగా 30నుండి 40గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. మంగళవారం తిరుమలలో భక్తుల రద్దీ మోస్తరుగా ఉండటంతో సర్వదర్శనానికి 12గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రంవరకు 47వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

### మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్నా



**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీమున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) కడప వెళ్ళి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.

మర్యాద పూర్వకంగా కలుసుకున్నానని, జగన్మోహనరెడ్డి తనపై మక్కువతో ఆత్మీయత చూపారని మంగళవారం చిన్నా తెలిపారు.

### వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి ప్రభుత్వం, ఇసిలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ, జూన్25, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ వాలంటీర్లు తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా లపై దాఖలైన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.వాలంటీర్లు రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఉత్తర్వులిచ్చారు.తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఏపీలో మే 13న పోలింగ్ ముగిసే వరకు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసేలా ఈసీని ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ ఏప్రిల్ 22న హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు. పిటిషనర్ తరపు న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపిస్తూ..మూకుమ్మడి రాజీనామాలు నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. గత ప్రభుత్వంలోని మంత్రులు తమను బలవంతంగా రాజీనామాలు చేయించారని వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాణాల్లో తాజాగా ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. మూకుమ్మడి రాజీనామాల వ్యవహారాన్ని తేల్చాలని కోరారు. దీనిపై ప్రభుత్వ, ఈసీల వైఖరి కోరాలని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి... కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఈసీలను ఆదేశిస్తూ విచారణను జులై 22కి వాయిదా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 62,571 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఏప్రిల్ 24న జరిగిన విచారణ సందర్భంగా ఈసీ హైకోర్టుకు వివరించింది.అయితే మిగిలిన వారిని ఏమీ చేస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించినట్లు న్యాయవాదులు సమాచారం.

## రాష్ట్ర టెంట్‌హౌస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**అద్దంకి , జూన్ 25 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెంట్‌హౌస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో మంగళవారం విజయవాడలోని ఆషా ఫంక్షన్‌లో హాలులో జరిగింది. ఈ సమావేశానికి 25 జిల్లాలనుండి సభ్యులు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యవర్గ త్వరలో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సెక్రటరీ సుబ్బారావు ప్రకటించారు.

కార్యవర్గ నూతన అధ్యక్షులుగా విజయవాడకు చెందిన బాషాను, వైస్ ప్రెసిడెంట్‌గా వైజాగ్‌కు చెందిన సిహెచ్ సుబ్బారావు, సెక్రటరీగా నెల్లూరుకు చెందిన శాంతి హైరర్ ్స వెంకటేశ్వరరావు,

జాయింట్ సెక్రటరీగా బాపట్ల జిల్లా అద్దంకి పట్టణానికి చెందిన భాస్కర్ సప్లైయిర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావును ఎన్నుకొన్నట్లు ఆయన పెర్కొన్నారు. త్వరలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# జగ్గయ్యపేటలో డయేరియా అదుపులోఉంది

### మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు

**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో డయేరియా కేసులు అదుపులోవున్నాయని మున్సిపల్ ఆర్‌డి సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు. మంగళవారం జగ్గయ్యపేటకు విచ్చేసిన ఆర్‌డి నాగ నరసింహారావు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారు ఉపయోగిస్తున్న తాగు నీరు గురించి, తీసుకుంటున్న ఆహారం వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని గత మూడు రోజులుగా బాధితులకు అందిస్తున్న వైద్యసేవలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. మంగళవారం ఐదుగురు ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యారని ఇంకా 11 మంది చికిత్స పొందుతున్నారన్నారు. పట్టణంలో అక్కడక్కడ మంచినీటి పైపుల లీకేజి కారణంగా కొన్నిచోట్ల కలుషిత నీరు వస్తుందన్న ఫిర్యాదులు వస్తున్నాయని, ఇంజనీరింగ్ అధికారులు యుద్ధప్రాతిపదికన పైపుల మరమ్మతులు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.



మంచినీటి నమూనాలలో క్లోరిన్‌శాతాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు

ప్రజలు ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ల నుండి క్యాన్స్ ద్వారా సరఫరా అవుతున్న నీటిని వాడుతున్నట్లు చెప్పారని, పట్టణంలోని ఆర్‌ఓ ప్లాంట్లను తనిఖీచేయనునా ్నమని అన్నారు. పట్టణంలో పరిసరాల పరిశుభ్రత అవసరమని, అలాగే ప్రజలు కూడా కాచి చల్లార్చిన మంచినీటినే తాగు నీరుగా ఉపయోగించుకోవాలని సూచిం చారు. డయేరియాతో బాధపడుతున్న వారిలో ఎక్కువ మంది మాంసాహారం భుజించటం, రోడ్డు మార్జిన్లలో పానీపూరి, నూడిల్‌స, తినుబం డారాలు తినటం వలన కూడా వాంతులు, విరోచనాల బారినపడ్డారన్నారు. 27 కేసులు నమోదైఉండగా వారిలో 18 మంది పూర్తి స్వస్థతతో డిశ్చార్జ్ అయ్యారన్నారు. అనంతరం మున్సిపల్ మంచినీటి రిజర్వాయర్లను పరిశీలించి మున్సిపల్ సమవేశ మందిరంలో సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, ఏఇ హనుమంతరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండూరి దుర్గాప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను పలకరించి ఉపయోగించిన మంచినీటి గురించి ప్రశ్నిస్తున్న మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు, కమిషనర్ మల్లేశ్వరరావు

### ఆచార్య నాగార్జున దూరవిద్య కేంద్రం డిగ్రీ, పిజి పరీక్షా ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 25, ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఫిబ్రవరి/మార్చి నెలల్లో నిర్వహించిన అండర్ గ్రాడ్యుయేషన్ (యూజి), పోస్టు గ్రాడ్యుయేషన్ (పిజీ) కోర్సుల ఫలితాలను మంగళవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు. అండర్ గ్రాడ్యు యేషన్ కోర్సుల్లో ఇయర్ ఎండ్ సప్లిమెంటరీలో బిఏ,బికాం (జనరల్), (కంప్యూటర్ అప్లికేషన్), బిఎస్సీ, బిహెచ్ఎం, బిబిఏ,బిఎస్సీ (ఇన ్ఫర్మేషన్ టెక్నాలజీ), బిఎస్సీ ్స(ఫ్యాషన్ టెక్నాలజీ) కోర్సుల ఫలితాలను విడుదల చేశారు.ఈ కోర్సులకు సంబంధించి రీవాల్యుయేషన్‌కు ధరకాస్తు చేసుకునేవారు జూలై 4వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.770లు చెల్లించి 9వ తేదీలోగా దూరవిద్యా కేంద్రం పరీక్షల కో-ఆర్డినేటర్‌కు ఆయా దరఖాస్తులు అందేలా పంపాలని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైనులాబ్దిన్ తెలిపారు.పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులకు సెమిస్టర్ విధానంలో జరిగిన ఈ పరీక్షలకు ఎంకామ్,ఎంహెచ్ఆర్ఎం, ఎంఎల్ఐఎస్సి, సోషల్‌వర్క్, బిఎల్ఐఎస్సీ, ఎంఏ ఇంగ్లీష్, ఎకనామిక్స్, హిందీ, హిస్టరీ, పొలిటికల్ సైన్స్,సంస్కృతం, సోషియాలజీ, తెలుగు, జర్నలిజం కోర్సుల ఒకటి,రెండు, మూడు, నాలుగు సెమిస్టర్ల ఫలితాలు ఉన్నాయి. కోరు ్సలకు రీవాల్యుయేషన్ ధరఖాస్తు చేసుకోవాలంటే జూలై 4వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.960లు చెల్లించాలన్నారు.

26-6pg5.qxd:26-6pg5.qxd 1/1/02 8:02 AM Page 1



# ఢిల్లీ మంత్రి అతిశి నిరవధిక దీక్ష విరమణ



న్యూఢిల్లీ,జూన్ 25: ఢిల్లీలో ఎదురయిన నీటిసం క్షోభంపై నిరవధిక దీక్ష చేస్తున్న ఆప్ ప్రభుత్వ మంత్రి అతిశి ఆరోగ్యం క్షీణించడంతో మంగళ వారం దీక్షను విరమించారు. ఆమెకు రక్తంలో చక్కెరస్థాయి పడిపోయిందని వైద్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించాలని లేనిపక్షంలో ఆమె ప్రాణానికి ప్రమాదమని హెచ్చరించారు. అం దువల్లనే తెల్లవారుఝామున నాలుగు గంటలకు అతిశిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఐసియులో కోలుకుంటున్నారు. అతిశి రక్తంలో చక్కెరస్థాయి అర్ధరాత్రికి 43కి పడిపోతే తెల్ల వారుఝామున మూడు గంటలకు 36కి చేరిం దని ఆప్ నాయకులు వెల్లడించారు. గడచిన ఐదురోజులుగా ఆమె ఘనాహారం ఏదీ తీసుకో లేదని పార్టీ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేసింది. రోజురోజుకూ ఆమె ఆరోగ్యం క్షీణిస్తూ డటంతో ఆమెను లోక్‌నాయక్ జయప్రకాష్ నారా యణ్ ఆసుపత్రికి తరలించినట్లు ఆప్ వెల్లడిం చింది. ఈనెల 21వ తేదీనుంచి ఆమె నిరవధిక దీక్షను ప్రారంభించింది. ఢిల్లీలో నెలకొన్న నీటి వడగాడ్పుల తీవ్రత ఉన్నప్పటికీ ఆమె దీక్షను కొనసాగించారు. బిజెపి ఆధ్వర్యంలోని హర్యానా ప్రభుత్వం దేశ రాజధానికి మంచినీటిని అందించడంలేదని ఆమె ఆరోపించారు. హర్యానా ఢిల్లీలోని 28 లక్షల ప్రజలకు మంచినీటిని అడు ్డకుంటున్నదని, రోజుకు 100 మిలియన్ గాలన్ల నీటిని విడుదలచేయాల్సి ఉండగా తక్కువ సర ఫరాచేస్తోందని ఆమె విమర్శించారు. దేశరాజ ధానిలో 2.8 లక్షలమంది ప్రజలున్నారని, వారంతా ఇపుడు మంచినీటికోసం తహతహలాడు తున్నారన్నారు.తక్షణమే ఢిల్లీకి నీటి వాటాను విడుదలచేయాలని ఆమె డిమాండ్‌చేసారు. ఇదిలా ఉంటే ఆమ్ ఆద్మీపార్టీ ఒక ప్రకటన విడు దలచేస్తూ అతిశి నాలుగురోజుల్లో రెండు కిలోలు బరువు తగ్గిపోయారని ఆందోళన వ్యక్తంచేసింది. దీక్షకు ముందు ఆమె బరువు 65.8 కిలోలుగా ఉన్నారని, ఇపుడు 63.6 కిలోలకు తగ్గారని, గడచిన నాలుగురోజుల్లోనే 2.2 కిలోలు తగ్గారని ఆప్ తన ప్రకటనలో వెల్లడించింది. ఆమె రక్తంలో చక్కెరస్థాయి 28 యూనిట్లుతగ్గి పోయిందని, మొదటిరోజుకంటే నాలుగు రోజులకు మరింతగా క్షీణించారని వివరించింది. అంతకుముందు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆప్ నేతల బృంతంతో సమావేశం అయి చర్చలు జరిపారు. హర్యానా ముఖ్య మంత్రి నాయబ్‌సింగ్‌షైనీతో మాట్లాడామని, అదనపు నీటిని విడుదలచేయగలమా లేదా అన్నది కచ్చితంగాపరిశీలించి న్యాయంచేస్తామని చెప్పారన్నారు. ఆప్ నేత ఎంపి సంజయ్‌సింగ్ మాట్లాడుతూ 43 ఏళ్ల ఢిల్లీ జలవనరుల మం త్రిని ఢిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.



# అమెరికాలో బద్దలైన డ్యామ్..

## వరదల్లో విలవిలతాడుతున్న నాలుగు రాష్ట్రాలు

వాషింగ్టన్, జూన్ 25: అమెరికాలో వరదలు తీవ్ర మయ్యాయి. ఆ ప్రవాహ తీవ్రతకు ఓ డ్యామ్ బద్దలై జనావాసాల్లోకి నీరు చేరింది. అక్కడి ఐయోవా, సౌత్ డకోటా, మిన్నెసోటా, నెబ్రోస్కా రాష్ట్రాల్లో దాదాపు 30 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిన్నెసోటాలో బ్లూఎర్త్ కౌంటీలో ది ర్యాపిడాన్ డ్యామ్ వరద తీవ్రతకు బద్దలైంది. దీంతో అక్కడి సమీప ప్రాంతం ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనలో డ్యామ్ కొంత దెబ్బతిన్నట్లు అధికారులు చెబుతున్నారు. దక్షిణ మిన్నెసోటా ప్రాంతం ఇప్పటికీ వరదలోనే ఉంది. ఈ వారాంతంలో ఐయోవాలో వచ్చిన వరదల్లో ఓ వ్యక్తి కొట్టుకుపోయినట్లు అధికారులు చెబుతున్నారు. దాదాపు 11 వేల మంది జీవించే స్పెన్సర్ నగరం, క్లే కౌంటీలకు ఇతర ప్రాంతా లతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. 383 మందిని వరద నుంచి కాపాడారు. సియోక్స్ నగరానికి చెందిన ఫైర్ మార్షల్ ఈ వరదను తాము ఊహించలేకపోయినట్లు వెల్లడిం చారు. ఇక్కడ ఒక రైల్‌రోడ్ వంతెన నీటి ప్రవాహం తీవ్రతకు కుప్పకూలిపోయింది. ఇది ఐయోవా నుంచి దక్షిణ డకోటాలోని ప్రాంతాలను కలుపుతుంది. 1993లో వచ్చిన భయానక వరదలను ప్రస్తుత పరిస్థితి గుర్తు చేస్తోందని ఐయోవా గవర్నర్ కిమ్ రేనోల్డ్స్ పేర్కొన్నారు. ఇక్కడ ప్రధాన వ్యాపారాలు మొత్తం మూత పడ్డాయని, ఆసుపత్రులను ఖాళీ చేయించినట్లు వెల్లడించారు. ఇక ఈ వారం మొదట్లో నీటి ప్రవాహ తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికా రులు అంచనా వేస్తున్నారు. ఈ నీరు మొత్తం మిస్సోరీ, మిసిస్సిప్పి నదిలోకి చేరనుంది. సియోక్స్ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. ఇక్కడి విమానాశ్రయంలో ఏడు అంగుళాల భారీ వర్షపాతం నమోదైంది. ఇక ఐయోవాలోని రాక్ ర్యాపిడ్స్ ప్రాంతంలో 11 అంగుళాల వాన పడింది. ఇటీవల కాలంలో కురిసిన విడతల వారీగా భారీ కుండపోతలతో ఈ పరిస్థితి తలె త్తినట్లు జోసఫ్ అనే వాతావరణ నిపుణుడు పేర్కొన్నాడు. ఇప్పటికే నేల పూర్తిగా తేమతో నిండిపోవడంతో భూమిలోకి నీరు ఇక ఇంకని పరిస్థితి ఏర్పడి వరదగా మారిందన్నారు.



# మోడీకి ఆ చెడు అలవాటు ఉంది..

## బిజెపి సీనియర్ నేత సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూన్ 25: కేంద్ర మాజీ మంత్రి, బిజెపి నేత సుబ్రమణ్యస్వామి గత కొంతకాలంగా ప్రధాని నరేంద్రమోడీపై విమర్శలు గుప్పిస్తు న్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అప్పట్లో విధించిన ఎమర్జెన్సీ గురించి మోడీ మాట్లాడ టంపై ఆయన స్పందించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మోడీ పోరాడలేదు. ఆ సమ యంలో ఆయన గుజరాత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచా రక్‌గా ఉన్నారు. బాబుభాయ్ నేతృత్వంలోని జనతా మోర్చా సర్కార్ గుజరాత్‌లో ఉన్న కారణంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు రాలేదు. ఇలాంటి అంశాల్లో క్రెడిట్ కొట్టేయాలనే ఓ చెడ్డ అలవాటు మోడీకి ఉంది అని సుబ్ర హ్మణ్యస్వామి ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పిం చారు. దేశవ్యాప్తంగా నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ సంచలనం సృష్టిస్తున్న వేళ సుబ్రహ్మ ణ్యస్వామి బిజెపిపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో మెజారిటీ లేని ప్రభుత్వం ఉంది. దేశంలో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిపో తోంది. ఎవరు గెలిచినా విద్యార్థుల కష్టాలో పట్టించుకోరు? పిల్లల జీవితాలతో ఆడుకోవడం, వారి కలలను నాశనం చేయడమే వారి పని అని సుబ్రహ్మణ్య స్వామి తీవ్రంగా స్పందించారు.

# జూలైలో రష్యా పర్యటనకు ప్రధాని మోడీ



మాస్కో, జూన్ 25 : ప్రధాని నరేంద్రమోడీ జూలైలో రష్యాలో పర్యటించనున్నారని సమాచారం. భారత్-రష్యా మధ్య వార్షిక చర్చల నిమిత్తం ఈ పర్యటన జరగనుంది. అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వర్గాలను ఉటంకిస్తూ రష్యా అధికారిక మీడియా సంస్థ వెల్లడించింది. మోడీ పర్యటన విషయంలో రష్యా నుంచి బహిరంగ ఆహ్వానం ఉందని, పుతిన్‌తో ఆయన సమావేశం ఉంటుందని మార్చి నెలలో క్రెమ్లిన్ వెల్లడించింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో భారత్ స్వతంత్ర వైఖరి ప్రదర్శి స్తోంది. అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలు ఉన్నప్పటికీ.. మనం మాత్రం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. భౌగోళిక, రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా.. మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగుతాయని గతం లోనే పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ పరిణా మాలపై తాను మోడీతో మాట్లాడానని చెప్పారు. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. అలాగే తన స్నేహితుడు మోడీని కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఆయన రష్యా వస్తే.. వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుం దన్నారు. అందుకే ఆయన తన దేశంలో పర్యటించాలని గతంలో ఆకాం క్షించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోడీ పర్యటన ఉండనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, పుతిన్ మాత్రం భారత్ ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహించిన జి-20 సదస్సుకు హాజరు కాలేదు. దీనిపై ఆయన గతంలో స్పష్టత ఇచ్చారు. 'సమావేశాల సమయంలో నా స్నేహి తులకు ఎందుకు సమస్యలు సృష్టించాలి?' అని వ్యాఖ్యానించారు. ఇక ఇటీవల ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు స్విట్జర్లాండ్‌లో నిర్వహించిన సదస్సులో భారత్ తన ప్రతినిధిని పంపింది. స్విస్ శాంతి సాధన సదస్సు సంయుక్త ప్రకట నపై భారత్ సంతకం చేయలేదు. రష్యా-ఉక్రె యిన్ యుద్ధం వెంటనే ముగిసిపోవాలని భారత్ బలంగా కోరుకుంటున్నా, మాస్కోతో ద్వైపాక్షిక బంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవడానికి సిద్ధంగా లేదని ఈ పరిణామం వెల్లడి చేసింది.



# నిజ్జర్‌కు ఆ అర్హత లేదు

## ట్రూడో సొంత పార్టీలోనే వ్యతిరేకత

ఒట్టావా, జూన్ 25: ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్‌కు కెనడా పార్లమెంట్ దిగువసభలో మౌనం పాటించి నివాళులర్పించడంపై అధికార పక్షంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. లిబరల్ పార్టీకి చెందిన ఎంపి చంద్ర ఆర్య తాజాగా ట్రూడో నిర్ణయంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన చర్య ఎంతో మంది గౌరవనీ యులైన కెనడా వాసుల ఉన్నతత్వాన్ని దెబ్బ తీసిందన్నారు. గత వారం హౌస్ కామన్స్ నిజ్జ ర్‌కు నివాళులర్పిస్తూ కొన్ని నిమిషాల మౌనం పాటించడం ఏ మాత్రం సరికాదని చంద్ర అభి ప్రాయపడ్డారు. అతడికి వేర్పాటు వాదులతో సం బంధాలున్నాయని కెనడా ఆందోళన చెందినట్లు గతవారం ఒక పత్రిక ఇన్వెస్టిగేషన్ కథనంలో పేర్కొన్న విషయాన్ని ఉటంకించారు. ఆయన సదరు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లా డుతూ జీవిత కాలం కెనడాకు సేవచేసిన అతి కొద్దిమంది గొప్పవారికి ఇచ్చే అరుదైన గౌరవం అది. నిజ్జర్ ఆ కోవకు చెందిన వ్యక్తికాదు. విదేశీ ప్రభుత్వం హత్య చేసిందంటూ చెబుతున్న నమ్మ దగిన ఆరోపణలుతో మాత్రమే అతడిని గౌరవ నీయులైన కెనడా వాసుల సరసన చేర్చడం తప్పు అని పేర్కొన్నారు. ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురై ఏడాదైన సందర్భంగా కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ప్రభుత్వం గత వారం ప్రత్యేకంగా నివాళులర్పిం చింది. ఏకంగా దేశ పార్లమెంటులోని దిగువ సభలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించగా ఎంపిలందరూ నిల బడి మౌనం పాటించారు. సభలో ఉన్న వివిధ పార్టీల సభ్యులందరూ చర్చించి ఏకాభిప్రా యానికి వచ్చినందున నిజ్జర్ జ్ఞాపకార్థం మౌనం పాటించామని హౌస్ ఆఫ్ కామన్స్ స్పీకర్ నాడు తెలిపారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ట్రూడో సర్కార్‌పై విమర్శలు వచ్చాయి. భారత్ అధికారికంగా నిరసనను కెనడా ప్రభుత్వానికి తెలిపింది. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలం బియాలోని సర్రే ప్రాంంలో ఓ గురుద్వారా వెలు పల నిజ్జర్ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.

# 61కి పెరిగిన కళ్లకురిచ్చి కల్తీసారా మృతులు



చెన్నై, జూన్ 25: కళ్లకురిచ్చి కల్తీసారా ఘటనలో సోమవారం వరకూ మృతిచెందినవారి సంఖ్య 61కిచేరింది. 12 మంది బాధితులు పూర్తిగా కం టిచూపును కోల్పోయారు. సారాతాగి అస్వస్థతకు లోనైనవారిలో 155 మందికి ఆసుపత్రిలో ఇంకా చికిత్స అందిస్తున్నారు. ఈ విషాదకరఘటనకు కారకులైనవారిని సిబిసిఐడి వరుసగా అరెస్టులు చేసి కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణ యించింది. 18వ తేదీ కళ్లకురిచ్చిలో మెథనాల్ కలిసిన కల్తీసారాను సుమారు 200 మం దికిపైగా సేవించారు. వీరిలో ఇప్పటివరకూ 61 మంది చనిపోయారు. కల్తీసారా బాధితులను కళ్లకురిచ్చితోపాటు విల్లుపురం, సేలం, పుదుచ్చేరి జిప్మర్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధితుల్లో వరుసవెంట మరణాలు సంభవిస్తున్నాయి. మొత్తం రెండురోజుల క్రితం వరకూ 55 మందిమృతిచెందగా తాజాగా ఆ మృతుల సంఖ్య 61కి పెరిగింది. కళ్లకురిచ్చ ప్రభుత్వ ఆసుపత్రిలో 109 మంది, సేలం ప్రభుత్వ కళాశాలలో 30, పుదుచ్చేరిజిప్మర్ ఆసుపత్రిలో 12 మంది విల్లుపురం ప్రభుత్వ వైద్యకళాశాలల ఆసుపత్రిలో నలుగురు మొత్తం 155 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో 16 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈకల్తీసారా బాధితుల్లో 12 మందికి పూర్తిగా కంటిచూపు పోయింది. మిగిలిన వారి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు కృషి చేస్తున్నారు. మరోవైపు కల్తీసారా తయారీకి సహ కరించిన వారితోపాటు కల్తీసారా విక్రయించిన వారు సరఫరా చేసినవారు ఈసారా తయారీకి ముడిసరుకు సరఫరా చేసినవారు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేసారు. ముందు రోజు కూడా అయ్యాస్వామి, దేవేంద్రన్ అనే ఇద్దరిని అరెస్టు చేసారు. దీనితో ఈకేసులో అరెస్టు చేసిన వారి సంఖ్య 14కు పెరిగింది. మవరోవైపు ఈకేసు విచారిస్తున్న సిబిసిఐడి అరెస్టు అయిన వారందరినీ కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణయించింది.



# ఎంపిగా ప్రమాణం చేసిన ఇందిర హంతకుడి కుమారుడు సరబ్‌జీత్ ఖల్సా

న్యూఢిల్లీ, జూన్ 25: దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీని హత్య చేసిన బాడీగార్డుల్లో ఒకరైన బీంట్‌సింగ్ కుమారుడు సరబ్‌జీత్‌సింగ్ ఖల్సా మంగళవారం లోక్‌సభలో ఎంపిగా ప్రమాణస్వీ కారం చేశారు. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి ఖల్సా స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. మంగళవారం ఆయన లోక్‌సభలో పంజాబీ భాషలోనే ఎంపిగా ప్రమా ణం చేశారు. ప్రమాణస్వీకారం ముగిసిన తర్వా త 'వహే గురూజీ కా ఖల్సా, వహే గురూ జీకీ ఫతేహ్' అని సరబ్‌జీత్ వ్యాఖ్యానించారు.

# పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్!



న్యూఢిల్లీ,జూన్ 25: దేశంలో మొట్ట మొదటి సారిగా వందే స్లీపర్ రైలు త్వరలో పట్టాలెక్క నుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లు ఛైర్‌కార్ సర్వీసులను మాత్రమే అందిస్తున్నాయి. అంటే ఆగస్టు15నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ దీనిని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. ఇటీవల కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్లీపర్ రైలు పనులను పర్యవేక్షించడానికి బెం గళూరు వెళ్లారు. వందే భారత్ రైలు తయారీ చివరిదశలో ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ రైలు ఢిల్లీ, ముంబయి రైల్వే మార్గంలో నడుస్తుందని, రద్దీగా ఉండే ఈ మార్గంలో స్లీపర్ రైలును అం దుబాటులోకి తీసుకువస్తే ప్రయాణికులకు ఉప యోగకరంగా ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. స్లీపర్ ట్రైన్ ఢిల్లీ నుంచి భోపాల్, సూరత్ మీదుగా ముంబయి చేరుకుంటుందని తెలిపారు. త్వరలో పట్టాలెక్కనున్న ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయిని అందులో 10థర్డ్ ఎసికి, 4సెకండ్ ఏసికి, ఒక బోగీ ఫస్ట్ ఏసికి కేటాయించారని అధికారిక వర్గాలు పేర్కొ న్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్ తోపాటు లగేజీ కోసం రెండు బోగీలు అందు బాటులో ఉంటాయి. గంటలకు 130 కి.మీ వేగంతో నడిచే ఈ రైలు వేగాన్ని కొద్ది రోజుల అనంతరం క్రమంగా గంటకు 160-220 కి.మీ.లకు పెంచనున్నారు.



# కబాబ్స్‌లో కృత్రిమ రంగుల వినియోగంపై నిషేధం!

బెంగళూరు, జూన్ 25: ఎంతో మంది ఇష్టంగా తినే స్ట్రీట్ ఫుడ్ కబాబ్‌లో ఉపయోగించే కృత్రిమ రంగులను కర్ణాటక ప్రభుత్వం నిషేధించింది. వెజ్ - నాన్‌వెజ్ కబాబ్స్‌లో కృత్రిమ రంగులు కలపడం వల్ల ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొంది.రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముడవుతున్న కబాబ్‌లో కృత్రిమ రంగు ఉప యోగిస్తున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని ఇటీవల మీడియా కథనాలు వెలువడడంతో ఫుడ్ సెఫ్టీ అండ్ క్వాలిటీ డిపార్టమెంట్ రంగంలో దిగింది. రాష్ట్రం వ్యాప్తంగా విక్రయించే కబాబ్‌ల నమూ నాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించింది. ఇవి నాసిరకంగా ఉన్నాయని గుర్తించిన అధి కారులు కృత్రిమ రంగులపై నిషేధం విధించారు. ఆహార భద్రత, ప్రమానణాల చట్టం 2006 ప్రకారం కృత్రిమ రంగులపై నిషేధం విధించామని, దీనిని అతిక్రమిస్తే జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని అధికారులు వెల్లడించారు. గతంలో రాష్ట్రంలో అమ్ముడవుతున్న కాటన్ క్యాండీ (పీచుమిఠాయి) లో కలిపే రంగుల్లో పేపర్ ప్రింటింగ్ ఎక్కువగా వినియోగించే రోడమైన్ -బి కెమికల్‌ను కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇది ఎక్కువ మొత్తంలో శరీరంలోకి వెళ్తే,కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపుతుందని, అల్సర్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదముందని ఆరోగ్య నిపుణులు వెల్లడిం చారు. దీంతో మార్చిలోనే పీచుమిఠాయిపై రాష్ట్ర వ్యాప్తంగా నిషేధం విధించారు.

# రామమందిరం పైకప్పునుంచి వర్షపునీరు లీక్

## టెంపుల్ కమిటీ దృష్టికి తెచ్చిన ప్రధాన పూజారి



అయోధ్య, జూన్ 25: ప్రపంచ ప్రఖ్యాతి పొందిన అయోధ్య రామమందిరంలో లీకేజిలు ఇపుడు మందిర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మందిరం పైకప్పునుంచి ప్రధానమందిరం లోపలికి యధేచ్ఛగా వర్షపునీరు ధారలా లీక్ అవుతున్నట్లు మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ వెల్లడించారు. నిర్మాణంలో కొంత నిర్లక్ష్యం చూపించినట్లుగా ఉందని, అలాగే మందిరం ఆవరణనుంచి బయటికిపోయేందుకు ఎలాంటిడ్రైనేజి వ్యవస్థ కూడా లేదని ఆయన వెల్లడించారు. గడచిన వారంలో కురిసిన అర్ధరాత్రి వర్షంతో మొత్తం ప్రధాన మందిరంలోకి వర్షపునీరు ఏకధాటిగా లీక్ అవుతూ ఉన్నదని ఆయన అన్నారు. దేవాలయ కమిటీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా వెంటనే మందిరప్రాం గణంలోకి వెళ్లి పైకప్పును వెంటనే మరమ్మతులు చేయాలని, లీకులు అరికట్టాలని ఆదేశాలు జారీచేసారు. మిశ్రా మాట్లాడుతూ దేవాలయం మొదటి అంతస్తు నిర్మాణం జులై చివరికి పూర్తి అవుతుందని, మొత్తం మందిర నిర్మాణం డిసెం బరునాటికి పూర్తిచేస్తామన్నారు. లీకులను తక్ష ణమే అరికట్టే చర్యలుచేపట్టామన్నారు. ఆలయ ప్రధానపూజారి సత్యేంద్రాస్ మాట్లాడుతూ భారీ వర్షం వస్తే ప్రధాన మందిరంలోకి వర్షపునీరు యధేచ్ఛగా లీక్ అవుతోందని, ప్రధాన పూజారి కూర్చున్న చోటే నేరుగా ఈ నీరుపడు తోందని చెప్పారు. అంతేకాకుండా విఐపి దర్శనాలకోసం వచ్చే వారి ప్రాంతంలోనూ లీకులు పెరిగా యన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన ఇంజనీర్లు రామ్‌మందిరాన్ని నిర్మిస్తున్నారని, జనవరి22వ తేదీ మందిరం ప్రారంభోత్సవం జరిగిందని, వర్షం వస్తే పైకప్పు లీక్ అవుతుందని వారికి తెలియదా అని ప్రశ్నించారు. అయితే గత శనివారం కురిసిన వర్షాలకు రామ్‌పథ్‌రోడ్డులోని ఇళ్లలోకిసైతం వర్షపునీరు వచ్చిచేరింది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రోడ్లపక్కన డ్రైన్లు లేకపోవడంతో ఆనీరంతా ఇళ్లలోకి చేరింది. జాల్వాన్‌పురానుంచి హను మాన్‌గర్హి భక్తిపథ్, టేఢీ బజార్‌నుంచి లోపలి రోడ్లలో కూడా వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆరోపిం చారు. అయోధ్య మేయర్ గిరిష్ పాటి త్రిపాఠి మాట్లాడుతూ ఉదయంనుంచి కూడా మేం మరమ్మతులకు ఆదేశించామని, అనేక బృందాలు మున్సిపాలిటీ నుంచి వర్షపునీటిని తొలగించే పనిలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ మందిర నిర్మాణంలో కూడా బిజెపి అవినీతి తెలుస్తోందని విమర్శించారు. శవపేటిక అయినా, దేవుడి మం దిరం అయినా సరే బిజెపి అవినీతికి అవకా శాలుగా మారిపోతున్నాయని ఎద్దేవా చేసారు. మందిర ప్రధాన పూజారే పైకప్పునుంచి వర్షపు నీరు లీక్ అవుతున్నదని చెప్పారని, కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించినమందిరం వర్షాకాలంలో పైకప్పునుంచి నీరురాకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులకు లేదా అని ఆయన ప్రశ్నించారు.

రామ్‌పథ్ రోడ్డు మార్గంలో మొత్తం రోడ్లనిర్మాణాన్ని 624 కోట్లతో చేపట్టిం దని, అయోధ్యను అవినీతి హబ్‌గా బిజెపి మార్చివేసిం దని ఆయన దుయ్యబట్టారు. ఇళ్లస్థలాలు స్వాధీనంచేసుకున్న ప్రభుత్వం నివాసితులకు సరైన పరిహారం కూడా ఇవ్వలేదని అజయ్‌రాయ్ ఆరోపించారు.

# రేషన్ ఇవ్వడంలేదని చెప్పులదండతో గ్రామంలో ఊరేగింపు

దుంకా(జార్ఖండ్), జూన్ 25: ప్రతినెలా ఇచ్చే రేష న్‌ను ఇవ్వడంలేదన్న ఆరోపణలపై ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ డీలర్‌కు మెడలో చెప్పుల దండవేసి గ్రామంలో ఊరేగించిన సం ఘటన పోలీసుల దృష్టికి వెళ్లింది. సబ్సిడీ రేషన్ లబ్దిదారులు గడచిన నాలుగునెలలుగా ఆమె తమకు రేషన్ పంపిణీచేయడంలేదని వాదిం చారు. గోపోకందర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్‌గ్రామంలో ఈ సంఘటన జరిగిందని పోలీస్ స్టేషన్‌ఇన్‌ఛార్జి రంజీత్ మండల్ చెప్పా రు. అలాగే గ్రామస్తులు గోవింద్‌పూర్ సాహెబ్ గంజ్ రాష్ట్ర హైవేను ఒక గంటపాటు స్తంభింప చేసి తమ నిరసనను తెలిపారన్నారు. మంగళ వారంనుంచి రేషన్ ప్రారంభిస్తారన్న హామీ లభించడంతో గ్రామస్తులు శాంతించి తమ నిరసనను నిలిపివేసారని ఎస్ఐ తెలిపారు. స్థాని క బిడిఒ గౌతమ్ మోడీ మాట్లాడుతూ ప్రాథమిక విచారణలో డీలర్ 60శాతం ఆహారోత్పత్తులను మేలో పంపిణీచేసారని, ఏడుశాతం జూన్‌లో పంపిణీచేసినట్లు తేలిందన్నారు. జిల్లా సరఫరా అధికారి విశాల్‌కుమార్ మాట్లాడుతూ సకాలంలో మంగళవారం మొత్తం రేషన్‌పంపిణీ పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని బిడిఒను ఆదే శించినట్లు డిఎస్ఒ తెలిపారు.



# ప్రమాణ స్వీకారానికి ఒంటెపై పార్లమెంటుకు.. అడ్డుకున్న సిబ్బంది

న్యూఢిల్లీ, జూన్ 25: ప్రమాణస్వీకార సమయంలో తమ ప్రాంత సంప్రదాయాలు, భాషకు పెద్దపీట వేసేందుకు చాలామంది నాయకులు ప్రయత్ని స్తుంటారు. రాజస్థాన్‌కు చెందిన భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు, ఎంపి రాజ్‌కుమార్ రోత్ ప్రమా ణస్వీకారానికి ఒంటెపై పార్లమెంట్‌కు వచ్చారు. అయితే, పార్లమెంట్ పరిసరాల్లోకి రాగానే ఆయ నను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకు న్నారు. ఒంటెను ఇంతకంటే ముందుకు అను మతించడం కుదరదనిచెప్పారు. సిబ్బంది తీరుపై ఎంపి అసహనం వ్యక్తం చేశారు. గతంలో మూ డుసార్లు ప్రధానిగా చేసిన వాజ్‌పేయీ ఎద్దుల బండిలో పార్లమెంట్‌కు వస్తే తప్పులేదు కానీ, నేను ఒంటెపై వస్తే తప్పేంటి? అని నిలదీశారు. దీనిపై పార్లమెంట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. కాంగ్రెస్ మద్దతులో బాన్స్‌వారా లోక్‌సభ స్థానం నుంచి ఈయన విజయం సాధించారు. సోమవారం ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారంతో ముగియ నుంది. బుధవారం స్పీకర్ పదవి కోసం ఎన్నిక నిర్వహించనున్నారు.



## ఐక్య సంస్థతో పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమాలు

### -నవజీవన్ నిరాశ్రిత పిల్లలకు 30 వేలు విలువ చేసే సామగ్రి పంపిణీ

అరకులోయ, జూన్ 25, ప్రభాతవార్త:



1999-2000 సంవత్సరంలో అరకులోయలో పదవ తరగతి విధ్యనభ్యసించిన పూర్వ విధ్యార్థులు తన చదివిన గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయా లన్న లక్ష్యంతో ఐక్య సంస్థ ను నెలకొల్పి దాని ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. గతంలో అర కులోయలో జరిగిన నాటి పూర్వ విధ్యా ర్థుల సమ్మేళనంలో ఈ మేరకు నాటి విధ్యార్థులు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో బాగంగా పూర్వ విధ్యా ర్థులు కాపుగంటి సుమన్, కల్లూరి లక్ష్మి నారాయణ, అల్లిన సతీష్ కుమార్, కాపుగంటి కిశోర్, తవ్వ సతీష్ గుప్తా, బండి శ్రీనివాస్ గుప్తా, బుజ్జి బంగారు రాజు లు మండలంలోని యండపల్లివలస గ్రామంలో ఉన్న నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంకు చేరుకుని అక్కడి విధ్యార్థులకు 30 వేల రూపా యిల విలువ చేసే పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ప్లేయింగ్ కిట్స్‌తో పాటు నిత్యావసర సరుకులు అంద జేసారు. ఈ సందర్భంగా పూర్వ విధ్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న గ్రామంలో సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో ఐక్య సంస్థ ద్వారా ఈ కార్యమ్రంను చేపట్టినట్లు తెలిపారు. పిల్లలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై గిరిజనులకు అవగాహన కల్పించండి

### 20 మంది ఉద్యోగులకు ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం



అరకులోయ, జూన్ 25, ప్రభాతవార్త:

గిరిజనులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించాలని పాడేరు ఐటిడిఏ పిఒ వి అభిషేక్ స్పష్టం చేసారు. స్థానిక తపాలాశాఖ కార్యాలయం వద్ద మంగళవారం అరకు సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి ఉపేంద్ర అధ్యక్షతన సబ్ డివిజనల్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న పాడేరు ఐటిడిఏ పిఒ వి అభిషేక్ కార్యక్రమంలో బాగంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెదబయలు జిటిడబ్ల్యూ స్కూలు రికార్డు అసిస్టెంట్ కె శ్రీనువాసరావు కుటుంబానికి పది లక్షల రూపాయిల చెక్కును అందించారు. ఈ సందర్భంగా పిఒ అభిషేక్ మాట్లా డుతూ కేవలం 399 రూపాయిలకే పది లక్షలు భీమా అందించడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ అలాగే అన్ని డిపార్ట్‌మెంట్ ల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కాగా పోస్టల్ అధికారులకు, సిబ్బందికి గ్రామాల్లోని అందరితో మంచి అనుబంధం ఏర్పడుతుందన్నారు. ఇంటింటికి వచ్చి పోస్టల్ సేవలను అందిస్తారని పేర్కొన్నారు. పోస్టల్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న భీమా పథకాలు, హాస్టల్ బ్యాంకింగ్ కార్యక్రమాలను, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించారు. మారుమూల గ్రామాలకు పోస్టల్ శాఖ సేవలందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి, దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి సుకన్య సమృద్ధి యోజనపై అవగాహన కల్పించాలని స్పష్టం చేసారు. ఎంపిడిఓలు, తహసీల్దారులు సహకారం తీసుకుని గ్రామాల్లో పోస్టల్ శాఖ నిర్వహిస్తున్న పొదుపు పథకాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. గర్భవతులకు మాతృ వందన యోజన, భీమా పథకాలపై వివరించాలని తెలియజేసారు. 140 మంది పోస్టల్ సిబ్బంది లో 20 మందికి అవార్డులు రావడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో అందరూ సమానమేనని అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పోస్టల్ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే విదంగా పివిటిజి లకు హాస్టల్ బ్యాంకింగ్ కార్యకలాపాలపై చైత న్యవంతం చేయాలని పేర్కొన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు విధ్యార్థులకు పోస్టల్ శాఖలో ఉద్యోగాలు ఎలా పొందాలో తెలియజేయాలన్నారు. అనంతరం పోస్టల్ భీమా లబ్ధిదారులకు భీమా పాలసీ పరిహారం చెక్కులను పంపిణీ చేసారు. పోస్టల్ ఉద్యోగులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. అదే విదంగా పోస్టల్ అదికారులు ఐటిడిఏ పిఒ అభిషేక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డివిజన్ పోస్టల్ సూపరెండెంట్ డిఎస్‌యు నాగేశ్వరావు, స్థానిక ఎంపిడిఓ వెంకటేష్, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఐపిపిబి సీనియర్ మేనేజర్ శ్రీదేవి, పిడిపిఓ కె శారదా, మెయిల్ ఓవర్ సీస్ ఎం శ్రీను, గోపాల్ పడాల్, మరియు నాలుగు మండలాల పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.44 వేల విలువ గల అక్రమ కలప పట్టివేత

కొయ్యూరు, జూన్25, ప్రభాతవార్త



తరలించడానికి సిద్ధంగా అక్రమంగా నిల్వఉంచిన రూ.44వేల విలువగల 48దుంగలను ఫారెస్టుఅధికారులు దాడిచేసి పట్టుకున్నారు. పెదవలస రేంజర్ శివరంజని నేతృత్వంలో కొయ్యూరు ఎఫ్ఎస్ఓ నూకరాజు, ఎఫ్‌బిఓ భూషణం తదితర సిబ్బంది కలిసి మండలంలోని చీడిపాలెం సరిహద్దులో ఒకరహస్య ప్రదేశంలో దాచిఉంచిన ఈ కలపను సమా చారం మేరకు దాడిచేసి స్వాధీనం చేసుకున్న ఈ కలపను కాకరపాడు డిపోకు తరలించారు. వీటిలో గన్నర35, వేగిస9, తడ3, గుమ్మడి1 గుర్తించినట్టు, వీటివిలువ రూ.44వేలు ఉంటుందని అంచనా వేసారు.

## 27న 'టిడిపి' ముఖ్యకార్యకర్తల సమావేశం



### -మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోటదొరబాబు

కొయ్యూరు, జూన్25, ప్రభాతవార్త

ఈనెల27న గురువారం మధ్యాహ్నం 2గంటలకు మండలకేంద్రంలోని శింగవరం జెడ్పీగెస్టుహౌస్‌లో మండల తెలుగుదేశంపార్టీ ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు మండలపార్టీ ప్రధానకార్యదర్శి, క్లస్టర్‌ఇన్‌ఛార్జ్ తోటదొరబాబు మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశానికి మండల లంలోని టిడిపినేతలు, కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరుకావాలని తోటదొరబాబు కోరారు.

## ఉచిత ఇంజనీరింగ్ విద్యకు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని ఎంపిక

రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర యం పిసి గ్రూపులో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినటువంటి రేఖ కాంక్షిని నాలుగేళ్ళపాటు వసతులతో బాటు ఉచిత ఇంజనీ రింగ్ విద్యను అందించేందుకు విజిటి (ఏపి)కు ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ ఆర్.శిరీషతో బాటుఅధ్యాపక సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు. విశ్వవిద్యాలయం అవా రావతి నుండి వచ్చిన సమాచారాన్ని విద్యార్ధిని తల్లిదండ్రులకు సమాచా రాన్ని ప్రిన్సిపాల్ పంపించారు. ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని తల్లి దండ్రులకు ప్రిన్సిపాల్ సూచించారు. విద్యార్థిని తండ్రి గాడి నాగేశ్వరరావు ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో శిరీష, అధ్యాపక సిబ్బంది డి.సుబ్బారావు, కె.గోపాలకృష్ణ, ఎ.అప్పన్నబాబు, ఎన్.చక్రధరుడు పాల్గొన్నారు.

## వెలగలపాలెంలో 52 మందికి వైద్యసేవలు: డా.యామినిప్రియ



రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త

మంగళవారం వెలగలపాలెం రెండు గ్రామాల్లో నిర్వహించిన 104 వైద్యసేవల్లో 52 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను ఇవ్వడం జరిగిందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామినిప్రియ తెలిపారు. వైద్యాధికారిణి పర్యవేక్షణలో ఎఎన్ఎమ్ కె.శేషారత్నం 52 మందికి వైద్యపరీక్షలను చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏ రమణ, ఎఎన్ఎమ్ శేషారత్నం, హెల్త్అసిస్టెంట్ సింగిరెడ్డి పద్దరాజు, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకృష్ణారావు, ఆశవర్కర్లు మరకం లక్ష్మి, సీతాదేవి పాల్గొని వైద్యసేవలను అందించారు. బుధవారం వి.వణకరాయి గ్రామంలో వైద్యశిబిరం జరుగుతుందని డిఇఒ శ్రీనివాస్ తెలిపారు.

## గురుకుల కళాశాలలో 169 మంది గిరిజన విద్యార్థినులకు రక్తపరీక్షలు : డా.సుష్మ

రాజవొమ్మంగి, జూన్ 25, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఏపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో మంగళవారం 169 మంది గిరి జన విద్యార్థినులకు రక్తపరీక్షలను చేయడం జరిగిం దనిరాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ తెలిపారు. మలేరియా రాపిడ్ పరీక్షలు, హెమోగ్లోబిన్ నిర్ధారణ పరీక్షలను చేసామని వైద్యాధికారిణి వెల్లడించారు. కళాశాల పరిసరాలు, డ్రైన్స్, వంటశాల, భోజనశాల వినియోగించే గదులను పరిశీలించారు. హెచ్‌బి తక్కువగా ఉన్న విద్యార్థినులకు ప్రత్యేక మెనూ అందించేలా చూడాలని ప్రిన్సిపాల్ సరోజినికి డా.సుష్మ సూచించారు. ఈకార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ వర్లా సోమరాజురెడ్డి, హెచ్.వి.లక్ష్మమ్మ, ల్యాబ్‌టెక్నీషియన్ తమ్మారావు, హెల్త్అసిస్టెంట్లు చింతల నానిబాబు, సాగిన లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను హరించిన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ

ఆనందపురం, జూన్ 25, ప్రభాతవార్త



అప్పటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ స్వార్ధంతో విధించిన ఎమె ర్జెన్సీ వలన దేశ ప్రజాలు హక్కులు హరించబడ్డాయిని పలువురు బిజెపీ నాయకులు అన్నారు. మండలంలోని వెల్లంకిలో మంగళ`వారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా నాయులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్వార్ధపూరిత ఆలో చనలు వలన ప్రజలు హక్కులను కాలరాయడంతో పాటు పత్రికా స్వతం త్ర్యాన్ని హరించడంతో ప్రజలు చాలా ఇబ్బం దులు పడ్డారని దీనివలన ప్రజలకు తిండి కూడా దొరకని పరిస్దితి నెలకొని ఎన్నొ కుటుంబాలు చితికిపోయారని చెప్పా రు. దీంతో అనంతరం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిప్పుకొట్టారని గుర్తు చేశారు. దేశంలో మరలా అలాంటి పరిస్దితులు తలెత్తకుండా పెద్దలు రాజ్యాంగాన్ని పలుమార్లు సవరించి కాపాడారని చెప్పారు. దేశసమగ్రతకు బంగం కలిగించే ఎలాంటి సంఘటనైనా నాయకులు కార్యకర్తలు ఎదుర్కొని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పివివిప్రసాద్‌రావు పట్నాయక్, ఉప్పాడ అప్పారావు, మీసాల రామునాయుడు, శ్రీను పోతిన జాన్‌సంతోష్ ఇంటి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .. అప్పన్న కల్యాణం



సింహాచలం జూన్ 25 ప్రభాతవార్త –

శ్రీవరహాలక్ష్మీనృసింహస్వామివారి నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామి ని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రగమశాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ ,నూతనయజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం ,మాంగళ్య ధారణ, లతంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం.మంగళశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వాచనం, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## వీనులవిందుగా గరుడసేవ

సింహాచలం జూన్ 25 ప్రభాతవార్త :



సింహాగిరిపై కొలువుతీరివున్న వరహాలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గరుడసేవ ఉత్సవంను భక్తులు వైభవంగా జరిపించారు. స్వామికి సుప్రభాత సేవ, అభిషేకం, ఆరాధనలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పింగారు. గోవిందరాజు సన్నిధిలోని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. గరుడాళ్వార్ మండపంలోని వేదికపై దేవతామూర్తులను అధిష్టింపజేశారు. సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేన పుణ్యహావచనం పూజలు చేవారు. వేద మంత్రాలతో స్వామి నిత్యకల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. తర్వాత గరుడ వాహనంపై స్వామి ఉత్సవమూర్తిని అధిష్టింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## గత ప్రభుత్వం నిర్వాకంతో ఉపాధ్యాయుల కొరత

### - మండలంలో 12 పాఠశాలలో - ఉపాధ్యాయులు లేని వైనం

కూనవరం, జూన్ 25, ప్రభాతవార్త :



గత ప్రభుత్వం 5 సంవత్సరాల పాలన నిర్వాకం వలన ఉపాధ్యాయుల నియమాకం చేపట్టక పోవడంతో అల్లూరి జిల్లా కూనవరం మండలంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, కొన్ని పాఠశాలలకు ఉపాధ్యాయులే లేరని తెలుగుదేశం అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి యడవల్లి భాస్కర్, ఎంపిపి మాజీ అధ్యక్షులు పొడియం అప్పారావులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలో 71 మంది ఉండాల్సిన ఉపాధ్యాయులు కేవలం 44 మంది మాత్రమే ఉన్నారని అన్నారు. ఇక 12 పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేరని అన్నారు. మిగిలిన పాఠశాలలో ఒక్కొక్క ఉపాధ్యాయుడితో కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ 5 సంవత్సరాల పాలనలో ఉపాధ్యాయులు నియమాకం చేపట్టక పోవడం వలన ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి 16 వేల టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ తొలి సంతకం పెట్టినట్లు గుర్తు చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటూ కాలయాపన కాకుండా విద్యా వాలంటీర్లను నియమించాలని అన్నారు. అలాగే మండలంలో అనేక పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వర్షం వస్తే విద్యార్థులు కూర్చొవడానికి కూడా వీలు కాని పరిస్థితులు ఉన్నాయని అంటూ పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయించాలని అధికారులను కోరారు.

## మొట్టడం రాజుబాబుకు పితృవియోగం..!

### ఓదార్చిన వైసిపి జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

గూడెంకొత్తవీధి, జూన్25, ప్రభాతవార్త



భారత్‌ఆదివాసీపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడంరాజుబాబుకు పితృవియోగం జరిగింది, మొట్టడంరాజుబాబు తండ్రి మొట్టడం లక్ష్మణరావు ఈనెల24న సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే, ఈ విషయం తెలుసుకున్న వైసిపి అల్లూరి జిల్లాఅధ్యక్షురాలు, మాజీఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు ప్రస్తుతఎమ్మెల్యే మత్యరాసప విశ్వేశ్వరరాజు మంగళవారం మండలంలోని దేవరాపల్లి గ్రామానికి విచ్చేసి మొట్టడం లక్ష్మణరావు పార్థివదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. పితృ వియోగం పొందిన మొట్టడం రాజుబాబును ఓదార్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి వెంట ఎంపిపి బోయినకుమారి, మండలపార్టీ అధ్యక్షులు బొబ్బిలిలక్ష్మణ్, వైస్‌ఎంపిపి ఆనంద్, వైసిపిసీనియర్‌నేతలు మత్యరాజు. అలాగే ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు వెంట చింతపల్లి జెడ్పీటిసి పోతురాజుబాలయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుందెరి రామకృష్ణ, మాజీజెడ్పీటిసి మచ్చలమత్యరాజు, జిల్లాకార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, దామనాపల్లి ఎంపిటిసి కొర్రాభీమరాజు, లక్కవరపుపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్, ఎంపిటిసి మొట్టడం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'మత్తు'దరిచేరకుంటే యువతకు 'బంగారుభవిష్యత్తు'

### గూడెంకొత్తవీధి ఏకలవ్యపాఠశాల 'డ్రగ్‌రహితసమాజం'లో ఎక్సైజ్ సిఐ వై.రాజు

గూడెంకొత్తవీధి, జూన్24, ప్రభాతవార్త



యువత మత్తుపదార్థాలకు దూరమైతేనే, వారికి బంగారు భవిష్యత్ చేరువవుతుందని, దీనిని గుర్తించి యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లకుం డా, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఎక్సైజ్‌శాఖ ఇన్‌స్పెక్టర్ వై.రాజు హితబోధ చేసారు. మంగళవారం మండలకేంద్రంలోని ఏకలవ్య పాఠశాలలో జికె వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వ స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో ఏర్పాటుచేసిన డ్రగ్‌రహిత సమాజం కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ- విద్యార్థి దశనుండే ప్రతీఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ డ్రగ్‌రహిత సమాజానికి కృషిచేయాలన్నారు. గ్రామాల్లో వ్యక్తులెవరైనా గంజాయి, సారాయి తదితర మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందనీ, అలాగే గంజాయి, సారాయి రవాణాచేసే వ్యాపారుల మాయమత్తులో పడి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోకూడదన్నారు. అంతేగాక అటు వంటి మత్తుబాటలో ఉన్నవారిని చైతన్య పర్చి, మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా కృషిచేయాల్సిన అవసరం విద్యార్థులు, యువతపై ఎంతైనా ఉందన్నారు. గంజాయి వంటి మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలను, అలాగే వాటిని రవాణాచేయడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు విధించే శిక్షలను హెడ్ కానిస్టేబుల్స్ గణేశ్వరరావు, ఎం. సత్యనారాయణ విద్యార్థులకు వివరించారు. కాగా విద్యార్థులను మంచి సమాజంవైపు నడిపించే ఇటువంటి చైతన్యవంతమైన కార్యక్రమం ఏకల వ్యపాఠశాలలో నిర్వహించడంపట్ల పాఠశాల యాజమాన్యం ఎక్సైజ్‌శాఖవారికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఏకలవ్యపాఠశాల ప్రిన్సిపాల్ రమణారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంధన్ మ్యూచువల్ ఫండ్ 'శర్మజీకె పాపా' క్యాంపెయిన్

జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త

బంధన్ మ్యూచువల్ ఫండ్ ఫాదర్స్‌డేను పురస్కరించుకుని 'శర్మజీకె పాపా' క్యాంపెయిన్ ప్రారంభించింది. ఈ సందర్భంగా బంధన్ ఎఎంసి సిఇఒ విశాల్ కపూర్ మాట్లాడుతూ ఈ ఫాదర్స్ డే నాడు బంధన్ మ్యూచువల్ ఫండ్ తండ్రి, పిల్లల సంబంధాన్ని సమకాలీనంగా తీసుకుని ఒక సంతోషకరమైన వీడియోను షేర్ చేశామన్నారు. నేటి తరం పిల్లలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో తండ్రులను సన్నద్ధం చేయడంలో ముందుంటారన్నారు.పిల్లలు తమ తండ్రులను వివిధ అంశాలలో తెలివిగా ఉండేలా శక్తివంతం చేస్తున్నారన్నారు.

## ఘనంగా ముగిసిన నక్కలపుట్టు మోదకొండమ్మ వారి ఉత్సవాలు

### అనుపోత్సవానికి అధిక సంఖ్యలో హాజరైన భక్తజనం

పాడేరు,జూన్25,ప్రభాతవార్త:



పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి.నక్కల పుట్టు జంక్షన్ సతకం పట్టులో ప్రతిష్టించిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి,పాదాలు,ఘటాలకు ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని తలపై పెట్టుకుని బయటు తీసి డప్పు వాయిద్యాలతో మందు గుండు సామాగ్రి కాల్చుతూ నేలవేషాలతో ఊరేగింపును నిర్వహించారు.సతకంపట్టు నుంచి కిండంగి నుంచి నుంచి సేరిబయలు, నక్కల పుట్టు,మామిడితోట వరకూ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ఘటాలను,పాదాలను ఊరేగింపు నిర్వహించారు.అనంతనం నక్కలపుట్టు వద్ద ఉన్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ఘటాలను, పాదాలను ఉంచి మూడు రోజుల అమ్మవారి ఉత్సవాలను ముగించారు. అమ్మవారి అనుపోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,బొర్రా విజయరాణి,స్థానిక సర్పంచ్ కూడ శ్రీలక్ష్మి,విశ్వనాథం, పాడేరు ఎంపిపి సొనారి రత్న కుమారి, ఎస్‌వివి రమణమూర్తి,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొత్తుల త్రినాధ్,ప్రతినిధులు ఆలయ ధర్మకర్త జనపరెడ్డి శ్రీనివాసరావు,కర్రిరమణ,వనగంటి అప్పలరాజు, మునగపాక నాగరాజు, కొత్తులఅప్పారావు, పాపారావు, భూపాల్, జగదీష్ వేలాది మంది భక్తులతో పాటు కిండంగి, సేరిబయలు, నక్కలపుట్టు,వంతాడపల్లి తదితర గ్రామాలను నుంచి అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం



జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త

జాతీయరహదారి శీలానగర్ శ్రీనివాస కళ్యాణ వేదిక కళ్యాణ మండపంలో శ్రీహరిసేవ వయవస్థాపక అద్యక్షుడు ఎన్.అప్పారావు నేతృత్వంలో అత్యంత వైభవంగా శ్రీభూనీలా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాన మహోతసవం అత్యంత వైభవంగా జరిగింది. మంగళధ్వని వేద మంత్రాలతో శ్రీవైఖానస ఆగమ సాంప్రదాయంలో శ్రీమాన్ పి.రంగనాథాచార్యులు బృందం శ్రీవేంకటశ్వరస్వామి కళ్యాణం ఘనంగా జరిపించారు.కళ్యాణవేదిక అధినేత శ్రీమాన్ టి.సుధాకర్‌రెడ్డి ,రామనిర్మల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ చేసిన వ్యాఖ్యానం ప్రత్యేకతను సంతరించుకుంది.భక్తి సంగీత సేవా సంస్థ శృతిలయ అధ్యక్షులు వి.ప్రభాకర్ బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు భక్తిభావాన్ని నింపాయి.ఈ కార్యక్రమం యావత్తు శ్రీహరిసేవ కమిటీ సభ్యుల ఆధ్వ్యంలో జరిగింది.ఈకార్య క్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, సిహెచ్‌వి సత్యనారాయణ,ఎమ్మెస్ మాధవ్,, కొణతాలరాజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో బిసిలకు అండగా ఉండాలి

జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త



ఇటీవల అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి నగరానికి విచ్చేసిన విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబుకు విశాఖ జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సంఘం అధ్యక్షుడు నరవపైడిరాజు మాట్లాడుతూ నాలుగోసారి ఎమ్మెల్యే గా గెలపొందిన గణబాబు పశ్చిమ నియోజకవర్గంలో శాశ్వతమైన పనులు చేపట్టినందుకు అభినందనలు తెలిపి భవిష్యత్‌లో బిసిలకు అండగా ఉండాలని కోరారు. నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు ఆరిపాక పెంటారావు, మల్లువలస శర్మ, నల్లబిల్లి సత్యనారాయణ,మల్లువలస వర్మ, కోడూరు గణపతిరావు, గులిమి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో జిసిసి మాజీచైర్మన్ 'ఎంవివి' భేటీ



### ఏజన్సీప్రాంత సమస్యల పరిష్కారానికై వినతి

కొయ్యూరు, జూన్25, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖామంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నారాలోకేష్‌తో జిసిసి మాజీచైర్మన్,టిడిపినేత ఎంవివిప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సంధర్భంగా నూతన మంత్రి నారాలోకేష్‌ను అభినందనలు తెలిపిన ఎంవివిప్రసాద్, అటుపై ఏజన్సీలోని పలుసమస్యలను ప్రస్తావనకు తెచ్చి పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. గిరిజనప్రాంతంలో నూరుశాతం ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలని, బెస్ట్‌అవాయిలబుల్ స్కూల్స్‌ను అలాగే జీవొనెం.3ని పునరుద్ధరించాలని, గిరిజన విద్యార్థులకై స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని, అర్ధాంతరంగా ఉన్న ఏకలవ్యపాఠశాలలను పూర్తిచేయడంతోపాటు, చింతపల్లిలో ఉన్న ఏకలవ్యపాఠశాలను కొయ్యూరు మండలానికి తరలించాలని కోరగా, దీనిపై మంత్రి నారాలోకేష్ సానుకూలంగా స్పందించినట్టు ఎంవివిప్రసాద్ ఒకప్రకటనలో తెలిపారు.

## టౌన్ ప్లానింగ్‌లో చక్రం తిప్పుతున్న ప్లానింగ్ సెక్రటరీలు

### వసూళ్లలో చైన్ మాన్లను మించిపోయారు -చోద్యం చూస్తున్న అధికారులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

వార్డులో ఏదైనా నిర్మాణం చేపట్టాలంటే నిర్మాణదారులు ముందుగా ప్లానింగ్ సెక్రటరీలను ప్రసన్నం చేసుకోవాల్సిందే. కొందరు ప్లానింగ్ సెక్రటరీలు అయితే నిర్మాణాల దగ్గర రాబందుల వాలిపోతున్నారు. రోడ్డు పక్కన ఇసుక, పిక్క కనిపించడం భయం. ఎవరి అనుమతి తీసుకొని నిర్మాణాలు చేపడుతున్నారని వారే జీవీఎంసీ కమిషనర్ లాగా బెదిరింపులకు పాల్పడుతూ రెచ్చిపోతున్నారు. కొందరు ప్లానింగ్ సెక్రటరీలు అయితే వారే సర్వేర్లు అవుతారమెత్తి చక్రం తిప్పుతున్నారు. వాస్తవానికి 60, 70 గజాల లోపు భవన నిర్మాణాలకి అనుమతులు అవసరం లేదు. సామాన్య నిరుపేదలు తాము నివాసం ఉంటున్న 30 గజాలు, 50 గజాల స్థలాలలో నిర్మాణాలు చేసుకుంటే గతంలో చైన్ మాన్లు ఉన్న పెద్దగా పట్టించుకునే వారు కాదు. ఎప్పుడైతే టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు వచ్చారో చివరికి సామాన్య పేద ప్రజలను సైతం పీక్కు తింటున్నారు. చివరికి చిన్న గుడిసె కట్టుకోవాలన్నా ప్లానింగ్ సెక్రటరీలకు చేతులు తడపాల్సిందే. చివరికి వారు ఎలా తయారయ్యారంటే తామే టౌన్ ప్లానింగ్ అధికారులమని, టీపీవో, ఏసిపి, సిపిల వద్దకు వెళ్లాల్సిన పనిలేదని, తామే అంత మేనేజ్ చేస్తామని కొందరు ప్లానింగ్ సెక్రటరీలు బరితెగించారంటే పరిస్థితి ఎలా తయారయిందో అర్థం చేసుకోవచ్చు. గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థలో భాగంగా ప్లానింగ్ సెక్రటరీలు రంగంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ సచివాలయం వ్యవస్థ తమ కొంప ముంచిందని వైసీపీ నేతలకు సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జ్ఞానోదయం కలిగింది. సచివాలయంలోనూ అధిక శాతం ఉద్యోగుల అవినీతి తారాస్థాయికి చేరుకోవడంతో పలు పార్టీలు సచివాలయం ఏర్పాటుపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సచివాలయం వ్యవస్థను నెమ్మదిగా తీసివేసి ఎప్పటిలాగే టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మాన్‌లను మరల నియమించే అవకాశం ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

## 'ఫ్రీ సేమ్‌డే డెలివరీ' పొదుపుతో ముందుకు వస్తుంది

జగదాంబ, జూన్ 25, ప్రభాతవార్త

'జాయ్ ఆఫ్ మోర్ సారాన్ని కనుగొనడానికి ప్రత్యక్ష స్వరూపం అమెజాన్ ప్రైమ్. ఒక మెంబర్షిప్‌తో సభ్యులు పలు రకాల లాభాలనుపొంద గలుగుతారు. వాటిలో పఠనం, గేమింగ్, మ్యూజిక్ మొదలుకుని షాపింగ్‌వరకు, షిప్పింగ్, వినోదం, ఇంకా ఎన్నో ఉన్నాయి.


**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాడుగుల, చోడవరం, కోటపాడు, స్టీల్‌ప్లాంట్, అక్కిరెడ్డిపాలెం, ఎంవిపి, వన్‌టౌన్, ఎన్ఎడి, పాయకరావుపేట, పెందుర్తి, అచ్యుతాపురం, కోటవురట్ల, ఎస్.రాయవరం, రావికమతం, రోలుగుంట, దేవరపల్లి,

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 01-07-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం : 9848306312

## పట్టుబడ్డ రేషన్ బియ్యం వేలం..

యలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త



సివిల్ సప్లై గోదాంలో మంగళవారం పలు కేసుల్లో పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని వేలంపాటకు నిర్ణయించారు. సివిల్ సప్లై అధికారులు 15 క్వింటాళ్ల బియ్యాన్ని వేలంపాటకు మంగళవారం పిలుపునివ్వగా ఈ వేలంపాటలో సుమారు 31 మంది పాల్గొన్నారు. అధికారులు కేజీ 35 రూపాయలు చొప్పున నిర్ణయించగా వేలంపాట దారులు ఎవరు ముందుకు రాకపోవడంతో వేలంపాటను వాయిదా వేశారు. పాల్గొన్న 31 మంది ఒకే మాట మీదకు రూ.18గా నిర్ణయించి పాట పెట్టాలంటూ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. కానీ అధికారులపై అధికారులు ఆదేశాలు మేరకే తాము ఈ వేలంపాట నిర్వహిస్తున్నామని తిరిగి అధికారుల నుంచి అనుమతి పొందాక పాటను పెడతామని తెలిపారు. దీంతో మంగళవారం వేలంపాటను వాయిదా వేశారు. ఇది ఎలా ఉండగా వేలంపాటకు వచ్చిన సుమారు 31 మంది ఒక్క మాట మీదగా ఉండి రూ.18గా నిర్ణయించాలంటూ అధికారులపై ఒత్తిడి తేవడం కొసమెరుపు. గతంలో రూ.22లకు వేలంపాట నిర్ణయించగా రూ.30.10 పైసలకు పాటను పాడారని మరి ఈ దఫా రూ.35లుగా నిర్ణయిస్తే మీకు పాడడానికి ఏమిటి అంటూ అధికారులను వేలంపాట దారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు స్థానిక డిప్యూటీ తహశీల్దార్ వేలంపాట దారులు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో వర్షం

డుంబ్రిగుడ రూరల్, జూన్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మంగళవారం వర్షం పడింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో ఆ ప్రాంతం గిరిజనులు తీవ్ర భయాందోళన చెంది పని నిమిత్తం వెళ్లిన రైతులు ఇంటి ముఖం పట్టారు. ఉరుములు మెరుపులతో పిడుగులు పడడానికి గమనించుకొని వెంట వెంటనే ఆ ఇళ్లల్లో చేరుకున్నారు. ఈ వర్షంతో డ్రైనేజీ కాలువలు నిండిపోయి గ్రామాల్లో నీరు చేరడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నూతనంగా డ్రైనేజీలు నిర్మాణం చేస్తే గ్రామంలో వర్షపు నీరు చేర కుండా సురక్షితంగా ఉంటుందని ఆ గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ అధి కారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఆ గ్రామ గిరిజనులు పలువురు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి నూతనంగా డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేసి వర్షపు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిఓ నెం.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టంకు విద్యాశాఖ మంత్రి లోకేష్ హామీ

పాడేరు,జూన్25,ప్రభాతవార్త



జిఓ నెం.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి చట్టం, డ్రాఫ్ట్ బిల్లును వినతిపత్రం అందజేసినట్టు ఆదివాసి జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎ.ఎస్.ఆర్ జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణిని, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితని కలిసి శతశాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టంను చేయించి జి.ఓ.3 ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరామన్నారు. రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జీ.ఓ.3 కోసం ఇచ్చిన హామీ మేరకు చట్టం చేసి ఆదివాసీలకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారనీ శేషాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎ.ఎస్.ఆర్ జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, పార్వతీపురం మన్యం జిల్లా జెఎసి చైర్మన్ కొండగొర్రె ధర్మారావు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సుబ్లరి గురుదొర, పోలవరం జెఎసి నాయకులు సోడెం ముక్కయ్య, తెల్లం రవి ప్రసాద్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాలి

### ట్రాఫిక్ ఎస్ఐ సి.హెచ్.చిరంజీవిరావు

భీమునిపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తగరపు వలసలో 1వ వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పల రాజు ఆధ్వర్యంలో భీమునిపట్నం ట్రాఫిక్ ఎస్ఐ సి.హెచ్. చిరంజీవిరావు పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలిపారు. రోడ్డుపై నడిచేటప్పుడు, లేదా వాహనాలపై ప్రయాణించేటప్పుడు ఎటువంటి నిబంధనలు పాటించాలో విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు నాటక రూపంలో తెలిపారు. హెల్మెట్ ఎలా ధరించాలో, జీబ్రా క్రాసింగ్ ఎలా దాటాలో అలాగే మైనర్ విద్యార్థులు ఎందుకు వాహనం నడపకూడదో తెలిపారు. స్పీడ్ బ్రేకర్లు ఎందుకుంటాయి వాటి ఆవశ్యకత గురించి వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఎలా పాటించాలో తెలిపారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు సమాజానికి తెలియజేయాలని ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు మాట్లాడుతూ ట్రాఫిక్ ఎస్ఐ చెప్పినట్లు ప్రతి ఒక్కరు నడుచుకోవాలని వాటిని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు ఘన సత్కారం

పాడేరు, జూన్25, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌ను గాజువాక టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు పూల బొకేను అందజేసి శాలువా కప్పి బొర్రా నాగరాజు, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భవిషత్ బాగుండాలంటే బాల్యం నుండే బడిని గుడిగా భావించాలి

వి.ఆర్.పురం, జూన్ 25, ప్రభాతవార్త



భవిషత్ బాగుండాలంటే బాల్యం నుండే చిన్నారులు బడిని గుడిగా భావించాలని, తద్వారా ఉన్నత చదువులను అధిరోహించవచ్చని రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని ఆకాంక్షించారు. మంగళవారం మండలంలోని అన్నవరం, ఉమ్మడి వరం మండల ప్రజా పరిషత్ పాఠశాలలలోని విద్యార్థులకు సర్పంచ్ సరోజిని చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు, బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా సరోజిని మాట్లాడారు. బడి ఈడు పిల్లలు ఎవరు బడి బయట లేకుండా చాడాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ కాకుండా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అటువంటి విద్యార్థులు ఉంటే ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు విలువ తెలిసే విధంగా చైతన్య పర్చాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ ఎం.కన్నా రావు, ప్రధానోపాధ్యాయులు పి.నాగమణి, మంగిరెడ్డి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, తరుణ్, సాయి కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల ట్రస్ట్ బోర్డులకు త్వరలో నోటిఫికేషన్

### పాత బోర్డులన్నీ రద్దయినట్టే -ఎండోమెంట్స్ ఏసీ కేవల్ సుధారాణి

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో ఎండోమెంట్స్ పరిధిలో ఉన్న పలు ఆలయాల ట్రస్ట్ బోర్డులు ఏర్పాటుకు త్వరలో నోటిఫికేషన్ వస్తుందని, గత పాలకమండళ్లన్నీ ఇప్పుడు రద్దయినట్టేనని, చాలా మంది స్వచ్ఛందంగానే తమ పదవులకు కూడా రాజీనామా చేశారని, దేవదాయ, ధర్మాదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కేవల్ సుధారాణి చెప్పారు. మంగళవారం నక్కపల్లిలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. తమ పరిధిలో జిల్లాలో 6ఏ ఆలయాలు 3 వుండగా, 6బీ ఆలయాలు 25 ఉన్నాయని చెప్పారు. తమ కమిషనర్ నుంచి ఆదేశాలు రాగానే ఆలయాల్లో ట్రస్ట్ బోర్డుల ఏర్పాటుకు నోటిఫికేషన్ త్వరలోనే జారీ చేస్తామని చెప్పారు. ఆలయాల్లో భక్తుల సంఖ్య గతంతో పోల్చుకుంటే బాగా పెరిగిందని, ముఖ్యంగా యువతలో భక్తిభావం పెరిగిందని మంచి పరిణామమని చెప్పారు. ఆలయాలకు వచ్చే భక్తులందరికీ కనీస సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె చెప్పారు. ఆమె వెంట ఎండోమెంట్స్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రాజు, పాయకరావుపేట పాండురంగ స్వామి దేవస్థానం ఈవో ఎస్.వెంకటాద్రి వున్నారు.

## కంటి వైద్యానికి విశేష స్పందన

డుంబ్రిగుడ రూరల్, జూన్ 25న ప్రభాతవార్త



మండలంలోని కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ అద్వంత నివారణ, డిబిసిఎస్ విశాఖపట్నం వారి సౌజన్యంతో శంకర ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న గిరిజనులందరూ కంటి వైద్య పరీక్షలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారిని విశాఖపట్నం నుంచి వచ్చిన వైద్య నిపుణుల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి వారిని కొంతమందికి విశాఖపట్నం తరలించారు. వైద్యాధికారి నజీబ్ మాట్లాడుతూ వైద్యుల ద్వారా కంటి చూపు కనిపించని వృద్ధులకు సస్త్ర చికిత్స నిమిత్తం విశాఖపట్నం తరలిస్తున్నట్లు వైద్యాధికారి నజీబ్ అన్నారు. వారిని ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు అందజేసి వారి గ్రామాల్లో పంపుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ జానకి, తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ డిఎస్సీలో ఆదివాసీ నూరుశాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### ఏజెన్సీ ప్రాంత పాఠశాలలో ఖాళీలను జనరల్ డిఎస్సీలో భర్తీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం

పాడేరు, జూన్ 25, ప్రభాతవార్త



జనరల్ డిఎస్సీలో ఆదివాసీలకు నూరుశాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.బాల్‌దేవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. పాడేరు గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్లతో జిల్లా కార్యదర్శి పి బాలదేవ్ జిల్లా అధ్యక్షులు ఎస్.ధర్మన్న పడాల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత పాఠశాలలో ఖాళీ టీచర్స్ పోస్టులను జనరల్ డిఎస్సీతో భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందాని, ఇందుల్లో ప్రభుత్వ మండల,జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో ఉన్న 16 వేల టీచర్స్ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. గిరిజన గురుకులంలో ఉన్న ఖాళీలు భర్తీకి విద్యశాఖకు అనుమతి ఇవ్వలేదని, గిరిజన గురుకులం సొసైటీ ద్వారా భర్తీ చేయనున్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డిఎస్సీలో కూడా ఇదే నియామక ప్రక్రియ ప్రారంభించిందని, దాన్ని ఆదివాసీలు వ్యతిరేకించారని గుర్తు చేశారు. నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం క్యాబినెట్ కూడ జగన్ ప్రభుత్వ వైఖరిని అమలు చేస్తే జగన్‌కు చంద్రబాబు నాయుడుకు పెద్ద తేడా లేదని చెప్పారు. తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకంలో నూరుశాతం రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం వైఖరి వల్ల ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు.

## బంటాకాలనీ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం


పీఎం పాలెం, జూన్25, ప్రభాతవార్త

26న బుధవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు కొత్త విద్యుత్ లైన్ నిర్మాణ పనుల నిమిత్తం 33/11కెవి సబ్‌స్టేషన్ పద్మనాభపురంలో, 11కెవి బంటాకాలనీ ఫీడర్‌పై విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని కావున బంటాకాలనీ, అప్పలనరసయ్య కాలనీ, వెంకటసాయి నగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్.3 విశాఖపట్నం తెలిపారు.

## జీవో నెం.3 పునరుద్ధరణకు సంబంధిత శాఖతో మాట్లాడి పరిష్కరిద్దాం

### మాజీ మంత్రి కిడారికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ

పాడేరు, జూన్ 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మాజీ గిరిజన శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కలిసి జీఓ నెం.3 పునరుద్ధరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జీఓ నెం.3 పున్నరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1986 సంవత్సరం నుండి 275 జీఓ ద్వారా ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టులు గిరిజన డిఎస్సి, గిరిజన మహిళా అంట్రైనెడ్ డీఎస్సి ద్వారా 100% ఉపాధ్యాయ పోస్టులు నాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1999 సంవత్సరం వరకు భర్తీ చేశామని 2000 సంవత్సరంలో నాటి నేటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు జీవో నెం.3 ఇచ్చి 100% ఉపాధ్యాయ పోస్టులు ఇస్తూ 100% గిరిజన ఉపాధ్యాయులకు 100% ప్రమోషన్లు ఇచ్చే విధంగా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేశారని గత వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెం.3 రద్దు అయిందని ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని జీఓ నెర్.3 పున్నరుద్ధరణ చేసి ఆదివాసుసి ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులకు 100% పోస్టులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ను కోరగా అన్ని విషయాలు సంబంధిత శాఖతో సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేద్దామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారని హామీ ఇచ్చారని మాజీ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## వైసీపీ కార్యాలయం వద్ద కాపుల ఆందోళన

అనకాపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



జిల్లా వైసీపీ కార్యాలయం వద్ద మంగళవారం కాపు సామాజిక వర్గం నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాపు సామాజిక వర్గం నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో కొత్తూరు నర్సింగరావుపేటలో ఆనాటి శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కాపు సామాజిక భవనానికి రెండు ఎకరాల భూమి కేటాయించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్థలాన్ని అక్రమంగా వైసీపీ జిల్లా కార్యాలయంగా మార్చి వేయడం అన్యాయమని అన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయంకు స్థలం కేటాయిస్తున్నామని ఆనాటి మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రకటన చేసిన వెంటనే కాపు సామాజిక నాయకులు కార్యకర్తలు ప్రజలు నిరసన తెలిపారని అన్నారు. అయినప్పటికీ మంత్రి అధికార దుర్వినియోగం చేస్తూ టౌన్ ప్లానింగ్ అనుమతులు తీసుకోకుండా జీవీఎంసీ నిధులతో నిర్మాణాలు చేశారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేసి గత ప్రభుత్వంలో మంజూరు చేసిన కాపు సామాజిక భవనం నకు స్వాధీనం చేయాలని దీనికి నిధులు మంజూరు చేసిన జీవీఎంసీ అధికారులపై చర్యలు తీసు కోవాలని, జీవీఎంసీ జోనల్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారిపై శాఖా పరంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సిరిసపల్లి సన్యాసిరావు, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, సిహెచ్ దుర్గాప్రసాద్, జనసేన నాయకులు తాడి రామకృష్ణ, ఈత గోపి, జాజిమొగ్గల అప్పలరాజు, గొల్లవిల్లి రాజు, కరెడ్ల కుమార్, కసిరెడ్డి అప్పలకొండ, చూచు కొండ రమణ, కసిరెడ్డి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక : ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి, జూన్ 25, ప్రభాతవార్త




గంజాయి, ఇతర డ్రగ్స్ అక్రమ రవాణాకు సంబంధించి వందరోజుల ప్రత్యేక ప్రణాళిక చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన, ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, 174 సీఆర్పీసీ కేసులు, గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుండి తెలుసుకున్నారు. గంజాయి అక్రమ రవాణా ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. ప్రధానంగా ఒరిస్సా సరిహద్దు జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతం వైపు నుండి వివిధ మార్గాల్లో గంజాయి అక్రమ రవాణా నిరోధించేందుకు అనకాపల్లి జిల్లాలో నాలుగు స్టాటిక్ చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేయడంతో పాటు డైనమిక్ వెహికల్ చెక్ పాయింట్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేశామన్నారు. జూన్ 26న జరుపుకునే అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, అవగాహన సదస్సుల రూపంలో చేపట్టాలని సూచించారు. రౌడీ షీటర్ అందరి పైన, ప్రత్యేక నిఘా ఉంచి, తరచూ వారికి కౌన్సిలింగ్ ఇస్తూ నేర ప్రవృత్తికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూన్ 29న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కాంపౌండబుల్ కేసులను స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తమ సిబ్బందితో ప్రత్యేక ప్రణాళికతో పనిచేసి, కోర్ట్ కానిస్టేబుల్స్, కోర్ట్ మానిటరింగ్ సెల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమన్వయం ద్వారా ఎక్కువ కేసులు డిస్పోజ్ చేయడంలో చొరవ తీసుకోవాలన్నారు. ఇరుపార్టీలు స్వచ్ఛందంగా రాజీ చేసుకోదగిన కేసుల్లో ఉభయ పక్షాల వారిని లోక్ అదాలత్ ప్రవేశపెట్టడం వలన ప్రజలకు సమయం వృధా కాకుండా, డబ్బు వృధా కాకుండా చేయగలిగిన వారమవుతమన్నారు. అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్య నారాయణరావు, అనకా పల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్య నారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్రబాబు, ఇనస్పెక్టర్‌లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, సతీష్, సంజీవరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సీఐలు, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్మూలనకు ట్రాక్టర్లు పంపిణి

డుంబ్రిగుడ రూరల్, జూన్ 25, ప్రభాతవార్త



మండలంలోని పారిశుద్ధ్య నిర్మూలనకు స్వచ్ఛంద కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో చెత్తను తొలగించేందుకు ఉపయోగించేందుకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాగా ఈశ్వరి, జెడ్పిటిసి సభ్యురాలు జానకమ్మ చేతుల మీదుగా గుంటసీమ, కించుమండ, గసభ, పోతంగి పంచాయితీ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న చెత్తను తొలగించేందుకు ఈ ట్రాక్టర్లు వినియోగం చాలా మంచిదని వారు అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత సర్పంచులపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచులు నాగేశ్వరరావు, వెంకటరావు, సునీత, ఎంపీడీవో జయ ఉమా, వైసీపీ నాయకులు బాక సింహాచలం, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, బలరాం, మాజీ సర్పంచ్ సురేష్, పంచాయితీ కార్యదర్శి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును సత్కరించిన ఐదు మండలాల క్రిస్టియన్ అసోసియేషన్ ప్రతినిధులు

పాడేరు, జూన్25, ప్రభాతవార్త



పాడేరు ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన మత్స్యరాస విశ్వేశ్వరరాజును తన నివాసంలో పాడేరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల క్రిస్టియన్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు సాలువా కప్పి, పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాడేరు పరిశీలకులు పీలా వెంకట లక్ష్మీ క్రిస్టియన్ అసోసియన్ నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

వి.ఆర్.పురం, జూన్ 25, ప్రభాతవార్త



రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, ఎంపిపి కారం లక్ష్మి గుత్తేదారుకు సూచించారు. మంగళవారం ఎంపిపి లక్ష్మి, మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గుర్రంపేట గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో, ఐటిడిఎ పర్యవేక్షణలో నిర్మాణం జరుగుతున్న, సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ వెట్టి లక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లా డారు. సంభందిత రహదారి పూర్తి అయితే, గుర్రంపేట గ్రామస్తులతో పాటు, నూతిగూడెం గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న రొడ్డును ఆర్.అండ్.బి రోడ్డుకు అనుసంధానం చేస్తు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఆమె కోరారు. ఆర్.అండ్.బి రోడ్డు వరకు రోడ్డు మంజూరు చేసి నిర్మించినట్లైతే, గుఱ్ఱంపేట, నూతిగూడెం గ్రామాల్లోని ప్రజలకు అత్యవసర వేళల్లో మండల కేంద్రానికి వెళ్ళే రహదారి సమస్య తీరుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కారం సుందర్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతకు పసుపు, కుంకుమ పూజలు

భీమునిపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, ఐటి మంత్రిగా నారా లోకేష్ బాబు, విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా శ్రీభరత్, భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులుగా గంటా శ్రీనివాసరావు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో మంగళ వారం తగరపువలసకు చెందిన టిడిపి ఉపాధ్యక్షులు దొంతల పైడిరాజు, సూరి నేతృత్వంలో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ఎల్లారమ్మ తల్లికి పసుపు కుంకుమ ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గ నాయకులు విజయ్ బాబు, జీవీఎంసీ ఒకటవ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, సీనియర్ నాయకులు కొప్పల రమేష్, గరే సదానంద, కొప్పల కృష్ణ, బంక పైడి ప్రసాద్, పిల్ల రాజేష్, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

### సతీ సమేతంగా తలనీలాలు సమర్పించిన పిట్ట సురేష్

తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామికి కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు టిడిపి విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ పత్రికలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపొందినట్లైతే రాష్ట్రంలో తెలుగుదేశం అధికారం చేపడుతుందనే ప్రజలు నమ్మకం మరోసారి రుజువైందని పేర్కొన్నారు.

## హెూం మంత్రి అనితమ్మను కలిసిన ఎంపిడిఓలు

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితమ్మను పాయకరావుపేట నియోజక వర్గంలో ఉన్న ఎండిఓలు, ఈవోపీఆర్డీలు మర్యాదపూర్వకంగా సమీక్ష సమావేశంలో కలసి మండలాలకు సంబంధించిన పలు విషయాలు ఎండిఓ వి.శ్రీనివాసరావు, పాయకరావుపేట ఎండిఓ, ఈవో పీఆర్‌డిలు సత్యనారాయణ, చక్కా చంద్రశేఖర్, కార్యదర్శి సత్యనారాయణ పలు విషయాలు తీసుకువెళ్లారు. ప్రజలకి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి వారికి సూచించారు.

## పెద్ద తీనార్లకు ట్రాక్టర్ మంజూరు..

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



పంచాయితీలో పారిశుధ్యంలో భాగంగా చెత్తను తొలగించేందుకు ఒక ట్రాక్టర్ సిద్ధం చేశారు. సర్పంచ్ మైలిపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు కలిసి పారిశుద్ధ కార్మికులకు కార్యదర్శి అప్పలరాజు సమక్షంలో అందజేశారు. మీరు చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు.

## తాండవ రైతులకు న్యాయం చేయండి : తోట నగేష్

నక్కపల్లి పాయకరావుపేట, జూన్ 25, ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం తాండవ పంట కాలువలకు సంబంధించిన మధుములకు తలుపులను ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నిర్వహించిన సమీక్ష సమావేశంలో వినతి పత్రం అందజేశారు. మంగళవారం పాయకరావుపేటలో ఆమెను కలిసిన తోట నగేష్ ఈ మధుములకు తలుపులు బిగించడం వలన రైతులకు ఎంత ఉపయోగముందో పూర్తి స్థాయిలో వివరించారు. ఇరిగేషన్ అధికారులతో చర్చించి వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అనితమ్మను కలిసిన పలువురు ప్రజాప్రతినిధులు..

నక్కపల్లి, జూన్ 25, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితమ్మను టిడిపి జనసేన పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా మంగళ వారం క్యాంపు కార్యాలయంలో కలసి అభినందనలు తెలిపారు. కలసిని వారిలో ఉపమాక దేవ స్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసులతోపాటు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు నాయకత్వంలో ఉపమాక పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, యలమంచిలి చంద్రరావు, పిక్కి స్వామి, గంటా నర్సింగరావు (గబ్బర్ సింగ్) గోవిందు రాజు తదితరులు కలిశారు.




విజయవాడలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో శాసనసభ వ్యవహారాలపై అవగాహన కల్పించారు. ఇందులో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. శాసనసభ వ్యవహారాలు, సభా నియమావళి వంటి అంశాలపై చర్చించారు. - విశాఖపట్నం, ప్రభాతవార్త


రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను సప్తగిరి హేచరీస్ ఎండి పెదబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేయాలని సూచించారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## అనకాపల్లిలో.. కాపుల ఆందోళన

- అక్రమంగా వైసిపి కార్యాలయం నిర్మించడంపై మండిపాటు
- తక్షణమే జివిఎంసి జోనల్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కాపు నేతల డిమాండ్


6లో

నా కోసం కాదు .. ప్రజల కోసం

## పనిచేయాల్సిందే

పేట అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత



8లో

## మాజీ ఎంపి ఎంవివికి మరో షాక్..!




- హయగ్రీవ వివాదంలో కేసు నమోదు
- ఏ1 గా రియల్టర్ గద్దె బ్రహ్మాజీ
- ఏ2 గా ఆడిటర్ జివి
- చిలుకూరి జగదీష్ ఫిర్యాదుతో ఎనిమిది సెక్షన్లతో ఎఫ్ఐఆర్
- దర్యాప్తు చేపట్టిన ఆరిలోవ పోలీసులు
- స్కాష్ ఆర్డర్‌కు గట్టి ప్రయత్నాలు

8లో


డిజిపి ద్వారకా తిరుమలరావును మంగళవారం దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు. అనంతరం శాంతిభద్రతలపై చర్చించారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖ ఉక్కును పరిరక్షించడమే..

## నా అంతిమ లక్ష్యం

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు


8లో

## అందరూ సమష్టిగా పనిచేయాలి

- ఎంపిటిసి, జడ్పిటిసి సభ్యులతో మాజీమంత్రి ముత్తంశెట్టి


8లో

## టిడిపి హయాంలోనే నిరుద్యోగులకు న్యాయం

- శాసనమండలి సభ్యుడు వేపాడ చిరంజీవిరావు


8లో

## జివిఎంసిలో స్టాఫ్ డయేరియాపై ప్రత్యేక కంట్రోల్ రూమ్

- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ


8లో

## చూసేయ్ జాగా.. వేసేయ్ పాగా..!

- కొండెక్కుతున్న ఆక్రమణలు - కాపులుప్పాడ రెవెన్యూ పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు - మౌనం ప్రదర్శిస్తున్న రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు - ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్టు..?


8లో

గంజాయి నిర్మూలనకు ..

## 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక

- అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళి



6లో

## టౌన్ ప్లానింగ్‌లో చక్రం తిప్పుతున్న ప్లానింగ్ సెక్రటరీలు

-వసూళ్లలో చైన్‌మాన్లను మించిపోయారు- చోద్యం చూస్తున్న అధికారులు



5లో

## అంతా మా ఇష్టం...!

- కాపులుప్పాడ , తిమ్మాపురంలో నీటి దందాను ఆపేదెవరు?
-చోద్యం చూస్తున్న ఆర్డీవో, తహసీల్దార్ ! - పట్టనట్టుగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - ప్రమాదాన్ని పసిగట్టలేని భూగర్భ , జల విభాగ అధికారులు - ఇక కలెక్టర్ , కమిషనర్ ఏం చేస్తారో..?



8లో


## వైభవ్ జ్యూయలర్స్ వ్యవస్థాపకుడు దివంగత మనోజ్‌కుమార్ జయంతి

- పలు సంక్షేమ సామాజిక కార్యక్రమాలు
-75 మందికి పైగా ఉద్యోగుల రక్తదానం


8లో

# టీడీపీ హయాంలోనే ... నిరుద్యోగులకు న్యాయం

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

టీడీపీ హయాంలోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని శాసనమండలి సభ్యులు డాక్టర్ వేపాడ చిరంజీవిరావు అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన పోయి ప్రజా పాలన వచ్చిందన్నారు. టీడీపీ హయాంలో 11 డిఎస్సీలు తీశామన్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటేనే డిఎస్సీ పై మొదటి సంతకం చేశారని తెలిపారు. నారా లోకేష్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి సంతకం డిఎస్సీ పై పెట్టారని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు మంచి రోజులు వచ్చాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగులను అన్నివిధాలా మోసం చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు, జగన్ పాలనకు మధ్య తేడాను ప్రజలు, నిరుద్యోగులు గమనిస్తున్నారని చెప్పారు. నిరుద్యోగుల సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. గ్రూప్ -2ను రెండు నుంచి మూడు నెలలు వాయిదా వేయమని కోరామని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాలలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయలేదని ఎద్దేవా చేశారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, లీగల్ సెల్ అధ్యక్షుడు డి. రాజశేఖర్ పాల్గొన్నారు.

# దివంగత మనోజ్‌కుమార్ జయంతి

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

మనోజ్ వైభవ్ జ్యూయలర్స్ లిమిటెడ్ (వైభవ్ జ్యూయలర్స్) వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మనోజ్ కుమార్ గ్రంధి 58వ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఆ సంస్థ పలు సంక్షేమ సామాజిక కార్యక్రమాలను చేపట్టినది. ఈసందర్భంగా సామాజిక సేవలో భాగంగా ఏఎస్ రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరంలో సుమారు 75మందికి పైగా ఉద్యోగులు రక్తదానం చేశారు. లీహెల్త్ డొమైస్ (ఐ) ప్రై.లి వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ మ్యాక్సి విజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐ-క్యాంప్ లోఉచిత కంటి తనిఖీ సూచనలు తెలియ జేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఎస్ రాజా వాలంటీరీ బ్లడ్ బ్యాంక్ ఎండి డా.సుగంధి ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. సుగంధి మాట్లాడుతూ మనోజ్ కుమార్ వైభవ్ జ్యూయలర్స్‌కే కాకుండా విశాఖలో అనేక మంది వ్యాపారులకు స్ఫూర్తిదాయకం మార్గదర్శకంగా నిలిచారని అద్భుతమైన బంగారు ఆభరణముల డిజైన్‌లు అత్యన్నత కస్టమర్ సేవలతోపాటు ఉద్యోగుల సత్‌ప్రవర్తన చిరునవ్వులతో వారు అందించే సాదర స్వాగతం స్నేహపూరిత సేవా వాతావరణం కస్టమర్ సేవలతోపాటు ఉద్యోగుల సత్‌ప్ర వర్తన చిరునవ్వులతో వారు అందించే సాదర స్వాగతం స్నేహపూరిత సేవా వాతావరణం కస్టమర్‌ల ఆదరణను చూరగొనడం అభినందనీయమని తమ అదినేత జయంతిని పురస్కరించుకుని ఎంతోమంది ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరాన్ని ఉద్యోగల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం వైభవ్ జ్యూయలర్స్ కార్పొరేట్ సామాజిక సేవ పట్ల వారి అంకితభావాన్ని తెలియజేస్తోందని కొనియాడారు. సంస్థ చైర్‌పర్సన్ భారత మల్లికా రత్నకుమారి, గ్రంధి సంస్థ హోల్‌టైమ్ డైరెక్టర్ సిఎఫ్ఓ సాయి కీర్తన, సిఒఒ రఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అందరూ సమష్టిగా పనిచేయాలి

## మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం, జూన్ 25, ప్రభాతవార్త

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలా ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసి...గ్రామఅభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఎంపీటీసీ జడ్పిటీసీ సభ్యులు ప్రతి ఒక్కరూ పనిచేయడం జరిగిందని, గడిచిన మనజగనన్న 5సంవత్సరాల ప్రభుత్వ పరిపాలనలో ప్రతిగ్రామంలోకూడా ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరిగే విధంగా అర్బికే సెంటర్లు ద్వారా రైతులకు అవసరమయ్యే సంక్షేమం అందించాయి అలాగే ప్రాథమిక హెల్త్ సంటర్లు ద్వారా ప్రజలకు సేవలందిస్తూ ప్రజలు ఆరోగ్యమే ముఖ్యంగా భావించి ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించాము నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో రూపు రేఖలు మారుస్తూ మౌలిక సదుపాయాలు కల్పించాము గ్రామీణ విద్యార్థులకు మంచి క్వాలిటీ విద్యను అందించగలగాము ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులు క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేయటం లాంటి ఎన్నో మంచి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులు క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేయటం లాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయగలిగాము రోడ్లు స్ట్రీట్ లైట్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమంలో అవినీతి అనేది లేకుండా అదికారులు సహాకారంతో చేసిన ప్రతి ఒక్క ఎంపీటీసీ జడ్పిటీసీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాబోయే రెండున్నర సంవత్స రాలు కూడా ప్రజల మధ్యలో ఉంటూ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు సహాయసహాకారాలతో ప్రజలకు మేలు జరిగేటట్టుగా అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# చూసేయ్ జాగా.. వేసేయ్ పాగా

## కొండ ఎక్కుతున్న ఆక్రమణలు -కాపులప్పాడ రెవెన్యూ పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు -మౌనం ప్రదర్శిస్తున్న రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు -ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారో..?

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

కాదేది కబ్జాకు అనర్హం.. అన్నట్లు ఖాళీ భూమి కనిపిస్తే వాలిపోతున్నారు భూ బకాసురులు.. గెడ్డలు ,కొండలను సైతం కబ్జాదారులు విడిచిపెట్టడం లేదు.. కొండలను తవ్వి చదును చేసి మరీ పాగా వేస్తున్నారు.. ప్రకృతికి నిలయంగా చెప్పుకొనే పచ్చటి కొండలు ఆక్రమణకు గురవ్వడంతో భవిష్యత్ ప్రమాదకరంగా మారుతుంది. ముఖ్యంగా జీవీఎంసీ నాలుగో వార్డ్ కాపులప్పాడ రెవెన్యూ పరిధిలో అనధికార నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కాపులప్పాడ నుండి తిమ్మాపురం వరకు ఉన్న కొండ మొత్తం ఆక్రమించి, అనాధికార నిర్మాణాలు యధేచ్చగా కొనసాగిస్తున్నారు. 314 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలంలో కాపులప్పాడ నుండి తిమ్మాపురం వరకు వందల సంఖ్యలో అనధికార నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కాపులుప్పాడలోనే, మంగామారిపేటలో ఐతే ఇంకా చూడనవసరంలేదు కొండలు కొండలు తవ్వి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇక్కడ కొంత మేర స్థలం కోర్టులో ఉన్నప్పటికీ నిర్మాణాలు ఏదేచ్ఛగా కొనసాగుతున్నాయి. గతంలో ఈ ఆక్రమణపై స్థానికులు కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు మాత్రం చేపట్టకపోవడం రెవెన్యూ అధికారులు ఏ స్థాయిలో అమ్ముడుపోయారో అని విమర్శలు వినిపిస్తున్నాయి. కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నా అధికారుల చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ స్థలాలను రక్షణ లేకుండా పోతుందని స్థానికులు వాపోతున్నారు. ఇదే ఉండగా కొందరు స్థానికులు త్వరలో కలెక్టర్‌ను కలిసి ఈ ప్రాంతాల్లో జరుగుతున్న భూ ఆక్రమణల అనధికార నిర్మాణాలపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## అంతా మా ఇష్టం..!

### కాపులుప్పాడ, తిమ్మాపురంలో నీటి దందాను ఆపేదెవరు -చోద్యం చూస్తున్న ఆర్డీఓ, ఎమ్మార్వో..! -పట్టనట్టుగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు -ప్రమాదానికి పసికట్టలేని భూగర్భ జల విభాగ అధికారులు -ఇక కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ఏం చేస్తారో..?

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ప్రకృతి ప్రసాదించిన సహజవనరులతోనే ప్రాణికోటి మనుగడ సుసాధ్యం అయ్యింది. గాలి, నేల, నీరు అనే మూడు అత్యుత్తమ వనరులను ప్రకృతిగా చెప్పుకొంటాము. నీరు ప్రాణాధారమయ్యింది. ఉపరితల జలవనరులు, భూగర్భ జల సంపదలతోనే సకల జీవరాశులు మనుగడను సాగిస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భూఉపరితల జలాలతో పాటు భూగర్భ జల వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత. కానీ కొందరు అవలంభిస్తున్న తప్పుడు పద్ధతుల ద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. అద్దదారిలో డబ్బులు సంపాదించుకోవడానికి ప్రకృతిని నాశనం చేస్తున్నారు. ఇష్టానురీతిలో బోరులను వేసి అడ్డగోలుగా నీటిని తోడి పరిశ్రమలు ఇతర వ్యాపార సంస్థలకు అమ్ముకొని లక్షలు సంపాదిస్తున్నారు. తద్వారా నీటి కొరత ఏర్పడి భవిష్యత్ ప్రమాదంలోకి వెళ్తుంది. కొన్ని ప్రాంతాలలో అక్రమంగా బోరులు వేసి నీటి విచ్చలవిడిగా తోడి వ్యాపారం చేయడంతో అక్కడ నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాంటి పరిస్థితులే విశాఖ జిల్లాలో కూడా రాబోతున్నాయి. విశాఖ జిల్లా, భీమిలి నియోజకవర్గం, కాపులప్పాడ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న నీటి మాఫియా కారణంగా భవిష్యత్ ప్రమాదంలో పడబోతోంది. ఎక్కడపడితే వాళ్లు చట్టానికి పాతర వేస్తూ కొండకు బోరులను వేసి తవ్వి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలు, హేచరీస్, ఇతర వ్యాపార సంస్థలకు అమ్ముకొంటున్నట్లు గత మూడు రోజులుగా ప్రభాతవార్త కథనాలను ప్రచురించిన సంగతి తెలిసిందే. తిమ్మాపురం, కాపులుప్పాడ ప్రాంతాల్లో విచ్చలవిడిగా జరుగుతున్న నీటి దందా గురించి పూర్తి సమాచారంతో రెవెన్యూ, జీవీఎంసి అధికారులకు తెలియజేస్తూ ఫోటోలతో సహా కథనాలు ప్రచురించినా అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కాపులుప్పాడ రెవెన్యూ పరిధి ఎమ్మార్వోకు పూర్తి విషయం తెలిసికూడా మౌనంగా ఎందుకు ఉన్నారో అతనికే తెలియాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకపోతే ఆర్డీఓకు కూడా నీటి దందా వ్యవహారం తెలుసు అయినప్పటికీ ఎవరోస్తారోకు ఆదేశాలు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఎందుకు చెప్పడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలాగే జోన్-1 జీవీఎంసి అధికారులైతే నీటి దందాను కళ్లప్పగించి సినిమా చూస్తున్నట్లు ఉన్నారు తప్పా కనీసం ఉలుకూ.. పలుకూ.. పైగా తమకు సంబంధం లేదని జీవీఎంసి వాటర్ సెక్షన్ ఇన్‌స్పెక్టర్ భూగర్భజల విభాగానిది చెప్పడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాపులుప్పాడ ప్రాంతంలో దంపా పనిఏమాపుర్తి, ఎరుకు అప్పలకొండ వీళ్లు నీటి వ్యాపారం జరుగుతున్న నీటి మాఫియాను నడిపిస్తున్నారని అందరికి తెలిసిందే. అలాగే తిమ్మాపురంలో విజ్ఞాన్ స్కూల్ రోడ్డుకి ఆనుకొని గోపాల్, బుజ్జి, మరో వ్యక్తి వాటర్ మాఫియాను నడిపిస్తున్నట్లు కూడా బహిర్గతమే. అయినప్పటికీ రెవెన్యూ, జీవీఎంసిపి అధికారులు చర్యలకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు... వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఇష్టానుసారం బోరులు వేసి నీటి వ్యాపారం చేస్తున్న సంబంధిత ఎమ్మార్వో ఎందుకు చర్యలు చేపట్టడం లేదు.. అనుమతులు లేని బోరులను పూడ్చివేసి, ట్యాంకర్లను స్వాధీనం చేసుకొని నీటి దందా చేస్తున్న వారిపై పోలీస్ కేసులు పెడితేనే తప్పా ఈ వాటర్ మాఫియాకు అడ్డుకట్టపడేలా లేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జీవీఎంసి కమిషనర్ నీటి మాఫియాపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు.

# జిల్లాలో గంజాయి సాగు అక్రమ రవాణాపై ఉక్కు పాదం

## రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత -పేట జడ్పీ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష -పాయకరావుపేట నుంచి ప్రక్షాళన ఆరంభం -సమస్యల పరిష్కారానికి ప్రజా కూడలిలో ఫిర్యాదుల పెట్టెల ఏర్పాటు -అవినీతి రహిత పాలనే కూటమి ప్రభుత్వం ధ్యేయం -ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట -అనధికార లేఔట్లను ఉపేక్షించం

పాయకరావుపేట, జూన్ 25, ప్రభాతవార్త



విశాఖ జిల్లాలో నిర్విరామంగా కొనసాగుతోన్న గంజాయి సాగు సహా అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపనున్నట్లు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. దీనికి సంబంధించి ప్రక్షాళన పాయకరావుపేట నుంచే ఆరంభం కానున్నట్లు స్పష్టీకరించారు. రాష్ట్ర హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తన సొంత పాయకరావుపేట అసెంబ్లీ నియోజవర్గానికి విచ్చేసిన ఆమెకు ఎన్డీఏ కూటమి నాయకులు, శ్రేణులు, అభిమానులు, అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్థానిక జెడ్పి అతిథిగృహంలో అన్ని ప్రభుత్వ విభాగాల జిల్లా స్థాయి సహా అసెంబ్లీ నియోజకవర్గ అధికారులతో మంగళవారం ఏర్పాటుచేసిన పరిచయ వేదిక కార్యక్రమంలో భాగంగా ఆమె రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో జిల్లాలో చేపట్టవలసిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నుల గురించి పూర్తిస్థాయిలో సమీక్షించారు. స్థానిక జెడ్పి అతిథి గృహానికి విచ్చేసిన తర్వాత అక్కడ ఉన్న పరిస్థితులను పర్యవేక్షించిన ఆమె పంచాయితీ రాజ్ అతిథి గృహం నిర్వహణ తీరు తెన్నులపై సంబంధిత విభాగం అధికారులపై మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తాను తన కోసం పనిచేయమని అడగనని, జీతం తీసుకుంటున్నది ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే సొమ్ము కనుక ప్రధానంగా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారం కోసం బాధ్యతతో పనిచేయాలని సూచించారు. హెూంమంత్రి ఉన్న నియోజకవర్గ పరిధిలోని పనిచేయడం మీ అదృష్టంమో దురదృష్టమో మీకే తెలియాలన్నారు. ప్రతీ సమస్యకు పరిస్కారంఅనేది ఉంటుందని అంటూ ఆమె పరిస్కారం లేని సమస్యలు ఉండవన్నారు. అవినీతి నిర్మూలనకు సమూల ప్రక్షాళన పాయకరావుపేట నుంచే మొదలు పెట్టాలని అనుకుంటున్నానని అన్నారు. రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా పాయకరావుపేటను తీర్చిదిద్దేందుకు వీలుగా ఒక పైలెట్ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు తెలిపారు. తన పేరు చెప్పి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని ఎవరైనా ప్రజల వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని అంటూ ఆమె ఆ విషయాన్ని తన దృష్టికి తీసుకొస్తే అందుకు బాధ్యులపై చర్యలు తీసుకుంటానని అన్నారు. పాయకరావుపేటలో నిబంధనలకు విరుద్ధంగా లే ఔట్లు వేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని అంటూ ఆమె ఇక మీదట ఎక్కడ పడితే అక్కడ అనధికార లే ఔట్లు వేస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వానికి నష్టం చేసే పనులు తలపెట్టిన ఏటువంటివారినైనా ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలోలా ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా పనిచేఇస్తానంటే సహించేది లేదన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అంటూ ఆమె ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. అవినీతిరహిత పాలలో భాగంగా పబ్లిక్ కూడళ్లలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రజలు తమ పనులు నెరవేర్చుకోవడం కోసం అధికారులకు ఎటువంటి లంచాలు ఇవ్వనవసరం లేదని సూచించారు. ఒకవేళ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే బాధితులు తమ గోడును తెలియ పరుస్నూ పబ్లిక్ కూడళ్లలో ఏట్పాటు చేసిన ఫిర్యాదుల బాక్స్ ద్వారా అందిన ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. అంతేకాకుండా అటువంటి అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటానని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో విధులు నిర్వర్తించినట్లు కాకుండా నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో అధికారులు తమ తీరును మార్చుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా మత్తు పదార్థాలకు బానిసలుగా తయారయిన యువతను కాపాడుకునేందుకు వీలుగా గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపన ఉన్నట్లు పునరుద్ఘాటించారు. గంజాయి, డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చి దిద్దాలని హెూం శాఖ మంత్రి అనిత పోలీసులకు ఆదేశించారు. అధికార యంత్రాంగం ఆద్యంతం ప్రజలకు సేవ చేయడంతో పాటు సప రిపాలనకు సహకరించాలని లేని యెడల అధికారులు స్వచ్ఛందంగా విదుల నుండి తప్పుకోవాలని రాష్ట్ర హెరాంమంత్రి వంగలపూడి అనిత సున్నితంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ విభాగాల అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి సహా జిల్లా స్థాయి అధికారులు పలువురు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంహెచ్ఓ డా.కిరణ్‌కుమార్

గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులపట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ జోన్ 6,ఎ ఎంహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం జీవీఎంసీ గాజువాక జోన్-6 జీవీఎంసీ 76వ వార్డ్ పెదగంట్యాడ, నడుపూరు నందు గల కమ్యూనిటీ హాల్‌లో సీజనల్ వ్యాధులపై వార్డు ప్రజలకు జోనల్ కమీషనర్ బి.సన్యాసి నాయుడు, 76 వార్డ్ కార్పరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎఎంహెచ్ఓ ఏపీడీ, ఎస్ఎస్, మలేరియా "ఇన్‌స్పెక్టర్, వార్డ్ ఇన్‌స్పెక్టర్ వారితో కలిసి అవగాహన సదస్సును నిర్వహించారు. సదరు సదస్సు నందు సీజనల్ వ్యాధులపై వార్డు ప్రజలకు ఎఎంహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్ అవగాహన కల్పించి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని, ఎటువంటి రోగం వచ్చిన తక్షణమే డాక్టర్‌ని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం వార్డ్ లో ర్యాలీ ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయడమైనది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే హక్కులు సాధన : వర్కింగ్ ప్రెసిడెంట్ గులిమి రాజు


గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



అందరం ఐక్యతగా ఉంటే హక్కులను సులువుగా సాధించుకోవచ్చునని గాజువాక నాయి బ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గులిమి రాజు పేర్కొన్నారు. మంగళవారం గాజువాక నియోజకవర్గం బి.హెచ్.పి వద్ద ఉన్న సంతోషిమాత గుడి వద్ద నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కొడమంచిలి పాపారావు, అధ్యక్షులుగా పోలారావు, కార్యదర్శిగా శ్రీను, వర్కింగ్ అధ్యక్షులుగా గులిమి రాజు, కోశాధికారిగా ఆరిపాక రమణలు ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం నాయి బ్రాహ్మణ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పోలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గులిమిరాజు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం పాత సంఘం ఉండేదని, అది అనివార్య కరణాల వలన కొన్ని సంవత్సరాలుగా సంఘం నిర్వహణ కార్యక్రమాలు ఆగిపోయిందని అన్నారు. ఇప్పుడు మళ్లీ నూతనంగా ఎన్నికలు నిర్వహించి అధ్యక్షులుగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తమను ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలని అన్నారు. సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బొడ్డు రమేష్ మరణం తెదేపాకు తీరని లోటు : రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

గాజువాక, జూన్ 25, ప్రభాతవార్త



గాజువాక టీడీపీ సీనియర్ నాయకులు బొడ్డు రమేష్ మరణం తెదేపా కు తీరని లోటు అని, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గాజువాక నియోజకవర్గం 71వ వార్డు విశ్వేశ్వరయ్య నగర్‌లో టిడిపి సీనియర్ నాయకులు బొడ్డు రమేష్ భౌతిక దేహానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి నివాళులు అర్పించారు. రమేష్‌ను కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. గత ఎన్నికలలో రమేష్ పార్టీకి చేసిన సేవలు మరువ లేనివని అన్నారు. తెలుగు దేశం పార్టీ రమేష్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రమేష్ కుటుంబ సభ్యులను పల్లా శ్రీనివాసరావు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని రమేష్‌కు నివాళులర్పించారు.

# ప్రజలకోసం పనిచేయాల్సిందే...

పాయకరావుపేట, జూన్ 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి అధికారులతో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకోసం పనిచేయాల్సిందేనని, పాయకరావుపేట నుండే ప్రక్షాళన మొదలుపెట్టాలని, పంచాయతీరాజ్ అతిథి గృహం నిర్వహణపై మండిపడ్డారు. నేను నాకోసం పనిచేయమని అడగను..అని మీరు పని చేయాల్సింది ప్రజలకోసం సేవ చేయాల్సింది ప్రజలకి, జీతం తీసుకునేది ప్రజల డబ్బులు అని గుర్తుంచుకోవాలని ఆమె అన్నారు. హెూం మంత్రి ఉన్న నియోజకవర్గ పరిధిలోని పనిచేయడం మీ అదృష్టంమో దురదృష్టమో మీకే తెలియాలని ప్రతీ సమస్యకు పరిస్కారం ఉంటుందని పరిష్కారం లేని సమస్యలు ఉండవని ఆమె అన్నారు. నా పాయకరావు పేట నుండే ప్రక్షాళన మొదలు పెట్టాలని అనుకుంటున్నానని పైలెట్ ప్రాజెక్టుగా పాయకరావుపేటని తీర్చిదిద్దుతానని నా పేరు చెప్పి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని ఎవరైనా ప్రజలను డబ్బులు డిమాండ్ చేస్తే ఇవ్వొద్దు. పాయకరావుపేట నిబంధనలకు విరుద్ధంగా లే ఔట్లు వేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందన్నారు. ఇక మీదట ఎక్కడ పడితే అక్కడ లే ఔట్లు వేస్తే సహించేది లేదన్నారు. గత ప్రభుత్వంలో లా ఎన్.డిఏ కూటమి ప్రభుత్వంలో మీ ఇష్టారాజ్యంగా పనిచేస్తాను అంటే సహించేది లేదన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.

# విశాఖ ఉక్కును పరిరక్షిచడమే నా అంతిమ లక్ష్యం

## -రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

గాజువాక, జూన్ 25,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిరక్షణ తన బాధ్యత అని తనపై నమ్మకం ఉంచాలి అని ఉక్కు యువకార్మికుల ఆత్మీయ సమావేశంలో ఉక్కు కార్మికులకు గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. మంగళవారం గాజువాక తెదేపా పార్టీ కార్యాలయంలో జరిగిన ఉక్కు యువకార్మికుల సమావేశంలో పల్లా శ్రీనువాసురావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఉక్కుకు పూర్వ వైభవం తీసుకొస్తానని, ఉక్కును ప్రైవేటీకరణ జరగకుండా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరిల సహకారంతో కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలతో మాట్లాడి ప్రయివేటీకరణ జరగకుండా ఉక్కు కార్మికులకు అండగా ఉంటామని అని హామీ ఇచ్చారు. అలాగే ఇప్పటికే గనులు కేటాయింపునకు ఆమోదం తెలిపి వేలంలో పాల్గొనాలని పిలుపుఇచ్చామని అన్నారు. ప్లాంట్ 7.5 మెట్రిక్ టన్నుల పూర్తి స్థాయిలో ప్రొడక్షన్ తీసే రోజులు దగ్గర ఉన్నాయని అన్నారు. రాబోయే రోజులో ఉక్కునిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. యువ కార్మికులు నమ్మి సింహాద్రి, ధర్మాల కనకరెడ్డి, అట్టా అప్పారావు, రామస్వామి, బలిరెడ్డి హరీష్, ప్రసాద్, దిలిప్, నామాల శ్రీకాంత్ వియ్యపు కిరణ్, కోరాడ వెంకటరావు, గొంతిన జగదీష్, చట్టి వెంకట రమణ, గవర అచ్చిబాబు, దాసరి త్రినాథ్, దుగ్గపు అప్పలరాజు, పవన్, ఉరిటి అప్పలరాజు, నంబారు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు బూచి చూపించి మానం ఆంజనేయ కాలనిలో అక్రమాలు

## గెడ్డను కబ్జా చేసి ప్లాట్స్ నిర్మాణం -నకిలీ పట్టాలతో అధికారులను మభ్యపట్టి కరెంట్ మీటర్ల ఏర్పాటు -7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



కోర్టు బూచి చూపించి విలువైన ప్రభుత్వ భూములను బొడ్డేపల్లి సురేష్ అనే వ్యక్తి కబ్జా చేశారని 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆరోపించారు. మంగళవారం సాయంత్రం పిలకవానిపాలెంలో నిర్వహిం చిన మీడియా సమావేసంలో ఆమె మాట్లాడుతూ మధురవాడ, మానం ఆంజనేయ కాలనిలో అనేక అక్రమాలు జరుగుతున్నా యన్నారు. గెడ్డను కప్పేసి 20 ప్లాట్స్‌ను నిర్మించి వాటికి నకిలీ పట్టాలు సృష్టించారని ఆరోపించారు. అలాగే ఆ కోలనీలో మిగిలిన స్థలాన్ని కూడా కబ్జా చేసి ప్లేట్స్ వేసి అమ్మేశారని చెప్పారు. ఈ కబ్జా వెనుక కొంతమంది అధికారులు, స్థానిక నాయకులు ఉన్నారని ఆరోపించారు. అక్రమాలను ప్రశ్నిస్తే కబ్జాదా రులు దురుసుగా సమాధానాలు ఇస్తున్నారని వాపోయారు. ఈ కోలనీలో సదరు కబ్జాదారులు ఎన్నో దొంగ పట్టాలు సృష్టించారని చెప్పారు. నకిలీ పట్టాలు కలిగిన ప్లాట్స్‌కు విద్యుత్ శాఖ అధికారులు ఏ విధంగా కరెంట్ మీటర్లు ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. కోర్టు ఆర్డర్ అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఆ కాలనీలో ఎటువంటి లావాదేవీలు జరిగిన సదరు బొడ్డేపల్లి సురేష్‌కు రూ.30 వేలు ఇవ్వాలంట అని చెప్పు కొచ్చారు. ప్రభుత్వ భూముల లాజిక్‌గా కబ్జా చేస్తున్న బొడ్డేపల్లి సురేష్ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీకి సపోర్ట్ చేస్తునట్టు వ్యవహరిస్తారని విమర్శించారు. మానం ఆంజనేయ కాలనీలో జరుగుతున్న కబ్జాల విషయమై లెటర్ ద్వారా కమిషనర్‌కు తెలియజేస్తామని, పేదవాళ్ల తరుపున తాము నిలబడతామన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయ కులూ పిల్లా వెంకటరావు మాట్లాడుతూ బొడ్డేపల్లి సురేష్ అనే వ్యక్తి గతంలో జీవీఎంసీలో పని చేసేవాడనీ చెప్పారు. గతంలో జోనల్ కమిషనర్ బొడిపల్లి రాము ఉన్నప్పుడు సురేష్ ఉద్యోగానికి వెళ్లకపోయినా కొన్నాళ్ళు జీతం కూడా ఇచ్చారని గుర్తు చేశారు. సురేష్ కోర్టు బూచి చుపించి ప్రభుత్వ భూములను కబ్జా చేసి విద్యుత్ శాఖ అధికారులను మేనేజ్ చేసి మానవ ఆంజనేయ కోలనీలో నిర్మించిన ప్లాట్స్‌కు కరెంట్ మీటర్లు వేయించినట్టు ఆరోపించారు. కబ్జాలను ప్రశ్నిస్తే మొన్నటి వరకు తన వెంట తమ్మినేని సీతారాం, ఉన్నారని.. ఇప్పుడు కోన రవి వెనుక ఉన్నట్టు అందరిని నమ్మించి కబ్జాల పర్వం కొనసాగి స్తున్నాడని ఆరోపించారు. కోర్టు ఆర్డర్‌లు ఉన్నాయని చెబుతూనే తాజాగా తన వెంట ఎమ్మెల్యే ఉన్నరని చెప్తూ కబ్జా వ్యవహారాలు సాగిస్తున్నాడని విమర్శించారు. మానం ఆంజనేయ కాలనిలో బొడ్డేపల్లి సురేష్ చేస్తున్న కబ్జాలు, అక్రమాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పేదలకు అండగా నిలబడతామన్నారు.

# మాజీ ఎంపీ ఎంవీవీకి మరో షాక్..!

## హయగ్రీవ వివాదంలో మాజీ ఎంపీ ఎంవీవీపై కేసు నమోదు -ఏ-1 గా రియల్టర్ గద్దె బ్రహ్మాజీ.. ఏ-2గా ఆడిటర్ జీవీ -చిలుకూరి జగదీష్ ఫిర్యాదుతో 8 సెక్షన్లతో ఎఫ్ఐఆర్ -దర్యాప్తు చేస్తున్న ఆరిలోవ పోలీసులు -స్క్వాష్ ఆర్డర్‌కై గట్టి ప్రయత్నాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రియల్ ముసుగులో మోసానికి పాల్పడ్డారనే అభియోగంపై మాజీ ఎంపీ, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఎంవివి సత్యనారాయణ, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఆడిటర్ గన్నమని వేంకటేశ్వరరావు (జీవీ)తో పాటు డెవలపర్ గద్దె బ్రహ్మాజీపై కేసు నమోదు అయింది. ఈ నెల 22న ఆరిలోవ పోలీసులు వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, మంగళవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఎండాడలో 12.51 ఎకరాల్లో సీనియర్ సిటిజన్ హౌసింగ్ పేరిట 2010లో అప్పటి టీడీపీ ప్రభుత్వం హయగ్రీవ సంస్థకు భూములు కేటాయించింది. ఆ ప్రాజెక్టుకు ఆడిటర్ జీవీని నియమించారు. ఇదిలా ఉంటే సదరు ప్రాజెక్టులో దెవలపర్లగా ఎంవీవీ సత్య నారాయణ, గద్దె బ్రహ్మాజీలను జీవీ పరిచయం చేశారు. వీరందరి మధ్య 2020లో ఓ ఒప్పదం కుదిరింది. అయితే చిలుకూరి జగదీశ్, అతని భార్య రాధారాణిలను బెదిరించడమే కాకుండా, వారి నుంచి విలువైన పత్రాల్ని జీవీ, ఎంవీవీ స్వాధీనం చేసుకున్నారని, నకిలీ పత్రాల్ని సృష్టించి వాటిపై బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. ఈ మేరకు ఐపీసీ 120బీ, 420, 465, 467, 468, 471, 383, 506, రెడ్ విత్ 34ఐపీసీ సహా 8 సెక్షన్లపై ఎఫ్ఐఆర్ నెంబర్ 227/ 2024 కింద నాన్ బైలబుల్ కేసు నమోదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ స్థల వివాదం నడుస్తుండగా ఎంవివి ఎంపీగాను, అధికార ప్రభుత్వ నేతగా ఉండడంతో పోలీసులు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారని, ఇప్పుడు తాజాగా ఫిర్యాదు స్వీకరించి నమోదు చేశారని తెలుస్తోంది. కోట్లాది రూపాయల ఆస్తిని కాజేసేందుకు బెదిరింపులకు వీరంతా పాల్పడ్డారని, సేల్‌డీడ్ చేయించారని సమాచారం. ఇదిలా ఉంటే ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో ఎంవీవీ స్క్వాష్ పిటిషన్ వేశారు.

## అధికార బలంతో భూములు లాకొన్నారు..

వైసీపీ నేత, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ రియల్ ఎస్టేట్ ముసుగులో మోసానికి పాలపడ్డారని హయగ్రీవ కన్‌స్ట్రక్షన్ అధినేత జగదీశ్వరుడు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. వృద్ధులకు, అనాధ పిల్లలకు ఇల్లు కట్టించేందుకు ప్రభుత్వం నుంచి హయగ్రీవ సంస్థ తీసుకున్న స్థలాన్ని తప్పుడు పత్రాలతో, దొంగ సంతకాలతో, అధికార బలంతో, దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఎంవీవీతో పాటుగా, గన్నమనేని వెంకటేశ్వరరావు (జీవి), బ్రహ్మాజీపై కూడా ఫిర్యాదు చేశారు. ఎంవోయూ పేరిట ఖాళీ పత్రాలపై ఎంవీవీ తనతో సంతకాలు పెట్టించుకున్నారని, విలువైన భూములను కాజేసే ప్రయత్నం చేశారని జగదీశ్వరుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసిన విషయం ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. మరోవైపు సత్యనారాయణకు చెందిన ఎంవీవీ పీక్ వెంచర్లో జరుగుతున్న పనులకు జీవీఎంసీ స్టాప్ వర్క్ ఆర్డర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. గతేడాది ఎంపీ ఎంవీవీ కుమారుడు శరత్, భార్య జ్యోతి, ఆడిటర్ జీవీలను కిడ్నాప్ చేయడం దేశవ్యాప్తంగా దుమారం రేపిన సంగతి కూడా విధితమే. ఈ ఘటన తర్వాత విశాఖను వదిలి హైదరాబాద్‌కు తన మకాం మార్చాలని సత్యనారాయణ నిర్ణయించుకోవడం అప్పట్లో దుమారం రేపింది.

# జివిఎంసిలో స్టాప్ డయేరియాపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

(విశాఖపట్నం -ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో స్టాప్ డయేరియాపై ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడమైనదని కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్‌మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024 కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అతి సారవ్యాధి వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిటీ ఆపరేషన్ సెంటర్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఈ కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని, మురుగు నీరు నీటి సరఫరాలో కలుషితమైనా, కాలువలు, గెడ్డలు పొంగిపొరలినా, మలేరియా, డయేరియా, డెంగ్యూ వ్యాధులు సోకినా వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0891-2869109కు ప్రజలు ఫోన్ చేయవచ్చని తెలిపారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024 కార్యక్రమం జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రెండు నెలలు పాటు కొనసాగుతుందని తెలిపారు. వార్డు సచివాలయాల పరిధిలో సచివాలయ ఏఎన్ఎంలతో ప్రతి ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అతిసార వ్యాధిపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రత్యేక పరిశుభ్రతపై అవగాహన, వ్యర్థాల సేకరణ, ప్రజా, సామాజిక మరుగుదొడ్లు ప్రతిరోజు శుభ్రపరచడం, ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలు చేపట్టడం, సురక్షిత త్రాగునీరు సరఫరా, గెడ్డలు, కాలువలలో పూడికలు తొలగింపు, ఇంటింటికి అతిసార వ్యాధి, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగడం, పరిశుభ్రత కలిగి ఉండాలని, మొదలైన జాగ్రత్తలు తీసుకొవాలని తెలిపారు. ప్రతిరోజు డయేరియా, మలేరియా, డెంగ్యూ వ్యాధులపై నివేదిక సమర్పించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను కమీషనర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అతిసారవ్యాధి కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని, అతిసార వ్యాధి వ్యాప్తి పై ప్రజల అవగహన కొరకు హెూర్డింగులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవిడి ఫణి రామ్ ను ఆదేశించారు. నగరం లో గల ప్రజా మరియు సామాజిక మరుగు దొడ్లలో మౌళిక సదుపాయాలపై తనిఖీలు నిర్వహించాలని ప్రధాన వైద్యాధికారికి కమీషనరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్.రవి, బయాలజిస్ట్ సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్లను త్వరితగతిన వినియోగంలోకి తేవాలి

ఆనందపురం, జూన్ 25, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని మారు మూల గ్రామాలలో నిర్మిస్తున్న బిఎస్ ఎన్ఎల్ సెల్ టవర్లను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని కుసులవాడ పంచాయితీ ఇద్దాసుపురం మామిడిలోవ పంచాయితీ దబ్బంద, కణమాం గ్రామాలు కొండ మధ్య ఉండడంతో అక్కడ వారికి ఏ సెల్ నెట్ వర్క్ సిగ్నల్స్ అందని పరిస్థితి నెల కొంది. అన్ని ప్రభుత్వ పధకాలకు మొబైల్ ఆధార్ నంబర్లను అనుసంధానం చేయడంతో ఆయా గ్రామాల్లో సెల్ నెట్వర్క్ సిగ్నల్ లేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపధ్యంలో కొండల నడుమ ఉన్న గ్రామాల ప్రజల ఉపయోగార్థం టవర్లను నిర్మించడానికి బిఎస్ఎన్ఎల్ సంస్థ ముందుకు వచ్చింది. ఈమేరకు పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారు. నిర్మాణ పనులు నత్తనడక సాగడంతో నెలలు గడుస్తున్నా ఇంతవరకు సెల్ టవర్లు వినియోగంలోకి రాలేదు. దీంతో కొండల మధ్యలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలు ఎప్పటిలాగే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బయట వారితో మాట్లాడాలన్నా ఇతర ప్రాంతాలకు సమాచారం చేరవేయాలన్నా ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ పథకాలు పొందాలన్నా ఏ మాత్రం అవకాశాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెల్ టవర్ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆనందపురం, జూన్ 25, ప్రభాతవార్త



మండలంలోని గొట్టిపల్లిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బిజెపి నాయకుడు బుత్తల రాజు కుటుంబ సభ్యులను ఆ పార్టీ నాయకులు మంగళ వారం ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జి కంటు భుక్త రామా నాయుడు మృతుడి భార్య కుమారి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి వారికి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరపున పిఎంసురక్ష భీమా యోజన పిఎం జీవన్ జ్యోతి పధకాల ద్వారా లబ్ది చేకూర్చు తామని వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి నియోజకవర్గం కోకన్వీనర్ పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా

మహారాణిపేట బ్రాంచ్

డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020

ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

### ఋణగ్రహీత కొరకు నోటీసు

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

**ఋణగ్రహీతలు :** 1) మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ అండ్ సిల్వర్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ అత్యం దుర్గా ప్రసాద్ మరియు శ్రీ మాదరపు సూరిబాబు, ఫ్లాట్ నెం.103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022.

2) శ్రీ అత్యం దుర్గా ప్రసాద్, తండ్రి. నాగేశ్వరరావు మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ అండ్ సిల్వర్ యొక్క పార్ట్‌నర్, ఫ్లాట్ నెం.103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022.

3) శ్రీ మాదరపు సూరిబాబు, తండ్రి. వెంకటేశ్వరరావు మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ అండ్ సిల్వర్ యొక్క పార్ట్‌నర్, ఫ్లాట్ నెం.103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022.

**హామీదారులు :** 1) శ్రీ మాదరపు సూరిబాబు, తండ్రి. వెంకటేశ్వరరావు, డి.నెం.6-585 మరియు 6-586, వెంకటేశ్వర గుడి దగ్గర, తాడితోట సెంటర్, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533296.

మరొక చిరునామా : శ్రీ మాదరపు సూరిబాబు, తండ్రి. వెంకటేశ్వరరావు, డి.నెం.5-49, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్, తూర్పు గోదావరి జిల్లా-533296.

2) శ్రీ అత్యం దుర్గా ప్రసాద్, తండ్రి. నాగేశ్వరరావు, తాడితోట సెంటర్, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, తూర్పు గోదావరి జిల్లా-533296.

3) శ్రీ నాగ ప్రసన్న మాదరపు, భర్త. మాదరపు సూరిబాబు, డి.నెం.6-585 మరియు 6-586, వెంకటేశ్వర గుడి దగ్గర, తాడితోట సెంటర్, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533296.

మరొక చిరునామా : శ్రీ నాగ ప్రసన్న మాదరపు, భర్త. మాదరపు సూరిబాబు, డి.నెం.5-49, శ్రీరామపురం గ్రామం, దివాన్‌చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్, తూర్పు గోదావరి జిల్లా-533296.

4) శ్రీమతి అత్యం వీర వెంకట యామిని రాఘవ, భర్త. దుర్గా ప్రసాద్, డి.నెం.49-24-13, ఫ్లాట్ నెం.102, సత్యమాణిక్యం నిలయం, మధురానగర్, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016.

మరొక చిరునామా : శ్రీమతి అత్యం వీర వెంకట యామిని రాఘవ, భర్త. దుర్గా ప్రసాద్, డి.నెం.49-52-1/8, ఫ్లాట్ నెం.103, కోలా కుంగ్ అపార్ట్‌మెంట్, రామకృష్ణ నగర్, శంకరమఠం రోడ్డు, శాంతిపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.

**విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మా మహారాణిపేట బ్రాంచ్ విశాఖపట్నం నుండి మంజూరు చేయబడిన ఖాతా నెం.75550500000033**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.17.05.2024** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచికు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.10.04.2024** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.32,73,586.38 పై (అక్షరాల ముప్పై రెండు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల ఎనభై ఆరు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)** మీరు చెల్లింపు చేయు తేది వరకుపైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తుల వివరములు**

**ఆస్తి నెం.1 : శ్రీ మాదరపు సూరిబాబు గారి పేరున కలదు :**
**దాక్యుమెంట్ తేది.03.10.2015 ఎస్.ఆర్.ఓ రాజానగరం**
**దాక్యుమెంట్ నెం.10163/2015** ఆంధ్రప్రదేశ్. తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామ పంచాయితీ, శ్రీరామపురం గ్రామం, ప్లాట్ నెం.32, డి.నెం. 5-586 దగ్గర, సర్వే నెం.823/2 వద్ద గల మొత్తం విస్తీర్ణం 66.66 చ॥గ॥లులోని ఆస్తి. **హద్దులు : తూర్పు** : 30 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు, **పడమర** : ఇతరుల భూమి, **ఉత్తరం** : ఈ ప్లాట్ నెం.32 లోని బి. శ్రీరాములు గారి మిగిలిన స్థలం, **దక్షిణం** : ఈ ప్లాట్ నెం.32 లోని పి. సునీత గారి మిగిలిన స్థలం.

**ఆస్తి నెం.2 : శ్రీ మాదరపు సూరిబాబు గారి పేరున కలదు :**
**దాక్యుమెంట్ తేది.02.07.2018 ఎస్.ఆర్.ఓ రాజానగరం**
**దాక్యుమెంట్ నెం.4318/2018** ఆంధ్రప్రదేశ్. తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల రెవెన్యూ, శ్రీరామపురం గ్రామం, అమరావతి లే-అవుట్ దగ్గర, కెనాల్ రోడ్డు, సర్వే నెం.604/2డి1బి వద్ద గల మొత్తం విస్తీర్ణం 376.35 చ॥గ॥లులోని ఆస్తి. **ఐటమ్ నెం.1 : విస్తీర్ణం 136.26 చ॥గ॥లులోని ప్లాట్ నెం.1 హద్దులు : తూర్పు** : ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.2 యొక్క స్థలం, **పడమర** : ఉల్లి వెంకటేశ్వరరావు & ఇతరులు యొక్క భూమి, **ఉత్తరం** : ఉల్లి వెంకటేశ్వరరావు & ఇతరులు యొక్క భూమి, **దక్షిణం** : కెనాల్ రోడ్డు. **ఐటమ్ నెం.2 : విస్తీర్ణం 150.76 చ॥గ॥లులోని ప్లాట్ నెం.2 హద్దులు: తూర్పు** : ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.3 యొక్క స్థలం, **పడమర** : ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.1 యొక్క స్థలం, **ఉత్తరం** : ఉల్లి వెంకటేశ్వరరావు & ఇతరులు యొక్క భూమి, **దక్షిణం** : కెనాల్ రోడ్డు. **ఐటమ్ నెం.3 : విస్తీర్ణం 89.33 చ॥గ॥లులోని ప్లాట్ నెం.3 హద్దులు : తూర్పు** : ఈ ప్లాట్‌లోని కోనాల భాస్కర రెడ్డి గారి స్థలం, **పడమర** : ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.2 యొక్క స్థలం, **ఉత్తరం** : ఉల్లి వెంకటేశ్వరరావు & ఇతరులు యొక్క భూమి, **దక్షిణం** : కెనాల్ రోడ్డు.

**ఆస్తి నెం.3 : శ్రీ మాదరపు సూరిబాబు గారి పేరున కలదు :**
**దాక్యుమెంట్ తేది.04.06.2018 ఎస్.ఆర్.ఓ రాజానగరం**
**దాక్యుమెంట్ నెం.3533/2018** ఆంధ్రప్రదేశ్. తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్‌చెరువు పంచాయితీ, పాలచర్ల రెవెన్యూ, శ్రీరామపురం గ్రామం, తాడితోట ఏరియా, సాయిబాబా గుడి దగ్గర, ప్లాట్ నెం.8 యొక్క భాగం, సర్వే నెం.821/2, డి.నెం.5-21 వద్ద గల మొత్తం విస్తీర్ణం 100.00 చ॥గ॥లులోని ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఇతరులు యొక్క స్థలం, **పడమర** : ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.7, 8 యొక్క స్థలం, **ఉత్తరం** : మాదరపు సూరిబాబు గారి స్థలం, **దక్షిణం** : లే-అవుట్ ప్లాన్ ప్రకారం 30 అ॥ల వెడల్పు గల రోడ్డు.

**ఆస్తి నెం.4 : శ్రీ మాదరపు సూరిబాబు గారి పేరున కలదు :**
**దాక్యుమెంట్ తేది.12.09.2017 ఎస్.ఆర్.ఓ రాజానగరం**
**దాక్యుమెంట్ నెం.3504/2017** ఆంధ్రప్రదేశ్. తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్‌చెరువు పంచాయితీ, పాలచర్ల రెవెన్యూ, శ్రీరామపురం గ్రామం, వెంకటేశ్వర గుడి దగ్గర, తాడితోట ఏరియా, సర్వే నెం.822, డి.నెం.6/585, 586 వద్ద గల ప్లాట్ నెం.2 లోని విస్తీర్ణం 100 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం.3 యొక్క భాగంలోని విస్తీర్ణం 210 చ॥గ॥లు, మొత్తం విస్తీర్ణం 310.0 చ॥గ॥లులోని ఆస్తి. **హద్దులు : తూర్పు** : ప్లాన్ ప్రకారం 20 అ॥ల వెడల్పు గల రోడ్డు. **పడమర** : ప్లాట్ నెం.3 లోని మిగిలిన స్థలం, **ఉత్తరం** : ప్లాట్ నెం.2 లోని మిగిలిన స్థలం, **దక్షిణం** : గోర్తి నాగ రామచంద్ర మూర్తి గారికి చెందిన ప్లాట్ నెం.3 యొక్క స్థలం.

తేది : 25.06.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## ఘనంగా ముగిసిన సిబిసి యోగా చిత్రప్రదర్శన

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) నగరంలో యోగా విలేజ్ వద్ద నిర్వహిస్తున్న ఐదు రోజుల చిత్ర ప్రదర్శన మంగళవారం ఘనంగా ముగిసింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21నుంచి ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను పార్లమెంట్ సభ్యుడు శ్రీభరత్ లాంఛనంగా ప్రారం భించారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రదర్శనలో యోగాసనాలు వాటి ప్రక్రియలు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఎల్ఈడి తెర వర్చ్యువల్ రియాలిటీ (వీఆర్) వంటి అత్యాధునిక ప్రచార సాధనాలతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. విశాఖ సాగర తీరంలో ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన ఈ యోగా చిత్ర ప్రదర్శనను తిలకించడానికి బీచ్ సందర్శకులు ఆసక్తిచూపారు ఈ ప్రదర్శనలో యోగా నిపుణులు యోగా పై శిక్షణిస్తుండడంతో సందర్శకులు స్థానికులు యోగా సనాలపై మెలుకువలు తెలుసుకున్నారు. ఈ చిత్రప్రదర్శనను సిబిసి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్రచౌదరి పర్యవేక్షణ చేగా సిబిసి విజయవాడ డైరెక్టర్ పి రత్నాకర్ సంచాలకులుగా ఉన్నారు. స్థానికంగా ఈ చిత్రప్రదర్శనను సిబిసి విశాఖపట్నం సహాయ సంచాలకుడు షఫీ మహమ్మద్ గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి రమేష్ చంద్ర శ్రీకాకుళం ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి తారకప్రసాద్ సహకారం అందించారు. ఈ చిత్ర ప్రదర్శన విజ యవంతం కావడానికి సహకరించిన జిల్లా యంత్రాంగం జివిఎంసి అధికారులు ఆంధ్రాయూనివర్సిటీ టీ వీసి, రిజిస్ట్రార్ ఏయూ యోగా విభాగం అధిపతి రమేష్‌బాబు స్థానిక పోలీసులకు సిబిసి అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామీణ వైద్యులు.. వివిధ రోగాలపై అవగాహన కలిగి ఉండాలి

ఆనందపురం, జూన్ 25, ప్రభాతవార్త



గ్రామాలలో వైద్యం చేస్తున్న గ్రామీణ వైద్యులు మనుషు లకు సంబంధించిన వివిధ రకాల రోగాలపై అవగాహన కలిగి ఉండాలని నర్సింగ్ హోమ్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మావతి నాయుడు చెప్పారు. మండలంలోని పెద్ది పాలెం లో గల ఒక ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో పద్మావతి దయా గ్నస్టిక్స్ సహకారంతో వైద్య విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పద్మ వ్రతి నాయుడు మాట్లాడుతూ రోగులను పరీక్షించిన అనంతరం వారికి మెరుగైన వైద్యం అవసరమని భావిస్తే వారిని పెద్ద ఆసుపత్రులకు పంపే ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో అతి తక్కువ ఫీజుతో సేవా భావంతో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యుల గుర్తింపు కోసం పోరాటం చేస్తే తమ సంపూర్ణ మద్దతు వుంటుందని చెప్పారు. ప్రముఖ వైద్యుడు ఎన్ఎల్ రావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ఎలాంటి వైద్య పరమైన సలహాలు కావాలన్నా తమను నేరుగా సంప్రదిస్తే ఉచితంగా అందిస్తామన్నారు వైద్యు లకు క్రమశిక్షణ ,సహనం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు జంగం జోషి గౌరవ సలహాదారు ఎం తిరుపతిరావు,జోనల్ కార్యదర్శి సుగుణేశ్వరి కా్యన్సర్ ఫౌండేషన్ కార్యదర్శి సుగుణేశ్వరి,

## సర్క్యులర్ ఎకానమీపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎయిర్ అండ్ వాటర్ సంస్థ సంయుక్తంగా ఈ ఏడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు అంతర్జాతీయ సదస్సును నిర్వహించ నున్నాయని సదస్సు ఛైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె ఘోష్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా పి పప్పు సదస్సు కన్వీనర్ డాక్టర్ వై ఎల్‌పి తోరణిలతో కలిసి మంగళవారం నిర్వ హించిన విలేకర్లు సమావేశంలో వివరాలను వెల్లడించారు. వివిధ రకాల పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు పట్టణాలు రోజువారి జీవితంలో వినియోగించే ప్లాస్టిక్ ఎలక్ట్రానిక్ వ్యర్దాలు ఆసుపత్రి వ్యర్దాలు వంటివి తిరిగి వినియోగించే రీసైకిలింగ్ పద్దతులతో కొత్త అర్థిక వ్యవస్థను సృష్టించాడాన్ని సర్కు ్యలర్ ఎకానమి అంటారని వారు తెలిపారు. సస్టైనబుల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సరు ్యలర్ ఎకానమి, ఐపిఎల్ఎ గ్లోబల్ ఫోరమ్ 2024 పేరిట జరిగే ఈసందస్సులో 60దేశాల నుంచి వేయి మంది ప్రతినిధులు హాజరు కానున్నారని అలాగే 400వందలకు పైగా పరిశోధన పత్రాలను వివిధ రంగాల నిపుణులు సమర్పంచనున్నారని తెలిపారు. సదస్సులో భాగంగా నవంబర్ 27వ తేదీన స్కూల్ చిల్డ్రన్ కాంగ్రెస్ నిర్వహిస్తున్నమని దీనికి దేశంలోని 600పాఠశాల విద్యార్థులు హాజరుకానున్నరని వెల్లడించారు. వ్యర్థ పదార్థాలు నిర్వహణలో సరికొత్త పద్దతులను వాణిజ్య సమూనాలను ఉపయోగిస్తున్నా పరిశ్రమలకు స్వచ్ఛంద సంస్థలకు ఆవార్డులను అందజేస్తామన్నారు. సదస్సులో భాగంగా పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. గీతంతోకలిసి పలు వ్యర్థ పదార్థాలు నిర్వహణ ప్రాజెక్టులను చేపడతామని ఆయన వెల్లడించారు. ఈసందర్భంగా సదస్సు గోడపత్రికను ప్రత్యేక వెబ్‌సైట్ ను ప్రారంభించారు.్యదర్శి కోన ప్రకాష్, సుధాకర్ రెడ్డి కె.ఎన్‌రావు, కనకారావు రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## విశాఖ టెక్ మహీంద్రా సంస్థలో బి.పి.ఓ ఉద్యోగాలకు ఎంపికలు

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా కలెక్టరు, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక, ఉత్తరాంధ్ర జిల్లాలో గల విద్యార్థినీ విద్యార్థులకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేసపువానిపాలెంలో గల టెక్ మహేంద్రా సంస్థ నుంచి బిపిఓ ఉద్యోగాల ఎంపిక కొరకు ఈనెల 28, 29 తేదీలలో ఉదయం 10 గంటలకు స్థానిక వి ఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తుంది. ఈజాబ్ మేళాను విశాఖపట్నం జిల్లా ఉపాధి కార్యాలయం నోడల్ జవహర్‌నాలెడ్జి సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈజాబ్ మేళా నందు బిపిఓ రంగంలో ఉద్యోగం చేసి స్దిర పడదామనే అసక్తిగల యువతీ యువకులు హాజరుకావచ్చును అభ్యర్థులకు డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయినప్పటికి ఇంగ్లీషు కమ్యూనికేషన్ లో ప్రతిభ గల వారు అర్హులు ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నంలో టెక్ మహైంద్రా సంస్థ నందు పనిచేయాలి టెక్ మమేంద్ర సంస్థ ప్రపంచ స్దాయి కంపెనీ కావున ఈ ఉద్యోగం ద్వారా భవిష్యత్తులో అభ్యర్థులు పొందే నైపుణ్యాల వల్ల ప్రపంచ స్దాయి కెంపెనీలలో మంచి జీతంతో ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందడానికి అవకాశం కలుగుతుంది.

అర్హత ఏదైనా డిగ్రీ పాస్/ఫెయిల్ ప్లస్ ఇంగ్లీషు నందు మంచి కమ్యూనికేషన్ మొత్తం ఖాళీల సంఖ్య 328, సంవత్సరానికి చెల్లించే సిటిసి రూ. 1,67,000/ నుంచి 2,50,000/- అర్హత ప్రతిభ ఆధారంగా వుంటుంది. ఎంపిక విధానం ప్రాథమిక అంచనా, ఎంపిక టెక్నికల్ రౌండ్ ఎంపిక, హెచ్ ఆర్ రౌండ్ ఎంపిక కావున పై అర్హతులు కలిగి ఆసక్తి గల అభ్యర్థులు టెక్ మహైంద్రా సంస్థ వారి హెచ్‌టిటిపిఎస్//మీ-క్యూఆర్.కమ్/ఎన్ఐవిఎక్స్ ఎక్స్‌సిపిఎక్స్ లింకునందు తమ పేర్లు వివరాలను ఈనెల 28 సాయంత్రం 5గంటల లోపు నమోదు చేసుకొని ఆన్‌లైన్ లో సబ్మిట్ చేయాలి అలా నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే ఎంపిక ప్రక్రియలో పాల్గొనుటకు అర్హులు లేనిచో ఈ ఇంటర్వ్యూలలో పాల్గొనుటకు అవకాశం ఉండదు.అభ్యర్థులు ఆయా జిల్లాలో గల ఎంప్లాయి మెంటు ఎక్స్చేంజిలలో ఆన్‌లైన్‌లో హెచ్‌టిటిపిఎస్://ఎంప్లాయిమెంట్.ఏపి.జీవోవి.ఇన్ వెబ్ సైటు నందు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలసినది గా కోరారు అనంతరం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె మయూర్ అశోక్ పోస్టర్‌ను రిలీజ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి సిహెచ్ సుబ్బారెడ్డి. కృష్ణా కాలేజీ ప్రిన్సిపల్ ఐ విజయబాబు జెకెసి కోఆర్డినేటర్ జి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

### వలంటీర్ల నియామకంలో

## పార్టీ బూత్ ఇంచార్జిలను నియమించాలి

### టిడిపి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి యడవల్లి భాస్కర్

కూనవరం, జూన్ 25, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన బూత్ ఇంచార్జిలను వాలంటీర్లగా నియమించడం మంచిదని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి యడవల్లి భాస్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లా కూనవరంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్ధానంలో భాగంగా జూలై 1న ఫించన్ దారులు ఏడువేల రూపాయలు అందుకోనున్న సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు. తర్వాత మండల పార్టీ అధ్యక్ష కార్యదర్సులు బరపాటి ప్రకాశరావు, పొడియం అప్పారావులు మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కలిసి కట్టుగా పనిచే యడం వలన మండలంలో 15 వందల మెజారిటీని సాధించడం జరిగిందని అన్నారు. అలాగే ఎన్నికల వేళ పార్టీలో విశేష కృషి చేసిన బూత్ యూనిట్లకు, గ్రామశాఖలకు, మరియు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలను తెలియజేశారు. అలాగే రాబోయే రోజుల్లో పార్టీని ఇంకా బలోపేతంగా తయారు చేసి మండలంలోని 16 పంచా యతీల్లో కూడా బలమైన శక్తిగా తయారు చేసేందుకు అందరం సమిష్టిగా కృషిచేయాలని అన్నారు. అలాగే పార్టీలో క్రమశిక్షణతో ప్రతీ ఒక్కరూ కార్యకర్త కలిగి ఉండాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని కూడా అన్నారు. ఈ సమావేశానికి రైతు సంఘ నాయకులు తోటకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి మోసం రాము, వీరమల్లు సుశీల్, చదలవాడ శివ, దాసరి నాగేశ్వర రావు, మీడియా కోఆర్డినేటర్ రసూల్ 25 మంది బూత్ ఇంచార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులు, దివ్యాంగుల బస్‌పాస్‌లకు దరఖాస్తుల స్వీకరణ

కూనవరం, జూన్ 25, ప్రభాతవార్త :



అల్లూరిజిల్లా మండల కేంద్రమైన కూనవరంలో మంగళవారం ఎఎస్‌డిఎస్ సంస్థ మరియు ఎపిఎస్‌ఆర్టీసీ గోకవరం డిపో ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మరియు దివ్యాంగులకు బస్ పాస్‌ల కొరకు ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 83 మంది పాఠశాల విద్యార్థులు, 43 మంది దివ్యాంగులు బస్ పాస్‌ల కొరకు ధరఖాస్తులు చేయడం జరిగింది. అలాగే విద్యార్థుల మినీ పాస్ కొరకు 38 మంది ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్టీసి మార్కెటింగ్ మెంబర్ ఎంఎంఎస్ నల్ల వీర్రాజు సామాజిక కార్యకర్త ఎంవివి రాజు, ఎస్‌డిఎస్ దివ్యాంగుల కోఆర్డినేటర్ రవి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు

1) శ్రీ బొగ్గు శ్రీనివాసరావు, డోర్ నెం. 36-92-299, జై భారతీనగర్, కంచరపాలెం, విశాఖపట్నం-530008, కో-అప్లికెంట్ : శ్రీమతి బొగ్గు శివమోహన తులసి, డోర్ నెం. 36-92-299, జై భారతీనగర్, కంచరపాలెం, విశాఖపట్నం-530008.

డియర్ సార్/మేడమ్

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ బొగ్గు శ్రీనివాసరావు గారికి చెందిన అస్తులు అమ్మకం.**

1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. 30-12-2022న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్థులను అధీకృత అధికారి వారు 08-03-2023 న స్వాధీన పరుచుకున్నారు.
2. సెక్యూర్డ్ ఆస్థులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్థులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్థిని మీరు విడిపించుకోవచ్చును.

**స్థిరాస్థి వివరాలు :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ మరియు విశాఖపట్నం రెవెన్యూ డివిజన్, కంచరపాలెం, టి.యస్ నెం. 32, నూకాంబ టెంపుల్ దగ్గర, జై భారత్‌నగర్, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 63266,డోర్ నెం. 36-92-299 కలిగిన 108.47 చ॥గ॥లు లేదా 90.70 చ॥మీ॥ల గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో కూడిన ఆర్‌సిసి స్లాబ్ భవనం. **హద్దులు** : తూర్పు : సి.సి.రోడ్, దక్షిణం : దీప్‌కుమార్ కొంగ్రాన గారికి చెందిన ఇల్లు, పడమర : కాపుగంటి ఈశ్వరరావు గారికి చెందిన ఆస్థి, ఉత్తరం : సి.సి.రోడ్.

తేది. 20-06-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు

**ఋణగ్రహీత :** (1) **మెసర్స్ అనంత్ ప్రమోటర్స్ & ఫిన్‌కాన్ ప్రైవేట్ లిమిటెడ్,** రిజిస్టర్డు ఆఫీస్ : ఫ్లాట్ నెం.9, 3వ అంతస్తు, డి-73, బంగూర్ అవెన్యూ, కోల్‌కత్తా-700055. (2) **మెసర్స్ అనంత్ ప్రమోటర్స్ & ఫిన్‌కాన్ ప్రైవేట్ లిమిటెడ్,లోకల్ ఆఫీస్ :** 1) సత్యసూర్య కాంప్లెక్స్, 4వ అంతస్తు, ఆర్.టి.సి.కాంప్లెక్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530039. డోర్ నెం. 4-66-1/2/1, లాసెన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. **డైరెక్టర్లు / హామీదారులు : 3) శ్రీ చంద్రకాంత్ నంగెలియా** తండ్రి లేటు నంద నంగెలియా, డి.నెం. 4-66-1/2/1, మెయిన్ రోడ్, లాసెన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (4) **శ్రీమతి అను దేవి అగర్వాల్,** డి.నెం. 4-69-27, మెయిన్ రోడ్, లాసెన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (5) **శ్రీ కపిల్ సేతి,** ఎ-393, సరితా విహార్, న్యూఢిల్లీ-110044, (6) **శ్రీ చిరంజీవి లాల్ అగర్వాల్,** డి.నెం. 4-69-27, మెయిన్ రోడ్, లాసెన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017

డియర్ సార్/మేడమ్

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు శ్రీ చిరంజీవి లాల్ అగర్వాల్ గారికి చెందిన అస్తులు అమ్మకం.**

1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. 31-08-2017న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్థులను అధీకృత అధికారి వారు 16-07-2018 న స్వాధీన పరుచుకున్నారు.
2. సెక్యూర్డ్ ఆస్థులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్థులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్థిని మీరు విడిపించుకోవచ్చును.

**స్థిరాస్థి వివరాలు :** విశాఖపట్నం మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, పెదవాల్తేరు గ్రామం, టి.డి.నెం. 1, ఎస్.నెం. 23, అసెస్‌మెంట్ నెం. 100002/20630, డోర్ నెం. 4-69-12 (7), ఫ్లాట్ నెం.15, తూర్పు భాగం కలిగిన మొత్తం 5851/2 చ॥గ॥ల లేదా 489 చ॥మీ॥ల స్థలంలో 66 చ॥గ॥లు లేదా 54.348 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు భాగంతో ప్రగతిన్ శివాని అపార్ట్‌మెంట్, 3వ అంతస్తులో 1900 చ॥అ॥ల ఫ్లాట్ నెం. 4ఎ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ శ్రీ చిరంజీవి లాల్ గారికి చెందినది

తేది. 20-06-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు

**ఋణగ్రహీత : మెసర్స్ ఆరెంజ్ మీడియా, రిజిస్టర్డు ఆఫీస్ :** ఫ్లాట్ నెం. 101, సుక్షేత్ర బీచ్ ఫ్రంట్, సెనోరా బీచ్ రిసార్ట్స్ గేట్ ఎదురుగా, ఎండాడ గ్రామం, విశాఖపట్నం-530045. **డైరెక్టర్లు / హామీదారులు : (1) శ్రీ పిన్నమరాజు బివిఎస్‌సి శ్రీనివాసరాజు,** తండ్రి సూర్యనారాయణరాజు, ఫ్లాట్ నెం. 311, మూడవ అంతస్తు, అక్షయ పెబుల్స్ బే అపార్ట్‌మెంట్స్, చినవాల్తేరు, విశాఖపట్నం-530017. (2) **శ్రీ పిన్నమరాజు బివిఎస్‌సి శ్రీనివాసరాజు,** తండ్రి సూర్యనారాయణరాజు, ఫ్లాట్ నెం. 101, సుక్షేత్ర బీచ్ ఫ్రంట్, సెనోరా బీచ్ రిసార్ట్స్ గేట్ ఎదురుగా, ఎండాడ గ్రామం, విశాఖపట్నం-530045. (3) **ఉద్దండం అప్పారావు,** తండ్రి యు.కొండయ్య, డి.నెం. 1-13, పెనుగొల్లు గ్రామం, ఎస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా, పిన్-5310055

డియర్ సార్/మేడమ్

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు ఉద్దండం అప్పారావు గారికి చెందిన అస్తులు అమ్మకం.**

1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. 03-10-2018న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్థులను అధీకృత అధికారి వారు 05-01-2019 న స్వాధీన పరుచుకున్నారు.
2. సెక్యూర్డ్ ఆస్థులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్థులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్థిని మీరు విడిపించుకోవచ్చును.

**స్థిరాస్థి వివరాలు :** విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ఎస్ రాయవరం మండలం, పెనుగొల్లు రెవెన్యూ గ్రామం & పంచాయితీ, RDO జారీ చేసిన రెవెన్యూ రికార్డుల ప్రకారం పాత సర్వే నెం. 82/2బి, కొత్త సర్వే నెం. 82/2బి3,Dis No. 409/2016/IDT/ తేది. 09-08-2016 కలిగిన ఎకరా 0.59 సెంట్లు లేదా 2855.6 చ॥గ॥లు లేదా 2387.65 చ॥మీ॥ల స్థలం శ్రీ ఉద్దండం అప్పారావు గారికి చెందినది.

తేది. 20-06-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియజేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు

(1) **మెసర్స్ డెక్కన ఇస్పాత్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీస్ :** 21, శ్రీకర్ బే లైన్, సోనీ హౌస్, కోల్‌కత్తా-700007. (2) **మెసర్స్ డెక్కన ఇస్పాత్ లిమిటెడ్, లోకల్ ఆఫీస్ :** మూడవ అంతస్తు, సత్య సూర్య కాంప్లెక్స్, ద్వారకానగర్, విశాఖపట్నం. **కో-ఆబ్లిగెంట్ / హామీదారులు / తనఖాదారు (లు) : (3) శ్రీ అరికిరేవుల నారాయణమూర్తి,** డి.నెం.4-46-1/2, మెయిన్ రోడ్డు, పెదవాల్తేరు కాలనీ, విశాఖపట్నం. (4) **శ్రీ అశోక్‌కుమార్ జోషి,** 73, డి.బ్లాక్, బంగూర్ అవెన్యూ, కోల్‌కత్తా, వెస్ట్ బెంగాల్, (5) **శ్రీ సంజయ్‌దాస్,** నెం. 139/2, ప్రతిభా స్కూల్, సబ్బవరం, విశాఖపట్నం. (6) **శ్రీ చిరంజీవి లాల్ అగర్వాల్,** డి.నెం.4-69-27, లాసెన్స్‌బే కాలనీ, విశాఖపట్నం-530017. (7) **శ్రీ కపిల్ సేతి,** ఎ,393, సరితా విహార్, న్యూ ఢిల్లీ-110044. (8) **మెసర్స్ ట్రువుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ,** రిజిష్టర్డు ఆఫీస్ : 9-19-56/3, రెండవ అంతస్తు, సిబియమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం. (9) **మెసర్స్ డెక్కన్ వీనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ,** రిజిష్టర్డు ఆఫీస్ : అసకపల్లి గ్రామం, సబ్బవరం మండలం, విశాఖపట్నం

డియర్ సార్/మేడమ్

**విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంకు బకాయి మొత్తము వసూలు చేయుట కొరకు మెసర్స్ డెక్కన్ వీనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన అస్తులు అమ్మకం.**

1. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములను నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది. 03-10-2017న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్థులను అధీకృత అధికారి వారు 16-07-2018 న స్వాధీన పరుచుకున్నారు.
2. సెక్యూర్డ్ ఆస్థులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులు తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్థులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్థి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు చెల్లించినచో, ఆస్థి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు మరియు సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ ఆస్థిని మీరు విడిపించుకోవచ్చును.

**స్థిరాస్థి వివరాలు :** మెసర్స్ డెక్కన్ వీనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంజీవ్ అగర్వాల్ తండ్రి చిరంజీవిలాల్ గారికి చెందిన ఆస్థి : జీవియమ్‌సి, విశాఖపట్నం, ద్వారకానగర్, వార్డు నెం.15, అల్లిపురం వార్డు, టి.యస్ నెం. 653 నుండి 683 ప్లాట్‌నెం. 264ఎ మరియు 269ఎ, డోర్ నెం. 48-19-1-1/103 లో మొత్తం 63 చ॥గ॥ల (6+29+28) అవిభాజ్యపు అనిర్దేశపు భాగంతో "శ్రీ సత్య సూర్య కాంప్లెక్స్" మూడవ అంతస్తులో 2196 (259+995+942) చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ సౌత్ బిల్డింగ్ సొసైటీ, చందు స్వీట్స్ పైన, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర.

తేది. 20-06-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

# రైతులకి అవగాహన సదస్సు



బాడంగి, జూన్ 25, ప్రభాతవార్త

రేజేరు రైతుభరోసా కేంద్రంలో వరి విత్తనాలుకి సూడోమోనస్‌తో విత్తనశుద్ది కార్యక్రమం మీద రైతులకే అవగాహన కార్యక్రమం వ్యవసాయ సహయకులు వాడాడ సాయికుమార్ నిర్వహించారు. విత్తనశుది చేసి వరివిత్తనాలు వేసుకోవడం వల్ల వరి పంటలో వచ్చే అగ్గి తెగులు, పాము పొడ, కుళ్ల తెగుళ్ళు నుంచి ముందుస్తు రక్షణ ఉంటుందని తెలిపారు. విత్తనశుద్దికి అవకాశం లేని నారు తీసి సమయంలో నారు కట్టలు సూడోమోషన్ ద్రావణంలో ముంచి నారు శుద్ద కూడా చేసుకోవచ్చుని తెలిపారు. సూడోమోషన్‌తోనే కాకుండా ఒక కిలో వరి విత్తనాలకి మూడు గ్రాములు కార్బనిజం అనే మందుతో విత్తనశుద్ది నివారణ చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి...

కొత్తవలస, జూన్ 25, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కొత్తవలస పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సీతల్‌వర్మ తెలిపారు. వర్షకాలం కాబట్టి ఇప్పటి నుంచి అక్టోబర్ వరకు ఈ 4 నెలలు సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని నీటి కలుషితం వలన, నీటి నల్వాలు కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం కారణంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంల్లో ఇంటింటికి సందర్శనలు చేయాలని పంచాయతీ వారి ద్వారా ముఖ్యంగా ఓవర్‌హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించటం, ప్రతి రోజు క్లోరినేషన్ జరిగేవిధంగా చూడలన్నారు. మంచినీటి ట్యాంకులు వద్ద పైపుల్లో నీరు లీకులు లేకుండా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి కేఉలు రికార్డు అయినా వెంటనే సంబందిత వైద్యాధికారుకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ ఒ కృష్ణ పిహెచఎన్ రమణమ్మ, సూపర్‌వైజర్లు బేబిరాణి, సూరిదేముడు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎ.ఎన్.ఎంలు ఆశాకార్యకర్తఉ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు రూ.25వేలు విరాళం

రామభద్రపురం, జూన్ 25, ప్రభాతవార్త



కొట్టక్కి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ సహయకురాఇగా పని చేస్తున్న వి.ఎస్.సుధా రాణి పాఠశాలకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ (మైక్‌సెట్) కొనుగోలు నిమిత్తం 25 వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావాడ బాస్కరరావుకి విరాళంగా అందజేయడం జరిగింది. పాఠశాల అసెంబ్లీ పాఠశాలలో జరిగే ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని గుర్తించిన ఆమె ఈ విరాళాన్ని అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది ఎంతగానో ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలలో ఆణిముత్యాలు

బలిజిపేట, జూన్ 25, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ బైపిసి నుంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఈ సంవత్సరం ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా వృత్తి విద్యాధికారి మంజుల వీణ చేతుల మీదుగా పురస్కారాల అందజేశారు. ఈ సందర్భంగా మంజుల వీణ మాట్లాడుతూ ఈ తరంలో ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు నడుస్తున్నాయని సగర్వంగా చెబుతున్నామన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఒకప్పుడు చిన్నచూపు ఉండేదన్నారు. ఇప్పుడు అవి ఇలా కాకుండా కార్పొరేట్ కళాశాల దీటుగా పని చేస్తున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జ్యోతి అన్నారు. అన్ని వసతులతో కూడుకున్నటువంటి బలిజిపేట ప్రభుత్వ కళాశాల ఉందని కొనియాడారు. పురస్కారాలు అందుకునన విద్యార్థినీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, నాట్ టీచింగ్ ప్లాన్ పాల్గొనానరు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన రంజిత్‌కుమార్

కురుపాం, జూన్ 25, ప్రభాతవార్త

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌కు కురుపాం మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్ సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో 4వ బ్లాక్ రూమ్‌లో 208లో ఐటి, విద్యా ఆర్జీడీ శాఖల మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కలిసి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గ పరిస్థితి వివరించారు.

# ఎస్పీ చేతుల మీదుగా అవార్డు గ్రహీత : ఎస్ఐ



బలిజిపేట, జూన్ 25, ప్రభాతవార్త

బలిజిపేట స్థానిక ఎస్.ఐకు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ చేతులు మీదుగా అప్రియేషన్ అవార్డు అందు కున్నట్లు విలేకర్ల సమావేశంలో స్థానిక ఎస్.ఐ పాపారావు తెలిపారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో, ఓట్లు లెక్కింపు కార్యక్రమంలో తన విధులను సక్రమంగా నిర్వర్తించినందుకు మండలంలో వివిధ గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు అసంఘటిత చర్యలు లేకుండా చూసినందుకు ఈ అవార్డు ప్రదానం చేశారని విలేకర్లకు తెలిపారు. ఈ అవార్డు అందుకున్నందుకు స్థానిక బలిజిపేట పోలీసు స్టేషన్ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మీ జీవితాన్ని నాశనం చేసిన మాదక ద్రవ్యాలు జోలికి వెళ్లొద్దు..



మెంటాడ, జూన్ 25, ప్రభాతవార్త

జీవతాన్ని నాశనం చేసి మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని ఆంద్ర ఎస్.ఐ బి.దేవి అన్నారు. మంగళవారం మెంటాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద మాదక ద్రవ్యాలు వినియోగం వాటి అనార్ధలపై కూడలి వద్ద అవగాహన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. అలాగే ఫోక్స్ సైబర్ నేరాలపై అవగామన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంద్ర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డా.బి.ఆర్. అంబేద్కర్

విజయనగరం, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం మూడు గంటలకు కలెక్టరేట్ చేరుకున్న ఆయనకు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్ని రంగాల్లో అభివృద్ధి పదాన నడిపిస్తానని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు తీసుకెళతానన్నారు. గతంలో తాను జిల్లాలో వివిధ హోదాల్లో పని చేశానని, జిల్లా పరిస్థితులపై కొంతవరకు అవగాహన ఉందని కలెక్టర్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఒ ఎస్.డి అనిత, వివిధ శాఖాధికారులు, అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# పలకరించిన తొలకరి జల్లు ... పులకరించిన రైతన్నలు, ప్రజలు

లక్కవరపుకోట, జూన్ 25, ప్రభాతవార్త



రైతన్నలకు ఎంతో ఉపయోగపడే తొలకరి జల్లు ఎల్.కోట మండలంలో కురియడంతో రైతన్నలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ పంటలు వేసేందుకు అనువైన కాలంలో సరిపడా వానలు సక్రమంగా కురిస్తే రైతుకు అనుకున్న సమయంలో పంట చేతికి వస్తుంది. గత కొన్ని రోజులుగా అప్పుడప్పుడు వర్షం కురుస్తుండటంతో విత్తనాలు మొలకెత్తేందుకు ఈ వర్షం ఎంతో ఉపయోగకరం. అధిక వర్షం కురిస్తే విత్తనాలు నీటిలో తేలిపోతాయి. ఏదిఏమైన ఈ ఏడాది వేసవి వేడి యాభై దాటి పోవడంతో ప్రజలు వేసవి తాపాన్ని తట్టుకోలేక చాలా ఇబ్బంది పడ్డారు. ఇప్పటికి ఉక్కపోతతో సతమతమవుతున్నారు. ఈ తరుణంలో మంగళవారం ఓ మోస్తరు వర్షం ఎల్.కోటలో కురిసింది. దీంతో పిల్ల పెద్ద కొంత ఊరట చెందారు. అయితే పగటిపూట ఉష్ణోగ్రతలు ప్రజల్ని కొంత చిరాకుకు గురి చేస్తున్నాయి. వాతావరణాన్ని మనం కాపాడుకునే ప్రయత్నం చేయకపోతే భవిష్యత్‌లో మరింత వేడిని ఉక్కపోతను అనుభవించక తప్పదు.

# చాలీచాలని మధ్యాహ్న భోజనం .. పర్యవేక్షణ లేని అధికారులు

బొబ్బిలి, జూన్ 25, ప్రభాతవార్త



విద్యార్థులు డ్రాపౌట్స్ నిర్మూలనకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. పర్యవేక్షణ సక్రమంగా చేయకపోవడం, నిర్వాహకులు దీర్ఘకాలంగా పాతుకు పోవడంతో పథకం గాడితప్పుతోంది. మహిళా సంఘానికి చెందిన ఒకే గ్రూపు ధీర్ఘకాలంగా కొనసాగడంతో ఈ పరిస్థితి నెలకుంటుందనడంలో అతిశయోక్తి లేదు. మొన్న కలవరాయి ఉన్నతపాఠశాలలో ,నేడు పిరిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు. పిరిడి పాఠశాలలో 250మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండుగా మధ్యాహ్న భోజనం చేసినవారు 60మంది ఉన్నారు. ప్రధానోపాధ్యాయడు మొహనరావుకు ఈ విషయం 'ప్రభాతవార్త' అడుగుగా సరిపడ బియ్యం, తదిర కూరగాయలు అందజేస్తున్నానన్నారు. ఈ భోజనం తయారీలో ఈయన కొంత మిగిల్చి వండటంతో విద్యార్థులకు బోజనం చాలడటం లేదని అక్కడ విద్యార్థులకు అంటున్నారు. ఏదిఏమైనా విద్యార్థులు ఖాళీ ప్లేట్లతో రోడ్డెక్కారు. అధికారులు ఎప్పుడు కప్పుడు పర్యవేక్షణ చేస్తే ఈ పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదంటున్నారు కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు. ఇలా పర్యవేక్షణ లోపమే విద్యార్థుల పాలిట శాపంగా పరిణమిస్తోంది పథకం అపహస్యం పాలవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. .

# ఇస్కాన్ సిటీ వద్ద తాగునీటి కుళాయి ఏర్పాటు

నెల్లిమర్ల, జూన్ 25, ప్రభాతవార్త



నెల్లిమర్ల మిమ్స్ కూడలి ఎదురుగా ఉన్న ఇస్కాన్ సిటీ వద్ద విజయనగరం రోటరీ క్లబ్ ప్రతినిధులు పాదచారులు, వాహన చోదకుల కోసం ఆర్ఓ ప్లాంట్‌ను, తాగు నీటి కుళాయిని ఏర్పాటు చేశారు. ఈ కుళాయిని 'నీతాయి సేవ' పేరిట ఇస్కాన్ ప్రతినిధి మాతాజీ లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగు నీటి కుళాయిని పాద చారులు, వాహన చోదకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రోటరీక్లబ్ అధ్యక్షురాలు కృష్ణ శాంతితో పాటు ప్రతినిధులు డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం.పద్మకుమారి, మేఘరాజ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై మహిళలకు వెబినార్ సదస్సు

నెల్లిమర్ల, జూన్ 25, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవెలప్‌మెంటు శాఖ ఆధ్వర్యంలో మూడు కొత్త చట్టాలపై వెలుగు కార్యాలయంలో మహిళలకు వెబినార్ సదస్సు ద్వారా మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ వెబినార్ సదస్సులో నెల్లిమర్ల వెలుగు కార్యాలయం నుంచి ఎపిఎం లోపింటి సత్యానారాయణ, ఎఫ్‌పిఒ గురుమూర్తి, సిసిలు సత్యవతి, విజయలక్ష్మి, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, వివిధ గ్రామాలకు చెందిన పలువురు మహిళా ప్రతినిధులు హాజరయ్యారు

# మంత్రి రామానాయుడును కలిసిన ఎమ్మెల్యే లోకం మాధవి



## పలు సమస్యలపై నివేదిక

నెల్లిమర్ల, జూన్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును నెల్లిమర్ల ఎంఎల్ఎ లోకం నాగమాధవి అమరావతిలోని ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నెల్లిమర్ల నియోజక వర్గంలోని పలు సాగునీటి కాలువల పరిస్థితి, పూర్తి కావాల్సిన నీటి ప్రోజెక్టులు, తోటపల్లి కాలువ దుస్థితిల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు అలాగే ఏళ్ల తరబడి కొనసాగుతున్న తారక రామ తీర్థ సాగర్ రిజర్వాయర్ పనులు గురించి కూడా ఆమె మంత్రి రామానాయుడుకు సమగ్రంగా వివరించారు. ఈ ప్రోజెక్టు విషయంలో గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆమె పేర్కొన్నారు. నియోజక వర్గ ప్రజలకు తాగునీరు, సాగు నీరు అందించే లక్ష్యం దిశగా మంత్రి రామానాయుడుతో చర్చించినట్లు ఆమె తెలిపారు.

# సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన బంగార్రాజు

నెల్లిమర్ల, జూన్ 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ క గ్రోతు బంగార్రాజు ముఖ్యమంత్రి కార్యాల యంలో సోమవారం రాత్రి కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కలయికలో పలు ఆంతరంగిక విషయాలు చంద్రబాబు మాట్లాడినట్లు సమాచారం. నియోజక వర్గంలో పార్టీ పరిస్థితులపై ఆరా తీసినట్లు చెబుతున్నారు. నిరంతరం ప్రజల్లోనే ఉండాలని బంగార్రాజుకు చంద్రబాబునాయుడు సూచించినట్లు తెలిసింది.

# గ్రామదేవతకి మొక్కులు చెల్లించిన అర్జివలస గ్రామస్తులు



చీపురుపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కిమిడి కళావెంకటరావు గెలవాలని అర్జి వలస గ్రామస్తులు భగీరథ అమ్మవారికి మొక్కుకున్న సందర్భంగా మంగళవారం ఆర్జివలస గ్రామస్తులు భగీరథ అమ్మవారికి దర్శించుకుని ఆ మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్‌నాయుడు భగీరథ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శనపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైపిపి పాలనలో తెలుగుదేశం నాయకులుగా తాము ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించాలంటూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలంటూ తాము మొక్కుకున్న మొక్కులను అమ్మవారు తీర్చినందుని నేడు ఈ ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తనయుడు మల్లిక్ నాయుడు హాజరు కావడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు అలజంగి నాగం పేట తదితర గ్రామాల కార్యకర్తలు, గ్రామస్తులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు

లక్కవరపుకోట, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలో గత రెండు రోజులుగా సర్పంచ్ కె.పార్వతి, కార్యదర్శి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. డ్రైనేజిలను శుభ్రపరచడంతో పాటు చెత్తసేకరణ చేపడుతున్నారు. గత కొన్ని రోజులలో కురిసిన వానలకు బీసీ కాలనీలోని కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో బుధవారం డ్రైనల్లో చెత్తను తీసి గురువారం దానిని వ్యాన్ ద్వారా వేరే చోటుకు తరలించారు. నిత్యం క్రమం తప్పకుండా ఇలా పారిశుద్ధ్య పనులు చేపట్టకపోతే మురుగునీరు చెత్త కాలువల్లో వీధుల్లో పేరుకుపోయి దోమలు, ఈగలు వ్యాప్తిస్తాయి కాబట్టి క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఒక ఏనుగు మిస్సింగ్ .. ఇంకో ఏనుగు మృతి



గరుగుబిల్లి, జూన్ 25, ప్రభాతవార్త

తోటపల్లి కర్రల డిపో సమీపంలో ఏనుగు మృతి చెందినట్లు సమాచారం. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏనుగు మృతి చెందినట్లు అక్కడ గ్రామస్తులు అంటున్నారు. మనుషుల ప్రాణాలు, ఆస్తి నష్టం ఎలానూ కాపాడలేక పోతున్నారు. కనీసం జంతువుల ప్రాణాలైన కాపాడలేకపోతే ఎలా అని గ్రామస్తులు అగ్రహం చెందుతున్నారు. ఏనుగులు హల్ చేసేటప్పుడు సరైన ప్రణాళికను రచించి వాటిని రక్షించేందుకు ప్రయత్నాలు అటవీశాఖ అధికారులు చేయడం లేదని వారంటున్నారు. ఏదిఏమైనా వన్య ప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# కళాకు శుభాకాంక్షలు తెలిపిన మహిళా సంఘ సభ్యులు

గరివిడి, జూన్ 25, ప్రభాతవార్త



ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావుకి గరివిడి లక్ష్మీబాయి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అద్యక్షురాలు బోగాపురపు శ్రీదేవి, సభ్యులు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి మహిళా సాధికారతకు పాటు పడతానని ఈ సందర్భంగా కళా పేర్కొన్నారు. కాగా మండల పరిషత్ అభివృద్ది అధికారి మధుసూధనరావు సిబ్బంది కూడా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ఉన్నారు.

# మంత్రి నిమ్మల రామనాయుడుని కలిసిన ఎమ్మెల్యే లోకం మాధవి



భోగాపురం, జూన్ 25, ప్రభాతవార్త

నేడు సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామునాయుడు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే లోకం మాధవి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గం లోని పలు సాగునీటి కాలువలు పరిస్థితి, పూర్తి కావాలిసన పలు నీటి ప్రాజెక్టులు, తోటపల్లి కాలువ దుస్థితి, గత ఐదేళ్ళుగా తారక రామ తీర్థ సాగర్ ప్రాజెక్టుని గత ప్రభుత్వం పెడ చెవిన పెట్టి వైనం, చంపావతి, గోస్తనీ నదుల అనుసంధానం ద్వారా నియోజకవర్గ ప్రజలకి తాగనీరు సాగునీరు అందించే లక్ష్యం దిశగా మంత్రి రామునాయుడుతో చర్చలు జరిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట , జూన్ 25, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ బేటీలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్కీరించిన సందర్భంగా పలు ఫైల్స్‌పై తొలి ఐదు సంతకాలు చేయడం జరిగిందని ఈ ఐదు సంతకాలను క్యాబినెట్ ఆమోదించిన సందర్భంగా ఎల్.కోటలోని టీడీపీ కార్యాలయంలో మంగవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ళ తరబడి చూసిన ఎదురు చూపులకు ఫలితం దక్కిన శుభ సందర భంగా 16,347 పోస్టులతో కూడిన మెగా డిఎస్సీకే ఆమోదం ప్రజా వ్యతిరేక చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా నెలకు పెన్షన్ నాలుగు వేల రూపాయలు పెంపు నిరుపేదలకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల పున: ప్రారంభం తదితర వాటిపై సంతకాలు చేయడం హర్షణీయమన్నారు. ఎల్.కోట మాజీ ఎంపిపి కొల్లి రమణమూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జి పొట్నూరు వెంకటరత్నాజీ, విశాఖ పార్లమెంటు తెలుగుయువత ఉపాధ్యక్షుడు లెంక శ్రీను, విశాఖ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి విగ్రోతు శివాజీ పాల్గొన్నారు.



# ఘనంగా గ్రామ శ్రీ పైడిమరమ్మ పండుగ

కురుపాం, జూన్ 25, ప్రభాతవార్త

కురుపాంలో ఘనంగా గ్రామ దేవత శ్రీ పైడి మరమ్మ అమ్మవారి సంబరాలు జరు గుతున్నాఇ. మంగళవారం పైడి మారమ్మ ఘటాన్ని అమ్మవారి గుడి వద్ద తీసుకుని వచ్చి దింపడం జరిగింది. గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో ఉదయం నుంచి భక్తులు పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మవారిని అనుపు కార ్యక్రమం జరుగుతుంది. పగటి వేషాలు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు.

# ఉత్తమ సేవలు అందించిన ఎస్ఐకు అవార్డు ప్రదానం



పాచిపెంట, జూన్ 25, ప్రభాతవార్త

ఇటీవల జరగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ సేవలందించి వృత్తి దర్మాన్ని సక్రమంగా నిర్వహించిన పాచిపెంట సబ్‌ఇన్‌స్పెక్టర్ నారాయణరావుకు మంగళవారం పార్వతీ పురం మన్యం జిలా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ప్రశంసాపత్రం అంద జేశారు. ఆయనకు అవార్డు రావడంతో మండలంలో పలువురు అధికారు, ప్రజాప్రతి నిధులు ప్రజలు అభినం దనలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
APGVB
కొత్త అగ్రహారం బ్రాంచ్, కొత్త అగ్రహారం, సంతపేట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535001

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీమతి బగ్గం సూర్యకళ,** భర్త: కిరణ్ కుమార్, ఫ్లాట్ నెం.164, డోర్ నెం.1-158-164, అలకనంద కాలనీ, ఎస్.బి.ఐ.ఎల్.సి. ఎటిఎమ్ లేన్, కంటోన్మెంట్, విజయనగరం - 535003 **(దరఖాస్తుదారు). 2. శ్రీ బగ్గం కిరణ్ కుమార్,** తండ్రి: రామరాజు, ఫ్లాట్ నెం.164, డోర్ నెం.1-158-164, అలకనంద కాలనీ, ఎస్.బి.ఐ.ఎల్.సి. ఎటిఎమ్ లేన్, కంటోన్మెంట్, విజయనగరం - 535003 **(సహ-దరఖాస్తుదారు). (కొత్త అగ్రహారం బ్రాంచి : హెచ్ఎల్ ఖాతా నెం. 73158093017 & 73194631248)** వారు **తేది.03-04-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.23,73,783/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) + **తేది: 04-04-2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా **తేది.03-04-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు మరియు హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది.20-06-2024**న దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 03-04-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.23,73,783/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) + **తేది: 04-04-2024** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు - షెడ్యూలు "సి"**

**1వ షెడ్యూలు :** విజయనగరం జిల్లా మరియు విజయనగరం వెస్ట్ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో, కనపాక, పైడిమాంబ కాలనీ లే అవుట్ వద్ద ఫ్లాట్ నెం.31 మరియు 32, సర్వే నెం. 5/12, 13,14,37 భాగం లోని 533.33 చ॥గ॥లు (445.84 చ॥మీ॥లు) ఖాళీ స్థలం మొత్తంలో 27 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణం గల ఆస్తి కొలతలు, విస్తీర్ణం మరియు హద్దులు దిగువ ఇవ్వబడినవి. **ఫ్లాట్ నెం.31 కొలతలు : తూర్పు నుండి పడమర :** 40 అ॥లు (12.20 మీ॥లు), **మరియు ఉత్తరం నుండి దక్షిణం :** 60 అ॥లు (18.30 మీ॥లు). **విస్తీర్ణం : 266.66 చ॥గ॥లు (222.92 చ॥మీ॥లు). ఫ్లాట్ నెం.32 కొలతలు : తూర్పు నుండి పడమర :** 40 అ॥లు (12.20 మీ॥లు), **మరియు ఉత్తరం నుండి దక్షిణం :** 60 అ॥లు (18.30 మీ॥లు). **విస్తీర్ణం : 266.66 చ॥గ॥లు (222.92 చ॥మీ॥లు).**

**పైన తెలిపిన రెండు ఫ్లాట్ల మొత్తం విస్తీర్ణం 533.33 చ॥గ॥లు ఖాళీ స్థలం ప్రక్కనే ఉన్నాయి కాబట్టి మొత్తం హద్దులు దిగువ తెలుపబడినవి.**

**హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.33, **పడమర :** ఫ్లాట్ నెం.30, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.23 మరియు 24ల యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం :** లే అవుట్ రోడ్డు.

**అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 27 చ॥గ॥ల స్థలం గల "సి" షెడ్యూలు ఆస్తి**

**2వ షెడ్యూలు :** పైన తెలిపిన "సి" షెడ్యూలు స్థలంలో నిర్మించిన "లక్ష్మీ నివాసం -6" అను పేరు గల ఆర్‌సిసి స్లాబ్ భవనం మొదటి అంతస్తు నందు 940 చ॥అ॥లు (అన్నీ కామన్ ఏరియాలతో సహా) ప్లింత్ ఏరియా + 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.204. **ఫ్లాట్ హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** వరండా, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.203, **దక్షిణం :** ఓపెన్ టు స్కై.

**తేది : 20-06-2024**
**స్థలం : విజయనగరం**

సం/- అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు

## ఒలింపియాడ్ పరీక్షల్లో కంచిలి విద్యార్థుల ప్రతిభ

కంచిలి, జూన్ 25, ప్రభాతవార్త



కంచిలి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇండియన్ స్కూల్ ఆఫ్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ 2023-24 విద్యా సంవత్స రానికి గాను జనవరిలో నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధిం చారు. 5వ తరగతికి చెందిన నర్తు రామ్‌రన్వీన్‌కు గోల్డ్ మెడల్‌తో పాటు 1500 రూపాయలు నగదు బహుమతి, లక్ష్మీనారాయణ పాయికోకు సిల్వర్ మెడల్, కంబాల మహిత్‌రెడ్డి కాంస్య పతకం లభించాయి. 3వ తరగతికి చెందిన నల్లాన వెనీషాకు గోల్డ్ మెడల్, 2వ తరగతికి చెందిన బద్రి శివాని గోల్డ్ మెడల్ సాధించారు. వీరికి గైడ్ టీచర్‌గా నల్లాన రవి వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు ఎస్.శివరాం ప్రసాద్, చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు ఆర్.కామరాజు, ఉపాధ్యాయులు జె.భగవతిరావు, పి.బాసంతి, నల్లాన రవి, వై.ఢిల్లీశ్వరరావు, వై.శంకరరావు, సంతోష్‌కుమార్ పండా, నాగరత్నం, డి.భాగ్యం పేరెంట్స్ కమిటీ చైర్మన్ వంకల దుర్యోధన అభినందనలు తెలిపారు.

## ఇదేం ఖర్మ...!

### రాజాంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌కు పట్టిన దుస్థితి

రాజాం, జూన్ 25, ప్రభాతవార్త

రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత విషయంలో తెలుసుకునే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి రాజాం నియోజకవర్గంలో మార్కెటింగ్ యాడ్ సముదాయంలో నిర్మించిన అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ దుస్థితి తేటతెల్లమైంది. అప్పటి వైసీపీ ప్రభుత్వం అధిక వ్యయంతో నిర్మాణం చేపట్టిన అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ దుస్థితి దయనీయంగా మారింది. ల్యాబ్ చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు దర్శనమిస్తుంటే వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. రాజాం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పురుగుల మందులు సమకూర్చే విధంగా వీటిని ఏర్పరిచారు. కానీ ఇప్పుడు వీటిని గాలికి వదిలేయడంతో ఇది దేనికి పనికి రాకుండా ఉండడంతో రైతులు వ్యవసాయ అధికారులపై మండిపడుతున్నారు. ఇది ముమ్మాటికి వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యానికి కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వీటి చుట్టూ పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను, తొలగించి వీటిని సరైన పద్ధతిలో మార్పు చేసి వినియోగంలోకి తీసుకు రావాల్సిందిగా రైతులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## 25 జూన్ 1975 ఎమర్జెన్సీపై మిత్తిరెడ్డి నిరసన

రేగిడి, జూన్ 25, ప్రభాతవార్త



25 జూన్ 1975 ఎమర్జెన్సీకు వ్యతిరేకంగా బిజెపి విజయనగరం పార్లమెంటరీ కార్యవర్గ సభ్యులు మిత్తిరెడ్డి మధుసూదనరావు నిరసన కార్యక్రమం చేపట్టిరు. నిరసన కార్యక్రమం అనంతరం స్థానిక 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ బిజెపి కేంద్ర పార్టీ మరియు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 25 జూన్1975 ఎమర్జెన్సీ (భారత అత్యవసర స్థితి) వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగిందని తెలిపారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన ఏకపక్ష నిర్ణయంతో ఎమర్జెన్సీ అమలుచేసి విపక్షాలను, రాజకీయ ప్రత్యర్థులను జైలుపాలు చేశార న్నారు. 1975-77 మధ్యకాలంలో 21 నెలల కాలాన్ని భారత అత్యవసర స్థితి పరిగణిం చబడుతుందన్నారు. నాడు ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయాన్ని దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేనిదని ఎప్పటికీ క్షమించరానిదన్నారు. ఈయనతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 248 పశువులకు గొంతు, జబ్బవాపు నివారణ టీకాలు

### పశువైద్యాధికారి డా.కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలో గల పట్టుపురం, పాకివలస, పొన్నానపేట, మెండపేట తదితర గ్రామాల పరిధిలోని 248 పశువులకు మంగళవారం గొంతు, జబ్బవాపు నివారణ టీకాలు వేయడం జరిగిందని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవ్వడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ వ్యాధి నివారణ టీకాలు మండలంలో వేయడం జరుగుతుందని, కావున రైతులందరూ సద్వినియోగపరు చ్చకోవాలన్నారు. చూడి చివరి మాసాలలో ఉన్న పశువులకు మరియు మూడు మాసాల్లోపు దూడలకు ఈ టీకాలు వేయకూడదన్నారు. మిగిలిన అన్ని పశువులకు వేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ టీకాల కార్యక్రమాన్ని కోటబొమ్మాళి సహాయ సంచాలకుడు డాక్టర్ ఎం.లోకనాథం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి ఎం.ప్రజ్ఞ చైతన్య, వి.ఎ.ముకుందరావు, బాలమ్మ, నారాయణరావు, గోపాలమిత్ర అప్పలనాయుడు, ధర్మారావు పాల్గొన్నారు.

## పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు

ఆముదాలవలస జూన్ 25, ప్రభాతవార్త



రానున్న వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా పారిశుధ్య నివారణ చర్యలు చేపడుతున్నట్లు కట్టా చార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. శుక్రవారం గ్రామంలో పారిశుధ్య చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రరావు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. వర్షాలు ఎక్కువగా పడితే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని సూచించారు. వాటి నివారణకు ముందస్తుగా గ్రామాల్లో చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశా వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధానికి సహకరించాలి

ఆముదాలవలస, జూన్ 25, ప్రభాతవార్త



ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కె.రాజారావు, స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ప్రసంగించారు. నేటి యువత మాదక ద్రవ్యాల బారిన పడి వారి విలువైన జీవితాలను కోల్పోతున్నారని, అంతేకాకుండా వారిపై ఆధారపడే తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తున్నారని, గంజాయి, కొకైన్, చరస్, బ్రౌన్ షుగర్ మొదలగు మాదక ద్రవ్యాలను సేవించడమే కాకుండా వాటి రవాణాలో కూడా ప్రముఖ పాత్ర వహిస్తూ వారి విలువైన జీవితాలను కటకటాల పాలు చేసుకోవడమే కాకుండా జీవితాలను కోల్పోతున్నారని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఆముదాలవలస మెయిన్‌రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పలు నినాదాలతో సేనో టు డ్రగ్స్, చేయి చేయి కలుపుదాం డ్రగ్స్ రహిత రాష్ట్రాన్ని నిర్మిద్దాం, డ్రగ్స్ వద్దురా జీవితం ముద్దురా అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో మరియు ర్యాలీలో వి.ఎల్.కరుణలత, సబ్ ఇన్‌స్పెక్టర్ యాదవ్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు, కానిస్టేబుల్స్ హేమసుందర్, వైకుంఠరావు, కలిక్‌లతో పాటు కళాశాల సిబ్బంది ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.ధనుంజయ్‌రావు, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...

ఇచ్ఛాపురం, జూన్ 25, ప్రభాతవార్త




విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజు చెప్పారు. స్థానిక జ్ఞానభారతి సీనియర్ సెకండరీ ఇంగ్లీ ష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ అధ్యక్షతన డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాలు సందర్భం గా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, రవాణా చేసినా, సేవించినా నేరమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై సత్యన్నారాయణ, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి.పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, సయ్యద్ సుల్తానా, అలీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వంలోనైనా ఈ రోడ్డుకి విముక్తి కలిగేనా..!

రాజాం, జూన్ 25, ప్రభాతవార్త



రాజాం పురపాలక సంఘం పరిధిలో గల కొండంపేట నుంచి బుచ్చంపేట వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా మారడంతో అటుగా ప్రయాణిస్తున్న వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు వేయకముందు రాజాం పట్టణం నుంచి జిఎంఆర్ విద్యా సంస్థలకు ఆసుపత్రులకు ఇతర గ్రామాలకు వెళ్లాలంటే డోలపేట మీదుగా వెళ్లాల్సి వచ్చేదని, దీనికి తోడు ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం, సమయం కూడా వృధా అయ్యేదని, ఈ రోడ్డు వేశాక సమయం ఆదా కావడంతో పాటు, కాలుష్యం నుంచి విముక్తి కలిగిందని, ట్రాఫిక్ సమస్య కూడా కొంత మేరకు ఉపశమనం కలిగిందని స్థానికులు చెప్పుకొస్తున్నారు. ప్రతినిత్యం ఈ రోడ్డు వెంబడి ద్విచక్ర వాహనాలు, ఆటో రిక్షాలు, కార్లు, సైక్లిస్టులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మట్టి, రాళ్లతో కూడుకుని ఉండడంతో పాటు మరియు ఈ రోడ్డుకు ఆనుకుని గుర్రప్ప చెరువు ఉండడంతో రక్షణ గోడలు లేక వాహనదారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని వెళ్తున్నామని వాపోతున్నారు. ఈ రోడ్డు విషయంలో గతంలో గెలుపొందిన వైసీపీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం చేత ఈ రోడ్డుకి ఈ దుస్థితి వాటిల్లిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం రాజాం నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యేగా గెలుపొందిన కొండ్రు మురళీమోహన్ ఈ రోడ్డుపై దృష్టి సారించి రోడ్డుకు మహర్దశ చేకూరుస్తారని స్థానికులు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ఇచ్ఛాపురం,జూన్ 25, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల బలోపేతా నికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మండలం ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. పుస్తకాలు, ఇతర ఉపకరణాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌ను పాఠశాల యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అప్పారావు, హెచ్‌ఎం విశ్వనాథం, దక్కత కామేశ్వరరావు, సాడి సహదేవరెడ్డి, మేరుగు సూర్యనారాయణ, దాసరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన సదస్సు

కంచిలి, జూన్ 25, ప్రభాతవార్త



శ్రీకాకుళం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ గంగా ధరం ఆదేశాల మేరకు సోం పేట స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో సోంపేటలో స్థానిక శ్రీకుమార్ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం మరియు నష్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లకూడదని డ్రగ్స్ వాడినా రవాణా చేసినా నార్కోటిక్ చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకునే సందర్భంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకుమార్ కాలేజీ కరస్పాండెంట్ రవికుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో డ్రగ్స్ గురించి అవగాహన ముఖ్యంగా యువతకు ఎక్కువగా కల్పించాలని, డ్రగ్స్ వాడడం వలన కలుగు దుష్ప్రభావాలను తెలుసుకుంటే వాటికి దూరంగా ఉండవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ గోపాలరావు మాట్లాడుతూ ముఖ్యంగా యువతరంలో మార్పు రావాలని, అందరం చేయి చేయి కలిపితే సమర్ధవంతంగా ఈ డ్రగ్స్ మహమ్మారిని మన సమాజం నుంచి తరిమి వేయగలమని తెలిపారు.

## బూర్జలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన పేడాడ రామ్మోహన్

ఆముదాలవలస, జూన్ 25, ప్రభాతవార్త



ఇటీవల పిడుగుపాటుతో మరణించిన బూర్జ మం డలంలోని అయ్యవారిపేటకు చెందిన చోడవరపు సత్యనారాయణ కుటుం బాన్ని, అదే గ్రామానికి చెందిన ముద్దాడ భాస్కర రావు కుటుంబాన్ని హను మయ్యపేటకు చెందిన దుద్ది రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, తోట అప్పలరాజు, మజ్జి దిలీప్, కీర్తి రాజశేఖర్, మామిడి ప్రవీణ్, ఇప్పిలి శ్రీధర్, దొడ్డి రాజు, దొడ్డి ప్రసాద్, పైడి తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో ఆభరణాల అపహరణ

నరసన్నపేట, జూన్ 25, ప్రభాతవార్త



స్థానిక పెద్దపేట వీధి మెయిన్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయంలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. స్వామి వారి కేజీన్నర వెండి ఆభరణాలు, బంగారు కళ్లు, 15వేలు నగదు పోయినట్లు సమాచారం. ఆలయంలో అమర్చి ఉన్న సీసీ కెమెరాలకు టూత్‌పేస్ట్ రాసి మరి దొంగిలించారు. దీనిపై ఆలయ అర్చకులు శివశంకరశర్మ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీం వాళ్లు ఆనవాళ్లను సేకరించే ప్రయత్నం చేస్తున్నారు.

## తాగునీరు, పారిశుధ్యం మెరుగుపరచడంపై చర్యలు చేపట్టండి : ఎంపిడిఓ

సంతబొమ్మాళి, జూన్ 25, ప్రభాతవార్త



రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలోను తాగునీరు సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ఉమాసుందరి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల్ లెవల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో తాగునీటి వనరులు పరిస్థితి పరిశీలించి అవసరం మేరకు మరమ్మతులు చేయించాలని అనాఉ. అలాగే బావులు, వాటర్ ట్యాంక్‌లలో క్లోరినేషన్ చేయించాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలోను పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందు కోసం మండల్ లెవల్ అధికారుల పర్యవేక్షణలో సచివాలయం సిబ్బంది ఇంటింటా సర్వే చేపట్టాలని ఎంపీడీఓ సిబ్బందికి తెలిపారు. ఈ సర్వే మూడు రోజుల పాటు నిర్వహించి పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కార్యదర్శులకు ఎంపీడీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ మధు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఎఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల్లో పట్టుబడ్డ 58 మద్యం సీసాలు

రాజాం, జూన్ 25, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా రేగిడి ఆముదాలవలస మండల పరిధిలోని వెంకంపేట గ్రామంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో మంగళవారం జరిపిన దాడుల్లో బెవర అప్పయ్యమ్మ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 28 ఒరిస్సాకు చెం దిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఉంగరాడమెట్ట గ్రామంలో జరిపిన దాడుల్లో బోగి బంగారాజు, గుండ్రటి శ్రీనివాసరావు వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ఒరిస్సాకు చెందిన 30 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు వ్యక్తులు నుంచి 58 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌చార్జ్ ఎస్‌హెచ్‌ఓ చంద్రశేఖర్ తెలిపారు. పట్టుబడిన ఈ ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు అంధకారం : బూర్జ ఎస్సై జి.వి.ప్రసాద్

బూర్జ, జూన్ 25, ప్రభాతవార్త



గంజాయి, మద్యం, సిగరెట్, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు బానిస కావడం వలన యువత భవిష్యత్తు అంధకారమవుతుందని బూర్జ ఎస్సై జి.వి.ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బూర్జ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలు ఉపయోగించడం వలన వచ్చే నష్టాలు, అనర్థాలను గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి చెడు వ్యసనాలకు బానిస కావడం వలన ఆనారోగ్యానికి గురై చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకోవడం వలన వారి జీవితాలు అంధకారం కావడమే కాకుండా తల్లిదండ్రులు మానసిక వ్యధకు గురై కుమిలి కుప్పకూలిపోతున్నారని ఆయన స్పష్టం చేశారు. బిడ్డలు పుట్టిన తర్వాత విద్యావంతులైన ఉన్నత స్థానంలో నిలిచి ప్రయోజకులవుతారని, సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తారని ఆశించిన తల్లిదండ్రులకు యువత నిరాశ కల్పిస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల్లో మార్పు రావాలన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్గాన్ని ఎంచుకుని చదువుతోపాటు సంస్కారాన్ని కూడా నేర్చుకుని ఉన్నతులుగా ఎదగాలని ఆయన కోరారు. అనంతరం చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామని క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుంటామని విద్యార్థులతో ఆయన ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తవిటినాయుడు, మ్యాథ్స్ లెక్చరర్ టాగూర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## ఉప్పు భూములకు లీజులు పునరుద్ధరించాలి..

### ఉప్పు కార్మికులు వలసలు నివారించాలి -ఉప్పు శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఉప్పు ఉత్పత్తిదారులు సంఘం అధ్యక్షులు పీరుపల్లి రాజశేఖర్

సంతబొమ్మాళి, జూన్ 25, ప్రభాతవారొ



రాష్ట్రంలో ఉప్పు పరిశ్రమ మనుగడ సాధించాలంటే ఉప్పు ఉత్పత్తిదారుల లీజులను పునరుద్ధరించాలని రాష్ట్ర ఉప్పు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు పీరుపల్లి రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉప్పు పరిశ్రమ శాఖ కమిషనర్ ప్రేరణ జోషికు కాకినాడలో వినతిపత్రం అందజేశారు. 2013 సంవత్సరం నుంచి ఉప్పు ఉత్పత్తిదారులు లీజులు నిలిచిపోవడంతో వేలాది మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, దీంతో లైసెన్స్ దాడులు, కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. లీజులు పునరుద్దరించడంతో పాటు అసైన్‌మెంట్ ఫీజులు తగ్గించాలని కోరారు. టెండర్ విధానంలో ఉప్పు భూములు అప్పగించాలని కోరారు. ఈ ఏడాది రాష్ట్రంలోఉప్పు సాగు ఆశించిన స్థాయిలో లేదని, రాష్ట్రంలో ఉప్పు పరిశ్రమ మనుగడ సాధించాలంటే లీజులు పునరుద్దరణ చేయాలని కోరారు. కాకినాడ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాచారావు, భీమిలి అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, బుచ్చిబాబు, సంతోష్‌కుమార్, నౌపడ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్‌షేక్ ముజ్రేల్ ఇస్లామ్, తదితరులు పాల్గొన్నారు.

## 23 వార్డులతోనే మున్సిపల్ ఎన్నికలు : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస జూన్ 25, ప్రభాతవార్త




రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 23 వార్డులతోనే ఎన్నికలకు వెళ్లాలని మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ 27 వార్డులుగా గజెట్‌లో పొందు పరిచామని టిపిఎస్ హెచ్.వి.సత్య నారాయణ అనడంతో ఇంకా 23 వార్డులతోనే ఎన్నికలు జరుపుతామని 27వ వార్డు అధికారులు మర్చిపోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులను సరి చేసుకోవాలని లేకపోతే అధికారులు ఇక నుంచి వెళ్లిపోవాలని సూచించారు. పన్నుల భారాన్ని ప్రజలపై వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని అధికారులతో అన్నారు. శ్రీపాలపోలమ్మ అమ్మవారి దేవాలయానికి సైడ్ బట్టి వేయడానికి రూ.5లక్షలు బిల్లు పెట్టడమేమిటని దూషించారు. గత టీడీపీ ప్రభుత్వంలో పురపాలక సంఘంలో పనులు చేసిన కాంట్రాక్టులకు ఇంత వరకు బిల్లులు అందజేయలేదని, ఇటీవల చేసిన పనులకు బిల్లులు ఎలా మంజూరు చేశారని ఏఈని ప్రశ్నించారు. ఏఈ అప్పలనాయుడు ప్రతి ప్రశ్నకు పొంతన లేని సమాధానం ఇవ్వడంపై పూర్తి నివేదిక తయారుచేసి తనకు ఇవ్వాలని గత వారం రోజుల్లో మరల ఈ పనులపై సమీక్ష చేస్తామని అన్నారు. మున్సిపాలిటీలో ప్రభుత్వ కార్యాలయాలు పనులు చెల్లించడం లేదు వారికి నోటీసులు ఇచ్చి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంలో రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తామని అందువల్ల నాకు అధికారులు సహాయంతో ముందుకు పోతానని అన్నారు. పని చేయని అధికారులు స్వచ్ఛందంగా తప్పుకోవాలని అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీని అందాల నగరంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నానని దీనికి అధికారులు సహాయం అవసరమని అన్నారు. ప్రధాన రహదారికి అనుసరించి ఉన్న అక్రమ బడ్డీలను వెంటనే తొలగించాలని కమిషనర్ జి.రాముకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, కూన ఆంజనేయులు, కూన విజయ్, పేడాడ అప్పలనాయుడు, తమ్మినేని శ్రీనివాసరావు, ఆర్ఐ రామారావు, టిపిఎస్ హెచ్‌వి సత్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తరచూ మరమ్మతులు.. తాగునీటికి ఇబ్బందులు

### ఇది సంతబొమ్మాళి కుళాయిల దుస్థితి

సంతబొమ్మాళి, జూన్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికి కొళాయిలు ద్వారా తాగునీరు ఏ రోజు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దాదాపు 3 కోట్లు వెచ్చించి పంచాయతీ పరిధిలోని 8 గ్రామాలకు ఇంటింటా కొళాయిలు ఏర్పాటు చేశారు. అయితే అప్పట్లో అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో నాశిరకం పైపులైన్‌లు వేయడం వల్ల నీటి సోర్స్ నుంచి ట్యాంక్‌లకు సరఫరా చేస్తున్న పైపులైన్‌లు తరచూ పగిలిపోయి తాగునీటికి అంతరాయం జరుగుతుంది. పాడైన పైపులైన్‌లను పంచాయతీ సర్పంచ్, కారయదర్శి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మరమ్మతులు నిర్వహిస్తున్నా గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల లోఈమ్మపురం నుంచి వస్తున్న పైప్‌లైన్ పాడవ్వడంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మరమ్మతులు జరిపి నీరందించారు. ఇది జరిగి వారం రోజులు గడవక ముందే వెంకటాపురం నుంచి ట్యాంక్‌కు వస్తున్న పైపులైన్ పాడైంది. దీనిని మంగళవారం పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేసి పునరుద్దరణ చేశారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి మండల కేంద్రంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



26-6pg10.qxd:26-6pg10.qxd 1/1/02 7:09 AM Page 1



# బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ





**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌కౌన్సిల్ (ఐసీసీ)టీ 20వరల్డ్ కప్-2024లో ఆఫ్ఘనిస్థాన్ సంచలనం సృష్టించింది. ఈ టోర్నీలో ఇప్పటి వరకూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు షాకిచ్చిన ఆఫ్గన్లు తాజాగా బంగ్లాదేశ్‌ను ఖంగుతినిపించారు. కింగ్స్‌టౌన్‌లో మంగళవారం జరిగిన ఈ సూపర్-8 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్గనిస్థాన్ అపూర్వ విజయం సాధించింది. చివరి బంతి వరకూ హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్‌పద్దతిలో 8 పరుగుల తేడాతో బంగ్లాపై థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్గనిస్థాన్ నిర్ణత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఆఫ్గన్ బ్యాటర్లలో గుర్బాజ్ అత్యధికంగా 43 పరుగులు చేసి ఒక్కడే రాణించాడు. ఇబ్రహీం జరదాన్ 29 బంతుల్లో 18 పరుగులు, అజ్మతుల్లా 12 బంతుల్లో 10 పరుగులు, గుల్బదిన్ 3 బంతుల్లో 4 పరుగులు, నబీ 5 బంతుల్లో 1 పరుగుతో తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. ఆఖర్లో రషీద్ ఖాన్ 3 సిక్సర్లు కొట్టడంతో 10 బంతుల్లో 19 పరుగులు చేయడంతో ఆఫ్గనిస్థాన్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. బంగ్లా బౌలర్లలో రషీద్ హోసెన్ (4-0-26-3), తస్కిన్ అహ్మద్ (4-1-12-1), ముస్తాఫిజుర్ (4-0-17-1), షకీబ్ (4-0-19-0)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. అనంతరం స్వల్పంగా 116 లక్ష్య చేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఆరంభంలోనే వరుసగా వికెట్లను కోల్పోయింది. పేసర్లు ఫజల్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్ విజృంభించడం వల్ల 23 పరుగులకే 3 వికెట్లను కోల్పోయింది. ఈ దశలో సౌమ్య సర్కార్, లిటన్ దాస్ జట్టును కాస్త ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే స్వల్ప భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత సౌమ్య సర్కార్ పెవిలియన్ చేరాడు ఓ వైపు వికెట్లు పడుతున్నా మరోవైపు లిటన్ దాస్ 54 పరుగులతో క్రీజ్‌లో పాతుకు పోయి ఆడాడు. అర్థ శతకం బాది చివరి వరకూ క్రీజులో ఉన్నా జట్టుకు విజయాన్ని అందించ లేకపోయాడు. దీంతో లక్ష్య ఛేదనలో 105 పరుగులకే పరిమితమైంది. దీంతో బంగ్లాదేశ్ సూపర్'8లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, సెమీస్‌కు చేరే సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది. ఆఫ్గనిస్థాన్ నిర్ధేశించిన 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఉంటే సెమీస్‌కు చేరి ఉండేది. అయితే ఇలా జరుగకపోగా చిత్తుగా ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది. కాగా ఈ అద్భుత విజయంతో తొలిసారి ఆఫ్గన్ నేరుగా గ్రూప్1 నుండి సెమీ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. అయితే ఆఫ్గన్ విజయంతో బంగ్లాదేశ్‌తో పాటు, ఆస్ట్రేలియా కూడా టీ 20 ప్రపంచకప్ నుండి వైదొలగి ఇంటిదారి పట్టింది.

## ఉత్కంఠ పోరులో సెమీస్‌లో అఫ్ఘానిస్థాన్

## టి 20 నుండి బంగ్లాతో పాటు, ఆస్ట్రేలియా ఔట్

**ఈ నెల 27న సెమీ ఫైనల్స్**

టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం జరగబోయే సెమీ ఫైనల్స్‌లో ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.




## పారిస్ ఒలింపిక్స్‌కు అదితి, దీక్ష

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ గోల్ఫర్లు అదితి అశోక్, దీక్షా దాగర్ అర్హత సాధించారు ప్రస్తుత ప్రపంచ ర్యాంకింగ్స్‌ను పరిగణలోకి తీసుకుంటూ విశ్వక్రీడలకు బెర్తులు ప్రకటించారు. ఇందులో అతిది, దీక్ష ఉండడ విశేషం. నిలకడగా రాణిస్తున అదితికి ఇది మోడో ఒలింపిక్స్ కాగా, దీక్షకు ఇది రెండోది. టోక్యోలో జరిగిన గత ఒలింపిక్స్‌లో అదితి నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతక అవకాశాన్ని చేజార్చుకుంది. మరోవైపు పురుషుల విభాగంలో భారత్ నుండి శుభాంకర్ శర్మ, గగన్‌జిత్ భుల్లార్ ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తులు దక్కించుకున్నారు.

## బ్రిక్స్ గేమ్స్‌లో భారత్‌కు 29 పతకాలు

**ఢిల్లీ:** రష్యా వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటారు. 29 పతకాలతో భారత్ 8వ స్థానంలో నిలిచింది. ?ఇందులో 3 స్వర్ణాలు, 6 రజతాలు, 20 కాంస్య పతకాలు ఉన్నాయి. బాక్సింగ్‌లో అత్యధికంగా 10 పతకాలు దక్కాయి. 48 కేజీల మహిళల విభాగంలో మీనాక్షి, మహిళ 50 కేజీల విభాగంలో అనామిక దాస్ గెలుచుకున్నారు. రెండు స్వర్ణాలతో పాటు, మూడు రజతాలు, ఐదు కాంస్యాలు భారత్ ఖాతాలో చేరాయి. ఇక వుషులో సాండా 48 కేజీల కేటగిరీలో అపర్ణ స్వర్ణ పతకంతో మెరవగా, అదే క్రీడలో మరో మూడు రజత పతకాలు దక్కాయి. ఫెన్సింగ్‌లో మూడు, అథ్లెటిక్స్‌లో మూడు, టేబుల్ టెన్నిస్‌లో రెండు, టెన్నిస్‌లో రెండు, రోయింగ్‌లో ఒకటి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఆసిస్ స్టార్ వార్నర్ గుడ్ బై



**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024లో భాగంగా భారత్‌తో ఆస్ట్రేలియా మ్యాచ్ ఓడిపోవడంతో వార్నర్ అంతర్జాతీయ కెరియర్ ముగిసింది. టీమిండియా చేతిలో ఓటమిని చవి చూసిన ఆస్ట్రేలియా జట్టు దీన్ని జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటికే టెస్ట్, వన్డేలకు ఈ ఆసిస్ ఓపెనర్ గుడ్ బై చెప్పాడు. తాజాగా ఇంటర్నేషనల్ మ్యాచ్‌లకు కూడా ముగింపు పలికాడు. వరల్డ్ కప్‌లో భాగంగా ఈ నెల 24న ఆస్ట్రేలియా టీమిండియాతో మ్యాచ్ ఓడిపోయింది. దీంతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియాకు మరో ఎదురు దెబ్బ తగిలింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్గనిస్తాన్ విజయం సాధించడంతో ఆస్ట్రేలియా సూపర్-8లోనే ఇంటిదారి పట్టక తప్ప లేదు. దీంతో ఈ టీ20 ప్రపంచ కప్ టోర్నీలో ఆడే అవకాశం లేకుండా పోయింది. తన చివరి మ్యాచ్‌లో వార్నర్ 6 పరుగులే చేసి అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. వరల్డ్ కప్ టైటిల్‌తో ఆస్ట్రేలియాకు వీడ్కోలు చెబుదామనుకున్న వార్నర్‌కు నిరాశ తప్ప లేదు. మ్యాచ్ తర్వాత ఈ ఆసిస్ ఓపెనర్‌కు స్టాండింగ్ ఒవేషన్ కూడా లేదు. దీంతో బాధతోనే తన అంతర్జాతీయ క్రికెట్ నుండి వైదాల్సి వచ్చింది. కాగా ఈ ఏడాది జనవరి 6న టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన వార్నర్ వన్డేలకు గుడ్ బై చెప్పాడు. అయితే తన సేవలు క్రికెట్ ఆస్ట్రేలియాకు కావాలనుకుంటే వచ్చే ఏడాది పాక్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతానని అతను చెప్పినప్పటికీ దానిపై నమ్మకం లేదు. కాగా 2011లో ఆస్ట్రేలియా తరపున టెస్ట్ అరంగ్రేటం చేసిన వార్నర్ తన కెరీర్ మొత్తంలో 112 టెస్టులు ఆడాడు. 205 ఇన్నింగ్స్‌లో 8,786 పరుగులు చేశాడు. ఇందులో 3 డబుల్ సెంచరీలు, 26 సెంచరీలు, 36 అర్థ సెంచరీలు ఉన్నాయి. హైయస్ట్ స్కోర్ 335 కాగా, సగటు 44.60గా ఉంది. ఇక 161 వన్డేల్లో 6,934 పరుగులు చేయగా, ఇందులో 22 సెంచరీలు, 33 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 110 టీ 20ల్లో ఓ సెంచరీతో 3,277 పరుగులు చేశాడు.

## టి 20 వరల్డ్ కప్ సెమీస్ బెర్తులు ఖరారు

### 27న సెమీ ఫైనల్స్




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్, షెడ్యూల్ 9 టోర్నీ సూపర్-8, స్టేజీ 2 సంచలనాలతో విజయవంతంగా ముగిసింది. దీంతో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. సెమీ ఫైనల్స్‌కు చేరే జట్లు ఏవనేది ఫైనల్ అయింది. గ్రూప్-1 నుండి భారత్, ఆఫ్గనిస్థాన్ జట్లు, గ్రూప్-2 నుండి దక్షిణాఫ్రికా ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. స్టేజ్ 3లో భాగంగా ఈ నెల27నఉదయం సెమీఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ ఫస్ట్ సెమీఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో ఆఫ్గనిస్థాన్ తలపడనుంది. అదే రోజు రాత్రి జరిగే రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా, ఇంగ్లండ్ మధ్య జరగనుంది. తొలి సెమీ ఫైనల్‌కు ట్రినిడాడ్‌లోని బ్రెయిన్ లారా స్టేడియం వేదిక కానుండగా, రెండో సెమీస్‌కు గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియం వేదికగా జరుగుతుంది. ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 6 గంటలకు జరగబోయే సెమీ ఫైనల్స్ పోరులో అనూహ్య పరిణామాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాను ఢీ కొట్టనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలను మూటగట్టిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.

## ఐటి సంస్థల డిజిటల్ వ్యయం రూ.2 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జూన్ 25:** క్లయింట్ల అవసరాలు, ఆప్టిమైజేషన్ ప్రాజెక్టల ప్రాధాన్యత కారణంగా ఐటి కంపెనీలు డిజిటల్ వినియోగంపై చేస్తున్న ఖర్చు భారీగా పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, 2024లో ఐటి కంపెనీల డిజిటల్ వ్యం 13 శాతం పెరిగి రూ.2 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. ఇది మునుపటి సంవత్సరంలో కేవలం 5శాతం వృద్ధితో 22.9 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలు డిజిటల్ వ్యయంలో ఊహించిన దాని కంటే ఎక్కువ వ్యయాన్ని చేస్తున్నాయి. క్లయింట్లకు వేగంగా సేవలు అందించడానికి, అలాగే ప్రాజెక్ట్ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ రంగం డిమాండ్ పెరుగుతుంది. ముఖ్యంగా ఏఐను ఐటి రంగం ఎక్కువగా స్వీకరిస్తుందని బిజినెస్ హెడ్ ఐటి స్టాఫింగ్ కృష్ణ విజ్ అన్నారు. పర్యాటకం, ప్రయాణం, రిటైల్, ఇ-కామర్స్, ఆటోమెటివ్ వంటి రంగాల్లోని వ్యాపారాల సామర్థ్యాన్ని పెంచడానికి, ఆప్టిమైజ్ చేయడానికి డిజిటల్ టెక్నాలజీలలో ఏఐ, క్లౌడ్-ఆధారిత పరిష్కారాలపై ఎక్కువగా పెట్టుబడులు ఉంటున్నాయి. ఒకవైపు మేము ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాము. జాబ్ మార్కెట్లో మరిన్ని అవకాశాలను సృష్టిస్తున్నాము. దీనికి అనుగుణంగా సాంకేతిక జోక్యాన్ని కూడా తీసుకువస్తున్నారు. దీంతో అన్ని పనుల్లో ఆటోమేషన్ పెరిగిపోతుందని విజ్ చెప్పారు. ఐటి కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు జనరేటివ్ ఏఐను మరింత వేగవంతం చేస్తున్నారని నివేదిక




అభిప్రాయపడింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వైపు మళ్లడం అనేది కేవలం కొత్త టెక్నాలజీలను అవలంబించడం మాత్రమేకాదు, నైపుణ్యం కలిగిన నిపుణుల కొరతను కూడా తీర్చాల్సిన అవసరం ఉందని, పరిశ్రమకు దాదాపు 6 లక్షల మంది నిపుణులు అవసరం కాగా, ప్రస్తుతం 4 లక్షల మంది ఉన్నారని, ఇది ఏఐ నిపుణులకు 51శాతం డిమాండ్-సప్లై గ్యాప్‌ని సూచిస్తుందని డబ్లిన్-ప్రధాన కార్యాలయ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అన్నారు.

## జీవితకాల గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జూన్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడేలో సెన్సెక్‌సన 78,164.71 పాయింట్ల వద్ద, నిఫ్టీ 23,754.15పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 712.44 పాయింట్లు పెరిగి 78,053.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 183.45 పాయింట్లు పెరిగి 23,721.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.44గా ఉంది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభపడ్డాయి. పవర్ గిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. గత ఆర్థికసంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో మన దేశ కరెంట్ ఖాతా మిగులు 5.7 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది జిడిపిలో 0.6శాతానికి సమానమని ఆర్‌బిఐ తెలిపింది. దీన్ని పాజిటివ్ సంకేతంగా మార్కెట్‌భావించిందని కూడా వెల్లడైంది. ఫెడ్ వడ్డీ రేట్ల గురించి స్పష్టత వచ్చాక మన మార్కెట్లోకి ఎఫ్‌ఐఐల పెట్టుబడులు పెరిగేందుకు, రూపాయిపైఒత్తిడి తగ్గించేందుకు ఇది దోహదం చేస్తుందని తెలిపారు. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురుధర 85.61 డాలర్ల వద్ద, బంగారం ఔన్స్ 2345 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.




## తన ఫేక్ విడియోలపై 'రాజన్' స్పందన

**న్యూఢిల్లీ, జూన్ 25:** రోజురోజుకూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ సమయంలో మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్ సలహాల పేరిట ఈ తరహా నకిలీ విడియోల ద్వారా పెట్టుబడిదారులను పలువురు మోసగాళ్లు నట్టేట ముంచుతున్నారు. రిజర్వ్ బ్యాంకుఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ గతంలో సేవలందించారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ చికాగో బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన పేరిట నకిలీ విడియోలను క్రియేట్ చేసి పెట్టుబడి సలహాలు ఇచ్చినట్లు తప్పుగా పేర్కొంటున్నట్లు రాజన్ వెల్లడించారు. అవి అనేక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చెలామణి అవుతున్నాయన్నారు. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్లు నివేదికలు వెలువడ్డాయి. తాను ఎప్పుడూ ప్రజలకు పెట్టుబడి సలహాలు ఇవ్వనని, వ్యక్తిగతస్టాక్స్‌ను ప్రచారం చేయలేదని రాజన్ తెలిపారు. ప్రతివ్యక్తికి వారిస్వంత ఆర్థిక అవసరాలు, రిస్క్ ఆకలి ఉన్నాయన్నారాయన. అయినప్పటికీ, కొన్ని ఫేక్ విడియోలు హల్‌చల్ చేస్తున్నట్లు తన లింక్డ్‌ఇన్ పోస్ట్‌లో వెల్లడించారు. అవి నకిలీవని, ఇందుకు పాల్పడిన వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. 'పెట్టుబడిదారులు వ్యక్తిగత స్టాక్‌లు, స్టాక్ ఆప్షన్‌లను కొనుగోలు చేయడం కంటే బ్యాంకు డిపాజిట్లు, బాండ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ ద్వారా వైవిధ్యభరితమైన పోర్ట్ ఫోలియోలను కలిగి ఉండడం ఉత్తమం.



## కోల్‌కతాలో బ్రిటానియా ఫ్యాక్టరీ క్లోజ్..

**కోల్‌కతా, జూన్ 25:** దేశంలోని అత్యంత పురాతన వ్యాపార సంస్థల్లో బ్రిటానియా ఇండస్ట్రీస్ కూడా ఒకటి. అయితే కంపెనీ తాజాగా తన ఫ్యాక్టరీని క్లోజ్ చేయాలని తీసుకున్న నిర్ణయం రాజకీయ పార్టీలమధ్య మాటల యుద్ధానికి దారితీసింది. బ్రిటానియా బిస్కెట్స్ దేశంలోని ప్రజలకు పరిచయం అవసరం లేని ఉత్పత్తులు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి వ్యాపారం చేస్తున్న ఈ పెద్ద కంపెనీ తాజాగా తన కోల్‌కతా యూనిట్‌ను మూసివేయబోతున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు కంపెనీ కూడా సమాచారం అందించింది. అయితే ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్‌లో బిజెపి-టిఎంసిల మధ్య రాజకీయంగా మాటల యుద్ధానికి కారణమైంది. రాష్ట్రంలోని తారాటాలా ప్రాంతంలో బ్రిటానియా ఇండస్ట్రీస్‌కి పురాతన కర్మాగారం మూతపడడం చరిత్రలో పెద్ద శకానికి ముగింపుగా నిలవనుంది. ప్రస్తుతం వేల కోట్లు విలువైన బ్రిటానియా ఇండస్ట్రీస్ 1892లో కేవలం రూ.295 పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో కంపెనీ వ్యాపారం వేగంగా వృద్ధిని సాధించింది. అయితే తర్వాత దీనిని బ్రిటీషన వ్యాపార వేత్తల నుంచి వాడియా కుటుంబం కొనుగోలు చేసింది. వీరు బ్రిటానియా బిస్కెట్లను మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో 1910లో ఎలక్ట్రిక్ మిషన్ సహాయంతో బిస్కెట్లను తయారు చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత 1921లో ఉత్పత్తిని పెంచడానికి కంపెనీ ఇండస్ట్రియల్ గ్యాస్ ఓవెన్‌లను




దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. వ్యాపారం దినదినాభివృద్ధి చెందడంతో 1924లో కంపెనీ ముంబైలో కొత్త ఫ్యాక్టరీని నెలకొల్పింది. ప్రస్తుతం దేశంలో 13 తయారీ ఫ్యాక్టరీలను కలిగి ఉన్న కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఉత్పత్తులను విక్రయిస్తూ వార్షికంగా రూ.9వేల కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోంది. కోల్‌కతా నుంచి ప్రారం భమైన ఈ సంస్థ తారాటాలలో ఉన్న చారిత్రాత్మక కర్మాగారాన్ని మూసివేయడం నగర ఆర్థిక చరిత్రకే కాకుండా అందులో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా పెద్ద ఎదురుదెబ్బ. గత యేడాది మే నుంచి కంపెనీ ఇక్కడ ఉత్పత్తిని నిలిపి వేసింది.

# వాణిజ్యం

## పెరగనున్న యాక్సెంచర్ లాభాలు!

**ముంబై, జూన్ 25:** యాక్సెంచర్ ఐర్లాండ్‌లోని డబ్లిన్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న గ్లోబల్ ఐటి సేవల సంస్థ. కంపెనీ తాజాగా తన మూడో త్రైమాసిక కోసం సూచనను ప్రచురించింది. ఈ అంచనాలు రాబోయే త్రైమాసికాల్లో భారతీయ ఐటి సేవల పరిశ్రమకు సంబంధించిన వ్యాపార అవకాశాలపై ముందస్తు పరిశీలనను అందిస్తాయి. ప్రస్తుతం యాక్సెం చర్ ఫలితాలు ఆశాజనకంగా ఉండడం ఐటి కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లకు నమ్మకాన్ని పెంచుతున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇండియన్ ఐటి కంపెనీ ల వ్యాపారంలో 90-95శాతం విదేశాల్లోనే జరుగుతున్నాయి. అందువల్ల వ్యాపార పోక డలకు సంబంధించిన అవగాహన పొందడానికి యాక్సెంచర్ రిపోర్ట్ పనికొస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే యాక్సెంచర్ భారత దేశంలోని టాప్ పెర్ఫార్మింగ్ ఐటి దిగ్గజాల్లో ఒకటిగా ఉంది. యాక్సెంచర్ తన మూడవ త్రైమాసిక పనితీరు అంచనాలను విడుదల చేసింది. ఈ క్రమంలో సంస్థ మేనేజ్డ్ సర్వీసెస్ విభాగం బాగా పనిచేస్తుందని ప్రకటించింది. వాస్తవానికి భారతీయ ఐటి కంపెనీలకు కూడా ఈ విభాగం ప్రధాన బలం. మూడవ త్రైమా సికంలో యాక్సెంచర్ మేనేజ్డ్ సేవల ఆదాయం 2 శాతం పెరిగి 8.01 బిలియన్ డాల ర్లకు చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఇదే క్రమంలో పెద్ద డీల్స్ పొందేందుకు అగ్ర టెక్ కంపెనీల మధ్య కొనసాగుతున్న పోరు కారణంగా పోటీలో మధ్యతరగతి ఐటి కంపెనీలు నష్టపోవచ్చని మార్కెట్ నిపుణులు అంటున్నారు. యాక్సెంచర్ 2024 ఆర్థిక సంవత్సరానికి తన ఆదాయ అంచనాలను తగ్గించింది. ముందుగా 1-3 శాతం వృద్ధిని అంచనా వేయగా, దానిని ప్రస్తుతం 1.5-2.5శాతానికి సవరించింది. గత సంవత్సరంతో పోలిస్తే త్రైమాసికంలో యాక్సెంచర్ ఆదాయం ఒకశాతం తగ్గి16.5 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తోంది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 55 వేల మంది నైపుణ్యం కలిగిన డేటాఅండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు ఉన్నారని సిఇఒ జూలీ స్వీట్ వెల్లడించారు.




## అమర రాజా షేర్ల ర్యాలీ

**ముంబై, జూన్ 25:** అమర రాజా షేర్లు స్టాక్ మార్కెట్లలో దూసుకుపోతున్నాయి. ఈక్రమంలో మంగళవారం ఇంట్రాడేలో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లు 19శాతం పెరిగి రూ.1,655.20మార్కును అందుకున్నాయి. దీంతో మంగళవారం స్టాక్ కొత్త గరిష్టాలకు చేరింది. అయితే దీనికి కంపెనీ కుదుర్చుకున్న పెద్ద డీల్ కారణంగా తెలుస్తోంది. అమర రాజా తన పూర్తి యాజమాన్యంలోని సంస్థ అమర రాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నా లజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లిథియం-అయాన్ సెల్స్ టెక్నాలజీ కోసం జిఐబి ఎనర్జీ ఎక్స్ స్లోవేకియాతో లైసెన్సింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడైంది. అమరరాజా ఒప్పందం ప్రకారం ప్రపంచ స్థాయి ఎల్‌ఎఫ్‌పి సెల్స్ తయారు చేయడంలో సహాయపడుతుందని కంపెనీ వెల్లడించింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో ఐదింటిలో స్టాక్ లాభపడింది. 2014 తర్వాత అమర రాజాకి ఇది అత్యుత్తమ క్యాలెండర్ ఇయర్ పనితీరుగా నిలిచింది. ఒప్పందంలో భాగంగా జిఐబి ఎనర్జీ ఎక్స్ లిథియం-అయాన్ కణాల కోసం గోషన్ ప్రపంచ స్థాయి ఎల్‌ఎఫ్‌పి సాంకేతికతను అమర రాజా సంస్థకు లైసెన్స్ చేస్తుంది. లైసెన్సింగ్ పరిధిలో సెల్ టెక్నాలజీ ఐపికి యాక్సెస్, న్యూ ఏజ్ సాంకేతికతలకు అనుగుణంగా గిగాఫ్యాక్టరీ సౌకర్యాలను ఏర్పాటుచేయడంలో మద్దతు వంటి అంశాలు ఉన్నాయి. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లలో కేవలం 6 నెలల్లోనే ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది.

AMARA RAJA
Gotta be a better way

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.